ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 219 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్‌లో ఉండి వ్యాఖ్యలు వద్దు: బంగ్లా సారథి

కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు

5లో

# దెబ్బతిన్న రోడ్లు, వంతెనలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

## 5వ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

## బుడమేరుకు గండ్ల పనులపై అధికారులతో చర్చలు

## నష్టపోయిన వ్యాపారులకు రూ.25లక్షల రుణం: సిఎం



గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు వంతెనలు, ఇతరత్రాలను యుద్ధప్రతిపాదికన మరమ్మత్తులు జరిపిస్తామని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. వరదలకు ముంపుకు గురయ్యే ప్రాంతాలకు భారీగా నిధులు కేటాయించి, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం వరుసగా అయిదువ రోజు సీఎం చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఎనికేపాడు మీదుగా పొలాల్లోకి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. కీసరపల్లి ప్రాంతాల్లో వంతెన మీద నుంచి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఫంటు మీద ఏలూరు కాలువ దాటి బుడమేరు ముంపును పరిశీలించిన సీఎం, బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించిన సీఎం. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్న సీఎం. అక్కడి నుండి మరో ప్రాంతానికి పరిశీలనకు వెళ్లిన సీఎం. వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలావరకు వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంది. మరికొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ లేదు. వీటిని విశ్లేషించి రెండు కేటగిరీలుగా విభజించాం. ఇందులో మొదటిది పది రోజుల్లో ఇన్సూరెన్స్ ఇప్పించడం. దీన్నే ప్రధాన బాధ్యతగా పెట్టుకున్నాం. రెండోది ఎవరైతే వ్యాపారాలు చేస్తున్నారో బ్యాంకు రుణాలు తెచ్చుకున్నవారు గానీ, వారు సొంతంగా డబ్బులు పెట్టుకున్న వారుగానీ చాలావరకు నష్టపోయారు. పల్లపు ప్రాంతాల్లో ఉన్న షాపులు బాగా పోయాయి. వాటిలో ఉన్న ప్రోడక్ట్‌లను పూర్తిగా నష్టపోయే పరిస్థితికి వచ్చారు. వారందరికీ ఆసరా కల్పించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రుణాల తిరిగి చెల్లింపులో వడ్డి రాయితో ప్రిన్సిపల్ అమౌంట్‌లో కొంత తగ్గింపు, ఇన్‌స్టాల్‌మెంట్స్ పెంపు తదితరాలపై ఆలోచిస్తున్నాం. ఓ వ్యక్తి రూ.25 లక్షలు పెట్టి వ్యాపారం పెడితే రూ.25 లక్షల సరుకు పోయుంటే రూ.25 లక్షలకు వడ్డీ కడుతూ మళ్లీ వ్యాపారం చేయడానికి పెట్టుబడి పెట్టాలి. ఇది చాలా భారమవుతుంది. అలాంటి వారికి ఎలా సహాయం చేయాలనే దానిపై సూచిస్తున్నాం. ఇళ్లల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక స్టవ్వో, ఏసీనో, ఫ్రిజ్ ఇలా వివిధ వస్తువులు పోయాయి. బట్టలు, ఫర్నిచర్ వంటివీ పాడయ్యాయి. ఇలాంటి దానికి ఏం చేయాలో ఆలోచిస్తున్నాం. మొదటగా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించాం. రుణాల రీషెడ్యూల్ లేదా రుణ భారం >>2

## దాతలకు ధన్యవాదాలు: సిఎం

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో కూడిన కిట్‌తో పాటు రాయితీపై కూరగాయలను అందిస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మరో పర్యాయం ఈ విషయం వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడాను. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఆహ్వానించాను. ఈ విషయంలో కేంద్రం నుండి సానుకూల స్పందన రావడంతో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. పడవలన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే. కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రైవేటు పడవలైనా ఉంటే, మేమే డబ్బిస్తాం. ఎవరి నుండి పైసా తీసుకోవద్దు, ఎవరైనా డబ్బు తీసుకుంటే కేసు పెట్టి, అరెస్ట్ చేయిస్తాం. పెద్ద ఎత్తున ట్రాక్టర్లను అందుబాటులో ఉంచాం. బయటకొచ్చి నిత్యావసరాల కొనుగోలుకు వీటిని వాడుకోవచ్చు. సినిమా నటులు, పారిశ్రామికవేత్తలు ఆర్థికసాయం చేస్తున్నారు. ఉద్యోగులు కూడ ముందుకొచ్చారు. వారికి అభినందనలు. సిఎస్ సహా 32 మంది ఐఎఎస్‌లు, ఉద్యోగులు బురదలో దిగి పనిచేస్తున్నారు. అదీ మానిబద్ధత. విజయవాడలోని 172 సచివాలయాలకు సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించామన్నారు. ఇప్పటి దాకా 9.09 లక్షల ఆహార ప్యాకెట్లు పంచాం. బుధవారం 6 లక్షల ఆహార ప్యాకెట్లు, 8.50 లక్షల నీళ్ల బాటిళ్లు, 3 లక్షల లీటర్ల పాలు, 5 లక్షల బిస్కెట్ ప్యాకెట్లను అందించాం. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. 182 ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటిని అందిస్తున్నాం. స్థానాలకు కుళాయిల ద్వారా నీరిస్తున్నాం. వరద నీరు బయటకు పోయిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాం. 62 వైద్యశిబిరాలను ఏర్పాటు చేశాం. గర్భిణుల ఫోన్‌నెంబర్లు, లొకేషన్ >>2

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు.. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్



లేళ్ల అప్పిరెడ్డి



నందిగం సురేష్

### మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు రెండు వారాల రిమాండ్

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యుడు లేళ్ల అప్పిరెడ్డిని మంగళగిరి పోలీసులు అరెస్ట్ చేసారు. ఇదేకేసులో ఇప్పటికే మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు దేవినేని అవినాష్, తలశిల రఘురామ్ తదితరుల కోసం గుంటూరు, పల్నాడు జిల్లాతో కలిపి 12 బృందాలను ఏర్పాటు చేసారు. వీరందరికి నిన్న హైకోర్ట్ ముందస్తు బెయిల్ నిరాకరించింది. అంతేకాకుండా నిందితులు సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళ్ళేంత వరకు అరెస్ట్ చేయవద్దంటూ వారి న్యాయవాదులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ఇక ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు గురువారం మంగళగిరి కోర్టులో హాజరు పర్చారు. దీం తో సురేష్‌కు రెండు వారాల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసారు. ఆయనను గుంటూరు జైలుకు తరలించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఈ కేసులో నందిగం సురేష్ న్యాయవాది న్యాయస్థానంలో బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసారు. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న పలువురు వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు పరారీలో ఉన్నారు.

**అజ్ఞాతంలో మాజీ మంత్రి జోగి రమేష్, దేవినేని అవినాష్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్, వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు దేవినేని అవినాష్, >>2

## తీవ్రంగా నష్టపోయాం.. పెద్దమనస్సుతో ఆదుకోండి

### కేంద్రమంత్రి చౌహాన్‌కు మంత్రి నారా లోకేష్ విన్నపం



గురువారం కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ వరద నష్టం వివరాలు తెలియజేస్తున్న మంత్రి లోకేష్

**మంగళగిరి,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:** చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణానదికి వరద రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణానది వరద నష్టం వివరాలను మంత్రి లోకేష్ కేంద్రమంత్రికి నివేదిస్తూ తీవ్రంగా నష్టపోయిన తమ ప్రజలు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు పెద్దమనస్సుతో సాయం అందించాలని కోరారు. వరద సమయంలో ముఖ్య మంత్రి అప్రమత్తతో వ్యవహరించి ప్రాణనష్టాన్ని నివారించగలిగారని తెలిపారు. వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి లోకేష్ గురు వారం మధ్యాహ్నం స్వాగతం పలికారు. తర్వాత ఏరియల్ సర్వేద్వారా బుడమేరు, కృష్ణ >>2



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## ఆదిమూలంపై లైంగిక వేధింపుల ఆరోపణలు

### సస్పెండ్ చేసిన టిడిపి

### కుట్రలో భాగమంటున్న ఎమ్మెల్యే

**సత్యవేడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పలుమార్లు లైంగికంగా వేధించి తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడంటూ ఓ మహిళ విడుదల చేసిన సంచలన వీడియో ఆయనపార్టీ నుండి సస్పెండ్‌కు దారి >>2

## ముమ్మరంగా సహాయక చర్యలు

### పైప్‌లైన్ నీటిని తాగొద్దు, సింగ్‌నగర్ నుండి ఉచిత బస్సులు: మునిసిపల్ కమిషనర్



విజయవాడలో రోడ్లపై నుంచి మురికి, చెత్త తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసుమళ్లీ వర్షం మొదలైంది. బుధవారం అర్ధరాత్రి దాటిన నుంచి గురువారం ఉదయం వరకు వర్షం కురుస్తునే ఉంది. దీంతో సహాయక చర్యలకు ఇబ్బందులు కలిగినా తరువాత మళ్లీ మారడంతో ఆ పనులు కొనసాగాయి. అయితే నగరంలో పలు ప్రాంతాలు ఇప్పుడిప్పుడే వరద పరిస్థితులను బయటపడుతున్నాయి. ఈ దశలో వాన మళ్లీ కురుస్తుండటంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్నం నుంచి వర్షం పోయి ఎండ పొడ రావడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే బుడమేరు వరద ముంపుతో విజయవాడ లోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. బుడమేరు వరద ముంపు మెల్లగా తొలగిపోతుండటంతో ఇప్పటికిప్పుడే సహాయక చర్యలు ఊపందుకున్నాయి. జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, అంబాపురం, సింగ్‌నగర్‌లో ఇంకా వరద నీరు నిల్చి ఉంది. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. అయితే వర్షం కురుస్తున్నప్పటికీ వరద బాధితులకు సహాయ కార్యక్రమాల్లో ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని, అవసరమైన ఆహారం, తాగునీరు పంపిణీ చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ. ఏపీలోని పలు జిల్లాలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. ముఖ్యంగా ఏపీ లోని విజయవాడ, తెలంగాణాలోని ఖమ్మం భారీ వర్షాలు, వరదలతో అత్యంత భయంకరమైనపరిస్థితులను రెండు రాష్ట్రాలు చవి చూసాయి. ఖమ్మం ప్రాంతం నుంచే పోటెత్తిన, మున్నేరు మీదుగా వరద నీరు భారీగా విజయవాడ ప్రకాశం బ్యారేజీ చేరిందివరద ప్రాంతాల్లో ఎటు చూసిన చెత్తమయంగా మారింది. కాలనీలో టన్నుల కొద్దీ పేరుకుపోయిన చెత్త వాటర్ బాటిల్స్ కవర్లో ప్లాస్టిక్ బ్యాగులు, చెట్ల కొమ్మలు కాలువలలో అడ్డుకుపోయాయి. దీంతో వరద నీరు ఎటు వెళ్ళలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల ఆయా కాలనీలో రెండు అడుగుల మేర ఇప్పటికీ వరద నీరు చేరి ఉండటానికి ప్రధానకారణం ఇదే అని చెప్తున్నారు అధికారులు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పదివేల మందికి పైగా కూడ మున్సిపల్ కార్మికులతో కాలువల్లో పూడిక తీత, చెత్తచెదారాలను తొలగించే ప్రక్రియ ప్రారంభించినప్పటికీ అది పూర్తిస్థాయిలో సాగేటే కానీ ఈ వరద నీరుపోదని చెప్తున్నారు. నగరంలోని పలు కాలనీలు వరద ముంపు నుండి బయటకు వస్తున్నాయి. అగ్నిమాపక, పారిశుద్ధ్య సిబ్బంది పలు వార్డు బురదను తొలగిస్తున్నారు. వివిధప్రాంతాల నుండి >>2



దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లకు

## వారంలో మరమ్మతులు పూర్తి

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లకు మరమ్మత్తులు చేస్తున్నారు. నిపుణుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి. బ్యారేజీ 67, 68, 69గేట్లవద్ద పడవఢీకొని కౌంటర్ వెయిట్ దెబ్బతింది. ఇంజినీరింగ్ నిపుణుడు, ఏపి జలవనరుల >>2

## సిఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

**విజయవాడ, సెప్టెంబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ఆయనకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. వరదను పరిశీలించేందుకు రైలు వంతెన పైకి సీఎం చంద్రబాబు వెళ్లారు. ట్రిబ్లై నడిచి బుడ >>2

## రఘునాథపాలెంలో భారీ ఎన్‌కౌంటర్ ఆరుగురు మావోయిస్టుల మృతి

### ఇద్దరు కానిస్టేబుల్స్‌కు తీవ్ర గాయాలు

### ఎన్‌కౌంటర్‌కు మంత్రులే బాధ్యత వహించాలి : ఆజాద్



మావోయిస్టులనుంచి స్వాధీనం చేసుకున్న మందుగుండు సామాగ్రి

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఏజెన్సీలో సుధీర్ఘకాలం తర్వాత మావోయిస్టులు మళ్లీ తమ ఉనికిని చాటుకునేందుకు చేసిన ప్రయత్నం వికటించింది. మావోయిస్టుల సంచారంపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు భారీ ఎన్‌కౌంటర్‌కు తెరలేపింది. గురువారం తెల్లవారుజామున పినపాక ఏజెన్సీలోని రఘునాథపాలెం గ్రామసమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోలు మరణించారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మావోల కోసం కూంబింగ్ నిర్వహిస్తూ పినపాక, గుండాల అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న గ్రేహౌండ్స్ బలగాలకు మావోయిస్టు కమిటీ సభ్యులు తారసపడ్డారు. పోలీసులను గుర్తించిన మావోలు కాల్పులు ప్రారంభించడంతో పోలీసులు ఎదురు కాల్పులు నిర్వహించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన కమిటీ సభ్యులు, దళసభ్యులు ఆరుగురు మృతిచెందగా ఇద్దరు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ తీవ్రంగా గాయపడ్డారు. కాల్పులు జరిగిన >>2



ఏరియల్ సర్వేలో కేంద్రమంత్రి చౌహాన్ వరదల వలన జరిగిన నష్టాన్ని వివరిస్తున్న మంత్రి నారా లోకేష్

# లైంగిక వేధింపులు ఆరోపణలు

>> తీసింది. ఏకంగా టిడిపి మహిళ ఆరోపణలతో చేసిన వీడియో అదినేత ,ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపడంతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్ఠానం కొన్నిగంటల్లోనే చర్యలకు ఉపక్రమించింది.పార్టీ నుండి ప్రస్తుతానికి సస్పెండ్ చేశారు.పార్టీని నమ్ముకుని కొన్నేళ్ళుగా క్రియాశీలకంగా ఉంటున్న ,మహిళా అధ్యక్షురాలైన తనను ఎమ్మెల్యే హోదాలో ఆదిమూలం తనను వేధించారని, తన కోరిక తీర్చాలంటూ బెదిరించాడంటూ లేఖలో తెలిపింది. ఎమ్మెల్యే తనకు ఫోన్ చేసిన వాట్సప్ స్క్రీన్‌షాట్లను కూడా ఆమె బయటపెట్టింది. ఆయనగతంలో వైసిపిలో ఉన్నప్పుడు తనకు వ్యతిరేకంగా పనిచేశానని కక్ష గట్టి ఇప్పుడు ఆయన టీడీపీలోకి వచ్చాక తనపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని లేఖలో వెల్లడించింది. అర్ధరాత్రులు కూడా ఫోన్‌చేసి మాసికంగా వేధించేవాడని వాడని భాదితురాలు వాపోయింది. దీనిపై తనభర్త తనను నిలదీయగా విషయం మొత్తం చెప్పానని తన భర్త ఆదేశాల మేరకు రాసలీలల వీడియోలను రికార్డ్ చేసినట్లు లేఖలో పేర్కొంది. అయితే బాధిత మహిళ ఆరోపణలపై ఆదిమూలాం పార్టీనుండి సస్పెండ్ అయ్యారు. మరోవైపు ఈఘటనపై భాదిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**స్పందించిన ఎమ్మెల్యే ఆదిమూలం:** తాను 24గంటలూ ప్రజాసేవకుడినని, ఆమె పార్టీలో ఒక మహిళ అధ్యక్షురాలుమాత్రమేనని, ఎన్నికల సమయంలో తనతోబాటు ప్రచారంలో పాల్గొన్నారు. ఇప్పుడు కావాలనే కుట్రపూరితంగా కొందరు టీడీపీ నాయకులే తనపై ఆరోపణలు చేశారని ఆయన స్పందించారు. ఆమెను తాను ఎక్కడా వేధించలేదని, ఆమెను ఓ సోదరిలాగే భావించానని వెల్లడించారు. ఆమెకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆవీడియో మార్ఫింగ్ చేసినట్లు కనబడుతోందని తెలిపారు. తానేంటో తన నియోజకవర్గ ప్రజలకు తెలుసునని చెప్పారు. తాను తప్పుచేస్తే ఆ భగవంతుడు శిక్షిస్తాడని చెప్పడం కొసమెరుపు.

# యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు

>> తగ్గించడం ఇలా ఏం చేయగలుగుతామో సీరియస్‌గా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం. రేపట్నుంచి చర్చల్లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి ఆసోసియేషన్లను కూడాభాగస్వాములను చేస్తాం. ఆహారం రోజులో మూడుసార్లుఇస్తున్నాం. ఈ రోజు రేటింగ్ కూడా బాగా వచ్చింది. గరిష్టంగా 82 శాతం , కనిష్టంగా 72 శాతం వచ్చింది. మొత్తంమీద అధికారులందరూ ప్రతికూల ప్రాంతాల్లో ఫ్రుగల్ అవుతున్నారు. నీరు బాగా ఉండే ప్రాంతంలో అక్కడి స్టాఫ్ కూడా నిర్వీర్యం అయిపోయింది. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ పెద్ద ఎత్తున అందరూ బాగా పనిచేస్తున్నారు. వారిని అభినందిసు ్తన్నాను. ప్రజలను కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా వారి నుంచి కూడా సరైన విధంగా ఫీడ్ బ్యాక్ వస్తోంది. అన్ని సచివాలయాల్లో వస్తే సమాచారాన్ని తీసుకుని ముందుకెళ్తున్నాం. నిత్యావసర సరుకులు ఇస్తే మేము వంట చేసుకుంటామనే ఫీడ్ బ్యాక్ కొందరి దగ్గర నుంచి వస్తోంది. దీన్ని కూడా పరిశీలిస్తాం. ఎక్కడైతే నీళ్లు లేవో రేపు ఒక ప్యాకేజీ ఇస్తున్నాం. 25 కిలోల బియ్యం, కేజీ పప్పు, లీటర్ పామాయిల్, బంగాళా దుంపలు రెండు కిలోలు, చక్కెర కిలో ప్రతి ఒక్క ఇంటికి ఇస్తాం. బీపీఎల్, ఏపీఎల్ అనే తేడా లేకుండా అందరికీ ఇస్తాం. భోజనం పాలు నీరు ఇస్తాం. రేపు సాయంత్రం నాటి పరిస్థితులును బట్టి ఆహా రం సరఫరా పరిమాణంలో మార్పులు చేస్తాం. ఈరోజు ఫైర్ ఇంజిన్లు బాగా పని చేస్తున్నాయి. ఒక్కో ఇంజిన్ రోజుకు 250 ఇళ్ల క్లీన్ చేయగలుగుతాయి, రోజుకు మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా చూస్తాం. రేపు సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్దరిస్తాం. పెద్దఎత్తున చెత్తాచెదారం తొలగింపునకు వాహనాలు పెట్టాం. బుడమేరుకు మూడు గండ్లు పడితే వాటిలో రెండు ఇప్పటికే పూడ్చాం. ఉదయం నుంచి మంత్రులు నారాలోకేశ్ రామానాయుడు అక్కడే ఉన్నారు. మిగిలిన గండిని ఈ రోజు రాత్రికిగానీ రేపు ఉదయానికి గానీ పూడ్చే పని పూర్తిచేస్తాం. ప్రజల నుంచి కూడా మాకు చాలా మద్దతు వస్తోంది. ఇది శుభ పరిణామం, సీఎం రిలీఫ్ కు విరాళాలు ఇవ్వమని మేము విజ్ఞప్తి చేశాం.ఒన్న పకంగా 2969 మంది స్పందించి విరాళాలు ఇచ్చారు. రోజులో 99 లక్షల 25 వేల 212 రూపాయలు విరాళంగా అందింది. వీటిలో వెయ్యిలోపు విరాళాలు అందించినవారు 1528 మంది కాగా వీరు రూ.328161 ఇచ్చారు. 1001-10000 వరకు 1169 మంది విరాళాలు అందించారు. వీరిద్వారా రూ. 28,09,822 అందింది. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో స్పందించి నందుకు మీకు కృతజ్ఞతలు ఇదె స్పూర్తి అందరికి రావాల్సిన అవసరముంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనిచూస్తే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి వచ్చారు.

# వారంలో మరమ్మతులు పూర్తి

>> సలహదారు కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్ద సిబ్బంది పనులు చేపట్టింది.ఇటీవల ప్రకాశం బ్యారేజీకి చేరిన వరద ఉద్దృతికి నాలుగు పడవలు వచ్చి అడ్డుతగిలాయి.దానిలో ఒకటి కౌంటర్ వెయిట్‌ను ఢీకొనడంతో విరిగిపోయింది.67,68,69 గేట్లుకు రెండు బోట్లు అడ్డుగా ఉండటంతో ఆ గేట్లు నుంచి దిగువకు నీటి ప్రవాహం సక్రమంగా లేదు.బ్యారేజీలో ఇరుక్కున్న పడవలను బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్ద సిబ్బంది తొలిగిస్తోంది.తొలుత 67,69 గేట్లు మూసి ఆ తరువాత పడవలను తొలిగించనున్నారు.వారం రోజుల్లో బ్యారేజీ గేట్ల ఏర్పాటు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.బ్యారేజీకి ఏర్పడిన చిన్న.చిన్న అడ్డంకులను విజయవంతంగా పూర్తి చేస్తామని ఏపీ జలవనరుల శాఖ సలహదారు కన్నయ్యనాయుడు స్పష్టం చేసారు.పడవలు చేరడం వలన ఆనకట్ట కౌంటర్ వెయిట్ దెబ్బతిందని, ప్రణాళికయుతంగా దానికి మరమ్మత్తులు చేస్తామని ,బ్యారేజీ ఎటువంటి ప్రమాదం లేదని ఇప్పటికే ఆయన తెలిపారు.

# బెదిరించి ఎమ్మెల్యే అత్యాచారం

## సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఆదిమూలం బెదిరింపులతో జూలై 6న తిరుపతిలోని భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు వెళ్ళానని తెలిపింది. రూమ్‌నెంబర్ 109లో సాయంత్రం 4గంటలకు ఆదిమూలం తనపై అఘాయిత్యం చేశాడని, మళ్ళీ 17న మరోమారు అదేహోటల్ రూమ్ నెంబర్ 105లో మధ్యాహ్నం 3గంటలకు అఘాయిత్యం చేశాడని తెలిపింది. తనకు ఇష్టం లేకపోయినా నిత్యం తనను కలవాలని లేకుంటే నీకుటుంబం లేకుంటా చేస్తానని బెదిరించేవాడని తెలిపింది.

**పెన్‌కెమెరాతో రికార్డు చేసి..** ఎమ్మెల్యే ఆదిమూలం కు బుద్ధి చెప్పేందుకు తనభర్త సూచనల ప్రకారం..ఎమ్మెల్యే పిలవడంతో ఆగస్టు 10న భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు పెన్ కెమెరాతో వెళ్ళానని బాధితురాలు చెప్పింది. రూమ్ నెంబర్ 105లో మధ్యాహ్నం తనపై జరిగిన అఘాయిత్యాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం కామక్రీడను పెన్ కెమెరాలో రికార్డు చేసి భర్తకు అప్పగించినట్లు వివరించింది. ఈవీడియోను తాజాగా బయటపెట్టానని, మీడియా సమక్షంలో చంద్రబాబుకు పంపిస్తున్నాని చెప్పింది.

# పెద్దమనస్సుతో ఆదుకోండి

>> మెంట్ ఏరియాలను కేంద్రమంత్రి పరిశీ లించారు.అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాం తాలైన జక్కంపూడి మిల్స్ ఫ్యాక్టరీ,కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు.ఏరియల్ సర్వే అనంతరం ముఖ్య మంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌వద్ద ల్యాండ్ అయి,అక్కడ నుంచి రోడ్డు మార్గవలో వరద వల్ల దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజి గేట్లను పరి శీలించారు.గేట్ల మరమ్మత్తుల పనుల వివరాలను లోకేష్ కేంద్రమంత్రికి వివరించారు.తర్వాత జక ్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ,కండ్రిక, అజిత్‌సింగ్ నగర్, అంబా పురం,విజయవాడలోని వరద ప్రభావిత ప్రాం తాలను కేంద్ర మంత్రి చౌహాన్,మంత్రి లోకేష్‌తో కలసి ఎన్డీఆర్ఎఫ్ బోటుపై తిరుగుతూ పరిశీ లించారు.కేంద్రమంత్రి స్పందిస్తూ వరద కార ణంగా జరిగిన నష్టాన్ని త్వరితగతిన భర్తీ చేసేందుకు సాయం అందిస్తామని చెప్పారు.వరద బాధిత ప్రజలను సాధారణ స్థితికి తెచే ్చందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కేంద్ర మంత్రి పర్యటనలో లోకేష్‌తో పాటు మరో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,ఎంపి పురందేశ్వరీ,ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు చేరుకొని ముఖ ్యమంత్రి చంద్రబాబును కలుసు కున్నారు.దెబ ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లో వరద నష్టం వివరాలను కేంద్రమంత్రి కి ముఖ్యమంత్రి వివరించారు. తర్వాత వరదనష్టం పై సీనియర్ ఐఏఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి చౌహాన్‌కు సమీక్షించారు.జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి వివరించిన అధికారులు నష్టంపై నివేదికలు అందజేశారు.



గురువారం మధురానగర్ రైలు బ్రిడ్జిపై వరద ముంపు ప్రాంతాల్లో పర్యటనల్లో భాగంగా నడుస్తున్న సీఎం చంద్రబాబు

# సీఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

>> మేరు ఉద్ధృతిని చంద్రబాబు పరిశీలించారు. రైలు వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు.చంద్రబాబుకు అతి సమీపంగ రైలు వెళ్ళినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు.రైలు పట్టాలకు చంద్రబాబు ఓ పక్కకు నిలబడి వున్నారని,రైలు వేగంగా రావడాన్ని గమనించి భద్రతా సిబ్బంది ఆయనను పక్కకు లాగడంతో పెను ప్రమాదం తప్పింది,భద్రతా సిబ్బంది,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ముమ్మరంగా సహాయక చర్యలు

>> 113 ఫైరింజన్లు విజయవాడకు చేరుకున్నాయి. ఇప్పటికే 50 ఫైరింజన్ల ద్వారా సిబ్బంది ఇళ్ళలోని మట్టిని తొలగిస్తున్నారు. 54వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను మంత్రి సవిత పర్యవేక్షించారు. విజయవాడ లోని మొత్తం 32 డివిజన్లలో పలు ప్రాంతాలు ముంపుకు గురైనట్లు అధికారులు గుర్తించారు. పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని తాగొద్దని నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర సూచించారు. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. విజయవాడ లోని 32 డివిజన్లతో పాట సమీప 5 గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ 200 రకాల మందులను అందుబాటులో ఉంచారు.వరద ప్రభావిత ప్రాంతం అజిత్ సింగ్‌నగర్‌లో ఆర్టీసి ఉచిత బస్సులను అందు బాటులో ఉంచారు. ఇక్కడి నుండి విజయవాడ లోని పలు ప్రాంతాలకు 6 బస్సులు వెళ్తున్నాయి. మరోవైపు బుడమేరు వద్ద గండ్లు పూడ్చే పనిలో జలవనరుల శాఖ నిమగ్నమైంది. వర్షంలోరు ఇక్కడ పనులు కొనసాగు తున్నాయి.

# బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

## కేంద్రమంత్రితో పరిస్థితులను సమీక్షించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ , కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కేంద్ర మంత్రికి ఏరియల్ సర్వేలోనే వివరించారు. పంటలు,ఇళ్ళు,విద్యుత్తు సబ్‌స్టేషన్లు,రోడ్లు ఏ మేరకు నష్టపోయింది తెలిపారు.గతంలో ఎన్నడులేని రీతిలో విజయవాడలో ఈ ఉపద్రవం సంభవించిందన్నారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎదురైన విపత్కరపరిస్దితుల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఇటువంటి పరిస్దితులను చూస్తుంటే హృదయ విదారకంగా ఉందన్నారు.

రాష్ట్రానికి తక్షణ వరద సాయాన్ని అందిస్తామని తెలిపారు.ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచిరోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్ళి పరిశీలించారు. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి తిలకించారు.వరద సహయక నిధులను రాష్ట్రానికి అధికారిక అంచనాలను అనుసరించి గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఎంపీ పురందేశ్వరీ ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులు కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు.వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్రమంత్రి శివరా జ్‌సింగ్ చౌహాన్‌తో అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలుసుకు న్నారు. ఆయన రాష్ట్రంలో వరదల వలన కలి గిన నష్టాన్ని సీఎం చంద్రబాబు వివరిం చారు. రాష్ట్రానికి తక్షణ వరద సాయాన్ని అందించాలని కేంద్రమంత్రికి చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.

# దాతలకు ధన్యవాదాలు: సిఎం

>> తీసుకొని, వారిని ఆస్పత్రికి పంపేలా చూస్తున్నాం.45 డ్రోన్ల ద్వారా సేవలం దిస్తున్నాం.2100 మంది పారిశుద్ధ్య సిబ్బం దిని నియమించాం. రోడ్ల వెంట చెత్త తొలగిం చేందుకు ప్రొక్లెయిన్లు,టిప్పర్లను సమకూర్చాం. పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించాం.వరదల్లో మరణిస్తే, మృతుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నాం. మృతదేహాలను మహాప్రస్థానం వాహనాల్లో తెచ్చి పోస్ట్‌మార్టం పూర్తి చేసి, ఇంటికి తరలించాలని ఆదేశించాం. పశువుల మృతదేహాలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# వైఎస్సార్సీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

>> ఇతర నేతలు అజ్ఞాతం లోకి వెళ్ళారు.ఈ ఈ కేసులో ముందస్తు బెయిల్‌కు ఏపీ హైకోర్టు నిరాకరించింది.అంతేకాకుండా వారు పై కోర్టు అప్పీల్‌కు వెళ్ళేందుకు వీలుగా అరెస్ట్ చేయ కుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ చేసిన అభ్య ర్ధనను హైకోర్టు నిరాకరించింది. నిందితులుగా ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్,ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డిని ఇప్పటికే పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు.ఈ పరిస్థితుల్లో జోగి రమేష్ సహా ఇతర నిందితులు అజ్ఞాతం లోకి వెళ్ళిపోయారు. వారి కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది.టీడీపీ కార్యాలయంపై కేసులో నిందితులుగా ఉన్న పలువురు వైకాంగ్రెస్ నేతలు నేరుగా ఏపీ హైకోర్టులో లొంగిపోయే అవకాశం ఉందంటున్నారు.

# ఆరుగురు మావోయిస్టుల మృతి

>> అనంతరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించగా.. భారీ ఆయుధ సామాగ్రితో ఆలీవ్‌గ్రీన్ దుస్తులతో ఉన్న ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు కనుగొన్నారు. సంఘటనా స్థలంలో మావోలు వాడిన రెండు ఏకే 47, ఒక ఎస్ఎల్ఆర్, ఒక 303 రైఫిల్, ఒక పిస్టల్‌తో పాటు లైవ్ మ్యాగ్జిన్, రెండు కిట్‌బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో గాయపడ్డ గ్రేహ్యాండ్స్ సిబ్బందిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి వైద్యచికిత్సల కోసం తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, గ్రేహ్యాండ్స్ ఓఎస్‌డీ రెహమాన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఎన్‌కౌంటర్ జరిగిన తీరును బలగాలను అడిగి తెలుసుకున్నారు. గ్రేహ్యాండ్స్ డీఐజీ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా సమాచారం. అత్యంత విశ్వసనీయ వ్యక్తులు అందించిన సమాచారంతో పక్కా పథకంతో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు పథకం జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల్లో భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ సభ్యుడు లచ్చన్న, ఆయన సతీమణి తులసీ అలియాస్ పూనెం లక్కీలతో పాటుగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన కోసీ, దుర్గేష్, గంగాల్‌లతో పాటు పాల్వంచ-మణుగూరు ఏరియా కమాండర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గారం గ్రామానికి చెందిన రాముతో పాటు మరో గుర్తుతెలియని వ్యక్తి ఉన్నట్లు మావోయిస్టు పార్టీ ధృవీకరించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారికంగా ఆజాద్ పేరిట ఓ లేఖను కూడా విడుదల చేసింది.

**అధికార కాంగ్రెస్‌పార్టీ మంత్రులే ఎన్‌కౌంటర్‌కు బాధ్యత వహించాలి : ఆజాద్:** ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు పార్టీ నిర్మూలణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పోటాపోటీ ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు పార్టీకి చెందిన అనేకమంది పోరాటయోధులు తమ ప్రాణాలు త్యాగం చేస్తున్నారని, రాజ్యం కోసం, రాజ్యంతో పోరాడి వేలాదిమంది ఇప్పటికే అమరులయ్యారని, పార్టీని నిర్మూలించడం కోసం రెండు ప్రభుత్వాలు చేస్తున్న హత్యలను ప్రజలు గమనిస్తున్నారని, బూటకపు ఎన్‌కౌంటర్లకు, దాడులకు మావోయిస్టు పార్టీ భయపడదని, రఘునాధపాలెం ఎన్‌కౌంటర్లో జిల్లాకు చెందిన అధికారపార్టీ మంత్రులే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 9న రఘునాధంపాలెం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జిల్లా బంద్‌కు పిలుపునిచ్చానట్లు ఆజాద్ పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులు ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

సుదీర్ఘకాలం తర్వాత భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ భారీ ఎన్‌కౌంటర్ ఏజెన్సీ ప్రాంతాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. రెండు దశాబ్ధాల క్రితం మావోయిస్టుపార్టీకి ఉత్తర తెలంగాణలో పెట్టని కోటగా ఉన్న పినపాక ఏజెన్సీలో ఇటీవల కాలంలో ఆపార్టీ కార్యకలాపాలకు పూర్తిగా తెరపడిందని, ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో ఈ భారీ ఎన్‌కౌంటర్ స్థానికంగా సంచలం రేపింది.

## వారం - వర్జ్యం

తేది : 06-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
తదియ మ.3.01
హస్త ఉ.9.24,
వర్జ్యం సా.6.27-8.16,
దు.ఉ.8.31-9.21, 2) మ.12.39-1.29
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం** : పనులలో ఎదురైన అవరోధాలు, తొలగి ఊరటచెందుతారు. స్వల్ప ధనలాభం.

**వృషభం** : కోర్టుకేసుల నుండి బయట పడతారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**మిథునం**: ముఖ్యమైన క్రయ విక్రయాలు నిదానంగా పూర్తిచేస్తారు. ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం** : ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం**: దూర ప్రాంతాలనుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరటచెందుతారు. వస్తుసేకరణ.

**కన్య** : బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల** : వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెరుగుతాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

**వృశ్చికం**: ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు**: శ్రమాధికంతో ముఖ్యమైన పనులు పూర్తిచేస్తారు. బాధ్యతలు నెరవేరుస్తారు.

**మకరం**: నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం** : అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**మీనం** : పరపతి పెరుగుతుంది. పోటీపరీక్షలు, ఇంటర్వూలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 05/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 180965
2nd Prize Rs.7000/- 38750
3rd Prize Rs.3500/-
07498 20802 51044 51474 63257
63441 82867 89087 91390 93716
4th Prize Rs.200/-
4036 4218 5817 6388 6615
8205 9237 9260 9873 9877
5th Prize Rs.100/-
0834 1275 2326 2921 5385
5395 7033 7183 9847 9931
6th Prize Rs.50/-
0144 1311 2826 4410 5713 8387
0170 1359 2840 4430 5865 8599
0234 1371 2842 4566 5871 8653
0321 1531 2851 4836 6428 8720
0346 1580 3153 4895 6463 8724
0384 1591 3191 4949 6517 8734
0403 1615 3211 5013 6803 8735
0409 1698 3561 5085 7137 8755
0432 1782 3598 5095 7315 8860
0446 1812 3604 5100 7594 8920
0458 1849 3728 5248 7903 8931
0468 1993 3785 5350 7929 9052
0737 1995 4011 5382 7965 9178
1081 2063 4123 5391 8016 9517
1135 2088 4173 5399 8115 9989
1204 2131 4314 5472 8140
1283 2401 4340 5627 8282

**SINGAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 552181
2nd Prize Rs.7000/- 66837
3rd Prize Rs.3500/-
05732 11104 27862 36020 47033
49712 53264 55460 67381 71750
4th Prize Rs.200/-
0523 1941 2619 3161 3727
3967 4648 4863 5497 6596
5th Prize Rs.100/-
0508 1308 1726 1882 3074
3564 4740 4902 8002 8393
6th Prize Rs.50/-
0276 2452 4311 5506 6692 8484
0722 2635 4479 5564 6753 8595
0829 2688 4506 5577 6868 8614
1060 2781 4622 5643 6999 8672
1082 2795 4636 5729 7223 8684
1277 2824 4696 5734 7357 8704
1320 2849 4763 5803 7493 8720
1333 2934 4796 5847 7580 8806
1781 3021 4901 5933 7597 8951
1845 3205 4921 5949 7614 8993
1904 3277 4941 6079 7999 9005
1919 3383 4973 6173 8022 9420
1954 3569 4981 6281 8028 9450
1990 3610 5049 6343 8305 9453
2113 3850 5285 6478 8348 9634
2166 4014 5329 6525 8363
2432 4306 5489 6675 8442

**ABBLE SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 528642
2nd Prize Rs.7000/- 57005
3rd Prize Rs.3500/-
18028 20397 22844 29510 32832
40782 79159 83133 86043 95204
4th Prize Rs.200/-
1774 3373 3654 4291 4348
4906 5243 6728 7237 9042
5th Prize Rs.100/-
0919 1134 1652 2718 3679
5940 5999 6808 9664 9951
6th Prize Rs.50/-
0051 2093 3759 5316 6471 8396
0148 2175 3862 5432 6645 8436
0258 2225 3900 5451 6677 8613
0390 2267 4026 5650 6715 8694
0530 2306 4055 5699 6996 8780
0649 2407 4135 5775 7144 8862
0880 2414 4197 5794 7148 8907
1147 2518 4315 5838 7181 9000
1179 2569 4318 6041 7266 9160
1276 2652 4607 6047 7288 9463
1458 2733 4686 6153 7428 9471
1592 2889 4900 6166 7573 9542
1663 2905 4996 6257 7590 9649
1721 3141 5026 6325 7601 9650
1792 3167 5044 6366 7971 9726
1839 3168 5182 6377 8316
1858 3355 5236 6386 8362

**NALLANERAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 616927
2nd Prize Rs.7000/- 41397
3rd Prize Rs.3500/-
16911 23968 25483 31187 36986
37694 49606 52499 84677 88920
4th Prize Rs.200/-
1248 1556 1720 1887 4733
5311 6366 6708 7223 8314
5th Prize Rs.100/-
0459 1297 3531 5240 6482
6646 8388 8635 9214 9308
6th Prize Rs.50/-
0272 2401 4115 5744 7049 8467
0275 2804 4167 5771 7187 8519
0367 2834 4664 5871 7188 8614
0675 2910 4705 5893 7283 8719
0961 2959 4799 5904 7295 8754
1281 3012 4968 6022 7477 8815
1316 3064 4988 6047 7493 8834
1364 3080 5038 6122 7543 8839
1511 3275 5098 6259 7548 9074
1599 3382 5122 6329 7837 9262
1642 3744 5178 6388 7988 9294
1729 3772 5307 6409 8173 9522
1839 3896 5354 6592 8225 9557
1845 3963 5429 6690 8240 9620
1884 3987 5503 6786 8262 9660
1961 4060 5526 6805 8277
2360 4067 5534 7023 8417

**KUIL SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 885145
2nd Prize Rs.7000/- 42295
3rd Prize Rs.3500/-
01492 08430 23459 37835 39013
53457 66918 67468 72634 86059
4th Prize Rs.200/-
1729 2045 4002 4701 5138
6241 7116 7797 8177 8925
5th Prize Rs.100/-
0509 2288 2310 2583 3209
3241 4817 5243 6762 8716
6th Prize Rs.50/-
0119 1400 2763 4209 5555 7925
0134 1418 2920 4250 5623 8014
0140 1463 3028 4269 5772 8432
0225 1496 3036 4290 5819 8813
0415 1587 3049 4308 5912 8818
0506 1638 3102 4361 6012 8879
0572 1733 3124 4381 6040 8953
0636 1856 3170 4417 6044 9043
0700 2002 3312 4420 6126 9191
0816 2040 3516 4749 6157 9280
0857 2094 3535 4753 6204 9402
0948 2273 3541 4788 6564 9419
1000 2311 3765 4888 6947 9554
1021 2384 3784 4892 6955 9700
1029 2607 3887 4942 7268 9723
1268 2645 3969 5129 7679
1270 2694 4162 5169 7680

**ROSA SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 941299
2nd Prize Rs.7000/- 51592
3rd Prize Rs.3500/-
06781 18562 40086 44988 46347
64948 65803 78941 91293 96889
4th Prize Rs.200/-
1712 2288 2821 3344 4313
4683 4745 6295 7459 9471
5th Prize Rs.100/-
0261 0427 1806 2435 2578
3897 7279 7430 7995 9963
6th Prize Rs.50/-
0046 1255 2717 4448 6565 8381
0103 1284 2722 4930 6606 8388
0150 1383 2827 5029 6645 8553
0200 1419 2856 5076 6708 8650
0208 1489 2872 5251 6722 8731
0405 1552 3012 5320 6838 8733
0421 1667 3035 5558 7156 8774
0563 1684 3266 5650 7316 9020
0586 1711 3314 5674 7364 9169
0598 1784 3426 5818 7464 9211
0701 1851 3675 6111 7575 9256
0890 1888 3681 6117 7673 9412
0966 2117 3774 6218 8049 9689
1007 2286 3977 6244 8084 9690
1026 2349 3991 6246 8090 9995
1186 2361 4242 6332 8096
1253 2409 4378 6447 8104

**KUMARAN SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 738343
2nd Prize Rs.7000/- 78823
3rd Prize Rs.3500/-
02484 16313 18560 19568 24878
44177 57766 58325 61041 65005
4th Prize Rs.200/-
0863 1518 3141 4210 4579
4762 5809 7542 7772 9740
5th Prize Rs.100/-
0255 0577 2056 2068 3980
4403 4517 7276 7422 7619
6th Prize Rs.50/-
0080 1193 3752 5095 6233 8643
0119 1473 3803 5101 6432 8666
0230 1509 3888 5169 6463 8690
0277 1549 3941 5228 6645 8700
0288 1986 4119 5251 6705 8722
0424 2152 4335 5430 6710 8871
0558 2299 4533 5518 6839 8903
0578 2305 4571 5538 6950 9134
0640 2331 4740 5562 7106 9195
0666 2374 4757 5639 7179 9398
0775 2644 4909 5640 7332 9731
0780 2738 4920 5732 7517 9820
0856 3002 4977 5767 7556 9824
0901 3179 4983 5821 8034 9885
0914 3365 4988 5864 8311 9990
1072 3374 5004 6031 8452
1075 3606 5030 6140 8512

**VISHNU SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 685362
2nd Prize Rs.7000/- 54149
3rd Prize Rs.3500/-
13197 32438 32533 41132 55111
75711 80944 81134 87520 90758
4th Prize Rs.200/-
4379 5233 5356 6347 7510
8583 8921 9058 9479 9555
5th Prize Rs.100/-
2104 3217 3666 3856 4160
4503 5670 6153 6519 9307
6th Prize Rs.50/-
0009 1679 2883 4627 6454 8319
0150 1739 3000 4700 6538 8332
0195 1777 3188 4730 6577 8417
0296 1905 3315 4958 6630 8548
0389 1949 3332 5049 6755 8911
0541 2220 3436 5154 7137 9316
0670 2226 3517 5263 7260 9361
0702 2237 3685 5329 7347 9362
0823 2283 3858 5414 7355 9452
0856 2299 3999 5739 7678 9616
1047 2340 4234 5965 7737 9667
1187 2386 4339 5967 7857 9796
1193 2466 4412 6106 8070 9887
1328 2508 4423 6199 8092 9911
1417 2546 4426 6367 8166 9919
1493 2609 4483 6384 8225
1590 2811 4488 6440 8238

**DEAR SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 643195
2nd Prize Rs.7000/- 85518
3rd Prize Rs.3500/-
07002 15973 31245 43648 44552
48196 53655 57670 69362 77189
4th Prize Rs.200/-
2377 3137 3295 3853 4780
5079 5258 5596 8064 9365
5th Prize Rs.100/-
0117 1769 2918 3887 4115
4155 5451 7926 8291 9682
6th Prize Rs.50/-
0037 1520 3071 4707 6737 8414
0082 1565 3222 5016 6909 8424
0113 1596 3225 5270 6969 8565
0240 1629 3334 5437 7064 8621
0262 1750 3356 5513 7070 8763
0325 1849 3408 5940 7128 8781
0441 1885 3498 5955 7274 8941
0484 1947 3683 5968 7339 9087
0620 1962 3721 6018 7370 9096
0655 1996 3809 6059 7464 9180
0687 2039 3946 6063 7737 9278
0777 2177 4257 6224 7844 9386
0838 2259 4327 6238 8104 9474
0885 2408 4332 6485 8171 9602
0959 2514 4369 6513 8237 9841
1295 2701 4370 6675 8271
1303 2847 4500 6714 8405

**THANGAM SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 879531
2nd Prize Rs.7000/- 89045
3rd Prize Rs.3500/-
01293 09736 18108 22458 31365
54998 61991 82523 86339 88930
4th Prize Rs.200/-
0567 0959 1315 5060 6825
7227 7325 8880 8911 9191
5th Prize Rs.100/-
1012 1031 2881 4316 4447
4630 4701 5874 6094 6406
6th Prize Rs.50/-
0042 2169 3568 5233 6472 8695
0091 2191 3600 5258 6549 8725
0295 2364 3840 5332 6613 8881
0300 2497 3859 5348 6799 8972
0389 2503 3880 5454 6911 9158
0513 2553 4046 5496 7088 9206
0566 2834 4118 5640 7268 9218
0898 2852 4228 5775 7409 9343
1091 2871 4279 6119 7490 9357
1396 2930 4348 6132 7637 9374
1404 3236 4353 6164 7684 9515
1695 3320 4388 6318 8191 9538
1880 3449 4474 6348 8333 9751
2040 3454 4518 6383 8385 9758
2090 3462 4926 6397 8386 9913
2116 3541 4964 6405 8430
2157 3551 4982 6445 8475

**SWARNALAXMI SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 742912
2nd Prize Rs.7000/- 75549
3rd Prize Rs.3500/-
18292 29605 31174 42499 53690
64519 64947 86512 97152 97940
4th Prize Rs.200/-
0946 1633 2146 3370 5011
5109 5881 6198 6308 6793
5th Prize Rs.100/-
1959 3291 3556 3736 5241
6328 6424 6835 8467 9420
6th Prize Rs.50/-
0143 1160 2789 4784 6395 8091
0233 1284 2795 4813 6458 8137
0241 1325 2997 5108 6477 8206
0244 1450 3329 5163 6485 8211
0312 1451 3368 5279 6568 8775
0383 1512 3379 5407 6771 8829
0426 1786 3533 5417 6885 8854
0429 1788 3620 5477 6986 8902
0487 1883 3651 5683 7097 9270
0531 1914 3747 5829 7218 9288
0537 2019 3787 5901 7229 9304
0599 2055 4269 5977 7743 9602
0642 2314 4325 6068 7772 9609
0656 2426 4589 6089 7810 9862
0795 2434 4612 6154 7825 9929
0920 2482 4643 6213 8028
0972 2727 4678 6372 8062

**LION SERIES Dr No:10**
1st Prize Rs.100000/- 396310
2nd Prize Rs.7000/- 85715
3rd Prize Rs.3500/-
17161 17538 28530 39597 41572
41752 52349 63256 63568 74706
4th Prize Rs.200/-
0048 0165 1197 1775 2926
7288 7423 8495 9050 9554
5th Prize Rs.100/-
0147 0553 1731 1945 2346
4637 8526 9429 9848 9876
6th Prize Rs.50/-
0357 2331 3537 5087 7071 8374
0378 2358 3541 5366 7173 8561
0435 2364 3902 5378 7212 8625
0556 2384 4186 5632 7277 8706
0569 2424 4228 5659 7332 8707
0581 2465 4282 5805 7348 8748
0741 2525 4286 5846 7356 9102
0835 2634 4327 5946 7361 9185
1031 2721 4367 5952 7394 9304
1189 2834 4546 6041 7635 9585
1263 2975 4548 6120 7663 9742
1659 3134 4804 6303 7828 9746
1810 3152 4858 6348 8179 9798
1835 3312 4861 6618 8183 9853
1886 3381 4955 6849 8287 9871
2274 3416 4978 6862 8319
2298 3494 4987 6977 8361

## ఉల్లిపాయలు, బంగాళాదుంపలు పంపిణీకి ఏర్పాట్లు

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరసరఫరాల శాఖ మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీపై మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, మనోహర్, కేశవ్, నారాయణ విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమీక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం నూరుశాతం అందించేలా చర్యలు తీసుకోవడంపై వారు కసరత్తు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో బాధితులకు బంగాళాదుంపలు, ఉల్లిపాయలు అందించడానికి ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ముంపు ప్రాంతాల్లో వరద ప్రభావానికి కొట్టుకొచ్చిన జంతు కళేబరాలను వెంటనే తొలగించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ప్రతీ వార్డులో పశుసంవర్ధక శాఖ అధికారులు బాధ్యత వహించాలని సూచించారు.

## వరదబాధితులకు రాపిడో విస్తృత సేవలు



**విజయవాడ, సెప్టెంబర్ 5, ప్రభాత'వార్త' :** వరదల్లో చిక్కుకుపోయిన బాధితులకు రాపిడోఉద్యోగులు, ప్రాణాలను కాపాడారు. వేలాదిమందిని రక్షించడం ద్వారా సహాయ సామాగ్రిని పంపడం ద్వారా నివాసితులకు రాపిడో బృందాలు చేసిన కృషిని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అభినందించారు.

# శుక్రవారం నుండి నిత్యావసర వస్తువుల పంపిణీ



**- మంత్రులు నారాయణ, సవితలు వెల్లడి**
**- 54వ డివిజన్‌లో పారిశుధ్య పనులు పర్యవేక్షించిన మంత్రులు**
**- వించిపేట ఉర్దూ పాఠశాలను శుభ్రం చేసిన మంత్రులు**

సచివాలయం,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త : శుక్రవారం నుంచి నిత్యావసర వస్తువులను పంపిణీ చేయనున్నట్లు మంత్రులు నారాయణ, సవిత వెల్లడించారు.గురువారం నగరంలోని 54వ డివిజన్ గాంధీబొమ్మ సెంటర్,వించిపేట, ఈఫెన్ వారి స్ట్రీట్‌లో పర్యటించారు.ముందుగా వించిపేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మంత్రులు సందర్శించారు.పాఠశాల శుభ్రం పనులను పర్యవేక్షించారు.అదే పాఠశాల్లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని కూడా పరిశీలించారు.అనంతరం గాంధీ బొమ్మ సెంటర్,ఈఫెన్‌వారి స్ట్రీట్‌లో చేపట్టి పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు నారాయణ,సవిత మాట్లాడారు. విజయవాడలో 200ఏళ్ళలో ఎన్నడూ లేనంతగా కృష్ణానదికి వరదలొచ్చా యని మంత్రి నారాయణ తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్ళు కలెక్టరేట్ లో ఉంటూ వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నా రన్నారు. ప్రస్తుతం 80శాతం ప్రాంతాల్లో వరద ముంపు నుంచి బయటపడ్డా యన్నారు. మరో 20శాతం ప్రాంతాల్లో నీరు ఇంకా ఉందని,రేపో మాపో ఆ ప్రాంతాలు కూడా ముంపు నుంచి బయటపడతా యన్నారు. బుధవారం ఒక్కరోజే వరద ప్రాంతాల్లో 26లక్షల వాటర్ బాటిళ్ళు,10లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 8లక్షల పాల ప్యాకెట్లు సరఫరా చేశామన్నారు. అదేస్థాయిలో గురువారం కూడా పంపిణీ చేస్తున్నామన్నారు.శుక్రవారం నుంచి బియ్యం సహా పలు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేయనున్నట్లు నారాయణ తెలిపారు.

**- 10వేల మందితో పారిశుధ్య పనులు : మంత్రి సవిత** విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరద తగ్గుముఖం పట్టడంతో,పారిశుధ్యం మెరుగు కోసం ఇతర జిల్లాలకు చెందిన 10వేల మంది పారిశుద ్య కార్మికులను వినియోగిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.ఇతర మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లకు కూడా డివిజన్ వారీగా బాధ్యతలు అప్పగించారన్నారు.రాత్రి పగలు తేడాలేకుండా ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు అందిస్తున్నామన్నారు.ప్రతి సచివాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జరిగిన విపత్తు నుంచి ప్రజలు కోలుకునేలా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్ రోడ్డు నిర్మాణానికి గత పాలనలో 5పర్యాయాలు శంకుస్థాపన చేసి పట్టించుకోవడం మానేశారని మండిపడ్డారు. వించిపేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణను మంత్రులు నారాయణ,సవిత ఫైర్ ఇంజన్ పైప్‌తో శుభ్రం చేశారు.అక ్కడినుంచి గాంధీబొమ ్మ సెంటర్,ఈఫెన్ వారి స్ట్రీట్ లో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు.ఈఫెన్ వారి స్ట్రీట్‌లో ఇళ్ళకు వెళ్ళి అక్కడి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి సవిత...అదే వీధిలో చీపురుతో శుభ్రం చేశారు.కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో



## చంద్రబాబుకు రూ.5లక్షల చెక్కును అందించిన ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్ధం ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల చెక్కును విజయవాడ కలెక్టరేట్ వద్దరాష్ట్రక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షురాలు సిఎస్ సతీమణి రేష్మ ప్రసాద్ తో పాటు పద్మ వల్లి ప్రధా భాస్కర్ తదితరులు సిఎం ను కలిసి చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా 5 లక్షల రూపాయలను సిఎం సహాయ నిధికి అందించడం పట్ల రాష్ట్ర ప్రజలందరి తరఫున ఆసంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రంలో తగ్గుముఖం పడుతున్న వరదలు

- భారీగా ఆస్తి నష్టం - 24 మంది మృతి, దెబ్బతిన్న ఆర్అండ్‌బి.పంచాయతీరాజ్ రోడ్లు - ఉద్యానవన పంటలపై ప్రభావం



వరదలకు దెబ్బతిన్న బొప్పాయితోటలు

విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కృష్ణానది వరద ప్రభావంతో పలు జిల్లాల్లో ఆస్తి నష్టం భారీగా జరిగింది.వరదలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో జరిగిన నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో ఇంతవరకు 24 మంది మృతి చెందారు.160 వరకు పశువులు, 60వేల దాకా కోళ్ళు మరణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 10వేలకు పైగా పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధిక వర్షాల కారణంగా మూడు వేలకుపైగా కిమీటర్ల పొడవున ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నవి, సుమారు 1.80లక్షల హెకార్డుల్లో వరి,తదితర పంటలు, సుమారు 16వేల హెకార్డుల్లో ఉద్యానవన పంటలు నీట మునిగాయి,భారీగా అరటి, బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. ఎన్టీఆర్, కృష్ణా గుంటూరు జిల్లా పలు గ్రామాల్లో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి.గుడివాడ, కంకిపాడు, గన్నవరం ప్రాంతాల్లో భారీ పంట నష్టం జరిగింది.వరద ముంపుకు రోడ్లు నీటమునిగాయివైరా కట్లేరు మునేటి భారీ వరద నీటికి జగ్గయ్య పేట నియోజక వర్గ పరిదిలోని దామలూరు కూడలి వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అ య్యాయి. రోడ్డుకి ఇరు వైపులా భారీ గండ్లు పడ్డాయి. దామలూరు కూడలి రెండు కిలో మీటర్ల మేరరహదారిలో నాలుగు చోట్ల వరదకు భారీగా గండ్లు పడగా మిగిలిన రోడ్డు సగానికి పైగా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ ప్రాంతంలో 10 నుండి 15 విద్యుత్ స్తంబాలు నేలకొరిగాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలన చేస్తూ విద్యుత్తు పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. నందిగామ మండలం దామలూరు కూడలి రహదారి మీదుగా వీరులపాడు మండలం తెలంగాణ రాష్ట్రం పలు గ్రామాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కూడలి సంగమం వద్ద సంగమేశ్వర స్వామి ఆలయంవద్ద తిరణాల దృష్టిలో పెట్టుకొని దామలూరు కూడలి కి వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని పలు గ్రామాల ప్రజలు పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రకాశం బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం తగ్గింది.ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల్లో కృష్ణా నదికి ఇరువైపులా లంక గ్రామాలు జలదిగ్బంధంనుంచి బ యట పడ్డాయి,పలు గొర్రెలు, మేకలను సంరక్షించారు. గుంటూరు జిల్లా పరిధిలో 18 లంక గ్రామాలకు రాకపోకలు క్రమంగా ఆరంభమవుతున్నాయి,ఈ గ్రామాలకు.

విద్యుత్తు సరఫరాను పునరుద్దరిస్తున్నారు. పలు జిల్లా ఆకుకూరల తోటలు దెబ్బతిన్నాయి.లింగాల దగ్గర కాజ్‌వే పూర్తి దెబ్బతిని,వాహనాల రాకపోకలు నిలిచిన నేపథ్యంలో వాటిని పునరుద్దరిస్తున్నారు.

## బుడమేరు గండి వద్ద నారా లోకేశ్ చంద్రబాబుతో కలిసి పనుల సమీక్ష

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో వరదలకు కారణమైన బుడమేరు కాలువ గండి పడిన చోటును మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. అక్కడ విపరీతంగా బురద ఉన్నప్పటికి గండి పడిన తీరును పరిశీలించారు. ప్రస్తుతం ఆ గండిని పూడ్చే పనులు జరుగుతున్నాయని లోకేశ్ తెలిపారు. ప్రస్తుతం ఆ పనుల పరిశీలనకు ముఖ్యమంత్రి ఆదేశాలతో వచ్చినట్లు వివరించారు. అనంతరం ఆయన పనులు జరుగుతున్న తీరు సీఎం చంద్రబాబుకు వివరించారు.పనులు వేగవంతంగా జరగాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రస్తుతం వర్షం తిరిగిపడుతున్న తగిన సాంకేతిక చర్యలు తీసుకుని గండిని పూడ్చేయాలని కోరారు.సీఎం చంద్రబాబుసైతం బుడమేరు గండిపూడిక పనులను పరిశీలించారు.అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ పైప్‌లైను ద్వారా వచ్చే నీరును వాడటానికి మాత్రమే ఉపయోగించండి :

### మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 5,ప్రభాతవార్త** వరద ప్రభావిత ప్రాంతాల్లో విజయవాడ నగర పాలక సంస్థ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తున్న నీరును కేవలం వాడుటకు మాత్రమే ఉపయోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర ప్రజలను కోరారు. కబేళా, ఊర్మిళానగర్, ఐరన్‌యార్డ్,నైజాం గేట్,పాత రాజరాజేశ్వరీ పేట, కంసాలిపేట,కొత్త రాజరా జేశ్వరీ పేట, నందమూరినగర్, ఇంద్రన ాయక్ నగర్, సింగ్‌నగర్, రాజీవ్‌నగర్,కండ్రిక,ఎంఎస్సీ బోస్ నగర్ పరిసర ప్రాంత ప్రజలందరూ పైప్‌లైన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ సరఫరా చేసే నీటిని కేవలం వాడటానికి మాత్రమే వినియోగించాలని, ఈ నీటిని త్రాగడానికి వినియోగించవద్దని విన్నవించారు.

# టిటిడి సొంతంగా 'నెయ్యి'తయారీ ఎప్పుడో?

- అటకెక్కిన దేశవాళి ఆవునేతి ప్రణాళికలు


**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి భోజన ప్రియుడుగా భక్తులు పిలుచుకునే స్వామికి మూడు పూటలా నైవేద్యాల తయారీకోసం దేశవాళీ ఆవుల నుండి నెయ్యి తయారు చేయాలనే ప్రతిపాదనలు అమలుచేస్తే బావుంటుందని భక్తులు కోరుతున్నారు.

నివేదిస్తారు. ఇందుకు కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి ప్రణాళికలు గతంలో రూపొందించింది. తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యితయారీ ప్లాంట్‌కు గతంలో భూమిపూజ జరిగింది. అయితే పనులు మాత్రం ముందుకు కదలలేదు. దీంతో మళ్ళీ టిటిడి అధికారులు నాణ్యమైన లడ్డూల తయారీకి, నైవేద్యాల కోసం కర్నాటక బెంగుళూరుకు చెందిన కెఎంఎఫ్ నందిని నెయ్యిని వినియోగించాలని నిర్ణయించారు. ఆ దిశగా 350 టన్నుల నెయ్యి సర ఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చు కున్నారు.బుధవారం ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించి భక్తులను కటాక్షిస్తున్నారని ప్రగాఢ విశ్వాసం. ఆదప మొక్కులవాడు అనాథరక్షకుడు తిరుమలేశుని ఆలయంలో రోజువారీగా తయారుచేసే అన్నప్రసాదాలు, పలు రకాల పిండివంటలు, ముఖ్యంగా లడ్డూప్రసాదాలు,వడలు తయా రీకి పూర్తిగా ఆవునెయ్యిని వినియోగిస్తు న్నారు. ఈ ప్రసాదాలన్నిటినీ మూడుపూటలా దేవునికి



ఉదయం నాలుగుట్యాంకర్ల నెయ్యి తిరుమలకు చేరింది. తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యం 180.4మెట్రిక్ టన్నులు.నెయ్యినిల్వ 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవం తిరుమలేశునికి రోజూ నివేదించే ప్రసాదాల్లో కేవలం లడ్డూలు, వడలు మాత్రమే భక్తులకు తెలుసు. అయితే ప్రతిరోజూ వేకువజామున స్వామివారికి జరిగే సుప్రభాత సేవ నుంచి అర్థరాత్రి ఏకాంత సేవవరకు ఆయా సమయాల్లో నివేదించే అనేక రకాల అన్నప్రసాదాలు, పిండివంటలు అనేకం ఉన్నాయి. అర్చకులు పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొంగలి, చక్కెరపొంగలి, పులిహోర,బెల్లపు దోసలు, దోసలు , అప్పాలు, పోలీలు, ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నేవిదిస్తారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర బృందం పర్యటన



విపత్తుల నియంత్రణ అధికారుల నుంచి సమాచారం తెలుసుకుంటున్నకేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని బృందం

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావిత జిల్లాల్లో పర్యటించనున్న కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని బృందం. భారీ వర్షాలు , వరదల కారణంగా రాష్ట్రంలో సంభవించిన నష్టాన్ని అంచనా వేయనున్న కేంద్ర బృందం, నేరుగా నష్టాన్ని పరిశీలించడంతో పాటు వరద బాధితులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకోనున్న కేంద్ర బృందం, ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర బృందం భారీ వర్షాలు వరదల వల్ల సంభవించిన పరిస్థితులను కేంద్ర బృందానికి వివరిస్తున్న అధికారులు.స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం. ప్రకాశం బ్యారేజీ దెబ్బతిన్న గేట్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం పరిస్థితులను వివరిస్తున్న అధికారులు..ఈ బృందం దాదాపు బుడమేరు ముంపు ప్రాంతాల్లో పర్యటించింది.ప్రకృతి విపత్తు నియంత్రణ అధికారుల నుంచి వివరాలు తీసుకుంది. కలెక్టర్‌లో అధికారులతో సమీక్షించింది.ఈ బృందం సీఎం చంద్రబాబును కలుసుకునే అవసరం ఉందంటున్నారు.వరద ముంపు కారణంగా భారీ నష్టమే జరిగిందని కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లో ంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని బృందం పలు ప్రాంతాల్లో బోటులోను పర్యటించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా వరాహస్వామి జయంతి




**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివరాహక్షేత్రం తిరుమలలోని భూవరాహ స్వామి ఆలయంలో గురువారం జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం చేపట్టారు. అనతంరం వేద మంత్రాల నడుమ మూలవర్లకు పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో విశేషంగా అభిషేకం చేశారు. భక్తులకు నైవేద్యం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలేశుని 'లడ్డూ' లకు పలాస జీడిపప్పు - టిటిడి ప్రణాళికలు

**తిరుమల,సెప్టెంబర్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం మరింత రుచిగా, నాణ్యతగా తయారు చేయడానికి అవసరమైన జీడిపప్పు కూడా నాణ్యతతో ఉన్నది కొనుగోలు చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్దం చేస్తోంది.ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రధానంగా పలాస ప్రాంత రైతులు పండించే జీడిపప్పును కొనుగోలుచేసేందుకు చూస్తోంది. ఈ మేరకు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి పలాస ప్రాంత రైతులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తిరుమలేశుని లడ్డూప్రసాదాన్ని మరింత నాణ్యతగా, రుచిగా తయారు చేయడంలో కీలకమైన నాణ్యత నెయ్యిని కర్నాటక కెఎంఎఫ్ నందిని వినియోగిస్తున్న విషయం విదితమే. తిరుమలకు వస్తున్న భక్తులు తమవెంట లడ్డూలను తీసుకెళ్ళేందుకు సుముఖత చూపుతుంటారు.ఇలా నాణ్యత ఉన్న 50రూపాయలు లడ్డూలు కొనుగోలు చేస్తారు. ఈ లడ్డూ నాణ్యతగా తయారీలో నాణ్యత ఉన్న శనగపిండితో బాటు నెయ్యి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు వినియోగిస్తున్నారు. గతంలో ఇవన్నీ నాసిరకంగా వాడేవారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి, టిడిపి ప్రభుత్వం భక్తులకు మెరుగైన సేవలు, స్వామివారి దర్శనం, లడ్డూ ప్రసాదాలు నాణ్యతతో కూడినవి ఉండాలని ఆదేశించింది. దీంతో టిటిడి అధికారులు తిరుమల లడ్డూప్రసాదం తయారీకి పలాస జీడిపప్పు



కొనుగోలుకు సుముఖత చూపుతున్నారు. తొలిసారిగా టిటిడి ఈ జీడిపప్పు సరఫరా చేయాలని కోరడం ఆనందంగా ఉందని పలాస వ్యాపారి కోరాడ సంతోష్ తెలిపారు. రోజుకు 3టన్నులు జీడిపప్పు సరషరాచేయడానికి ఒప్పందం కుదుర్చుకుని సిద్ధమవుతున్నారు. స్వామివారి లడ్డూల తయారీలో జీడిపప్పును కేరళ, కర్నాటక, తమిళనాడుకు చెందిన వందలాదిమంది వ్యాపారులు పోటీ పడినా పలాసకు చెందిన తాను గ్లోబల్ టెండర్‌ను దక్కించుకున్నానని తెలిపారు. 45 సంవత్సరాల తరువాత మళ్ళీ ఇప్పుడు పలాసకు అవకాశం రావడం దేవుని కృపేనని భావిస్తున్నారు. స్వామివారికి నివేదించే నైవేద్యప్రసాదాల తయారీలోనూ జీడిపప్పు దబ్బ వినియోగిస్తారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని ఐఏఎస్ అధికారిణి రోహిణి సింధూరి సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.

## అంతామంచి జరగాలని వేడుకున్నాం

**- ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రాఖీబిర్లా**



**తిరుమల,సెప్టెంబర్05 ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రజలు ,ఢిల్లీవాసులు సుఖసంతోషాలతో వుండాలని, అంతామంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రాఖీబిర్లా తెలిపారు. ప్రజలకు సేవ చేసుకునే శక్తిని ఇవ్వమని స్వామివారి ఆశీస్సులందుకున్నట్లు చెప్పారు. గురువారం వేకువజామున కుటుంబంతో కలసి ఆమె శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ అధికారలు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు గంగ ప్రాజెక్టు వారి కార్యాలయము

**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**

ఆర్సీ.ఎ3/234/2013 ఫారం నెం.VII తేది 23-08-2024

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకవణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్25, సబ్-రూల్(1) ననుసరించి.

**రూఢి ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణములను ఎ.1.22 ప్రజా ప్రయోజనముకై అనగా సోమశిల ప్రాజెక్టు కు సంబంధించి 15 టి.ఇ.మేజర్ మరియు హస్నాపురం సబ్ మైనర్ అఫ్ లెఫ్ట్ మైనర్ అండర్ 15 టి.ఇ.మేజర్ కి.మీ.0.000నుండి 3.875 కాలువ నిర్మాణములోని భాగముగా నెల్లూరు జిల్లా, ఎ.యస్.పేట మండలం, చిరమన గ్రామమునకు సంబంధించిన భూములు కావలెనని శ్రీ ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములను విచారణ జరిపిన పిమ్మట వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనము నిమిత్తము భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2023-24 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

శ్రీయుత ప్రత్యేక కల్టెర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించిన ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా సోమశిల ప్రాజెక్టు కు సంబంధించి 15 టి.ఇ. మేజర్ మరియు హస్నాపురం సబ్ మైనర్ ఆఫ్ లెఫ్ట్ మైనర్ అండర్ 15 టి.ఇ. మేజర్ కి.మీ.0.000 నుండి 3.875 కాలువ నిర్మాణము కొరకు అవసరమైనవని ఇందుములముగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూలు**

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం: అనుమసముద్రం పేట గ్రామం: చిరమన

| క్ర. సంఖ్య | సర్వే నెం., సబ్ డివిజన్ | మొత్తం విస్తీర్ణం (ఎ. సెం.) | భూసేకరణ క్రింద విస్తీర్ణం (ఎ.సెం.) | తర గతి | పట్టాదారు పేరు | అనుభవదారుని పేరు | సరిహద్దులు | | | | చెట్లు, కట్టడములు, పంట వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 1069 -1ఎ | 1.22 | 0.61 | పట్టా మెట్ట | ఆమంచర్ల పట్టాభి తండ్రి సుబ్బారావు | ఆమంచర్ల పట్టాభి తండ్రి సుబ్బారావు | 1069/2 | 1038 | 1068/1 | 1044 | సాగు భూమి,మామిడి -7,బోర్-1, వేప-1 |
| | | | 0.61 | పట్టా మెట్ట | భగవతుల దత్తాత్రేయ శర్మ తండ్రి సుబ్రమణ్య శాస్త్రి | భగవతుల దత్తాత్రేయ శర్మ తండ్రి సుబ్రమణ్య శాస్త్రి | | | | | సాగు భూమి, మామిడి-7,బోర్-1 |
| మొత్తము | | 1.22 | 1.22 | | | | | | | | |

ఈ భూముల ప్లాను శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయినవారు ఎవ్వరును లేరు.

బొగ్గు ఘనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలోగాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- (ప్రస్తుతము) శ్రీ బి.చిన్న ఓబులేసు, యం.ఎ., బి.ఈడి., ప్రత్యేక కలెక్టర్- తెలుగు గంగ ప్రాజెక్ట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వార్త


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మరిచిపోతాడు.

-అవ్వైయార్

# సంక్షోభంలో యువజనం!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, ఒకటి ఒంట బట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్టుగా ఉంది యువతవిషయంలోపాలకులు వ్యవహరిస్తున్నతీరు.దేశంలో కోట్లాదిమంది యువతీ యువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారని పెద్దలకు తెలియందికాదు. వారిలో నూతనోత్సాహంనింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖున్ని చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలగూర్చి పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. అయినా ఆవైపు అడుగులు వేస్తున్నట్లు హామీలు, ప్రకటనలు చేస్తున్నారే తప్పఆచరణలో చూపించలేకపోతున్నారు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్ గురించి మదనపడతారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించినవేగంతో శస్త్ర సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి.ఆధునికమానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు,ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాలవెనుక యువ శక్తి పాత్ర కీలకమైందనే విషయం కాదనలేం. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయవలసిన పవిత్ర బాధ్యత కూడా యువజన భుజ స్కంధాలపై ఉంది. ఇందుకోసం పాలకులు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు.కానీ అవిఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. మారిన కాలానుగుణంగా పరిస్థితుల దృష్ట్యా ప్రధానంగా మన విద్యావిధానంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఎన్నో అధ్యయనాలు వెల్లడించినా ఆ కోణంలో సంపూర్ణ చర్యలు చేపట్టలేకపోతున్నారు. చాలా మంది విషయంలో చదివే చదువుకు, జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈపరిస్థితి రానురాను పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పెద్దపెద్ద చదువులు చదివిన ఎందరో మెరికల్లాంటి విద్యార్థులు చిన్నచిన్న ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. మరో జీవనోపాధి దొరక్క ఉన్నంతలో జీవించేందుకు అవసరమైన ఏదో ఒక ఉపాధి దొరికితే చాలుఅనే లక్ష్యంగా వారు ఈ ఉద్యోగాలకు క్యూలు కడుతున్నారు. తాజాగా మొన్న హర్యానా ప్రభుత్వం కాంట్రాక్ట్ స్వీపర్ ఉద్యోగాలకు ప్రకటనలు ఇచ్చింది. హర్యానా కౌన్సిల్ రోజ్‌గార్ లిమిటెడ్ (హెచ్‌కెఆర్ఎన్) ఈ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానించింది.విస్తుపోయేలా ఆరువేల నూట పన్నెండు మంది పోస్టుగ్రాడ్యుయేట్లు, ముప్పైతొమ్మిదివేల తొమ్మిది వందల తొమ్మిది మంది గ్రాడ్యుయేట్స్, లక్షా ఇరవై వేలమంది అండర్ గ్రాడ్యుయేట్స్ దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగం పొందిన వారు ప్రభుత్వ విభాగాల్లోనూ,బోర్డులు,కార్పొరేషన్లు తదితర కార్యాలయాల్లో ఊడ్చడం, శుభ్రంచేయడం లాంటి పనులు చేయాల్సి ఉంటుంది. అందుకు సిద్ధపడే పట్టభద్రులు, పోస్టుగ్రాడ్యుయేట్స్ సిద్ధపడ్డారంటే నిరుద్యోగ పరిస్థితి ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎందరో గ్రామాల్లో రోజువారీ కూలికి వెళుతున్నారు.చిన్నచిన్న ఉద్యోగాలకు కూడా ఎగబడుతున్నారు.అంతేకాదు ఆ ఉద్యోగాల కోసం లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడుతున్నారంటే ఊహించుకోవచ్చు. ఇలా దళారుల చేతిలో మోసపోయినవారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది.ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం,ఆర్థిక,సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. ఈ ఉద్యోగాలకోసం పోటీపడుతున్న నిరుద్యోగులు లక్షల సంఖ్యలో ఉన్నారు. దేశవ్యాప్తంగా చూస్తే కోట్లల్లో ఉన్నారని చెప్పొచ్చు. గ్రామాల్లో ఉన్న యువత అన్ని పనులు పక్కనపెట్టి నగరాలకు, పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు.ఇందుకు వేలాది రూపాయల వ్యయం చేస్తున్నారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కోచింగ్ సెంటర్లు తమ శక్తికొద్దీ ప్రయత్నాలు చేస్తున్నాయి.ఈ పోటీపరీక్షలు ఆలస్యమయ్యే కొద్దీ కోచింగ్ సెంటర్లకు అంత లక్ష్మీప్రసన్నం అవుతుంది. మరోకపక్క ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఈఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు అటు రాష్ట్రప్రభుత్వాలు, ఇటు కేంద్రప్రభుత్వం కూడా శతవిధాల ప్రయత్నంచేస్తున్నది.అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లుచేస్తున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈదళారులు ఏదోఒక రూపంలోఎక్కడో చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. గతంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అత్యంత కీలకమైన పరీక్షలకు సంబంధించి ఏకంగా ఆ కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులేచేతివాటం ప్రదర్శించారు.ప్రశ్నపత్రాలు సంపాదించి వ్యాపారమే చేశారు. దాదాపు వందమందికిపైగా ఈ కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టుచేశారు.న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయి. అయితే అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలనేది సాధ్యమయ్యేపనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా అందరికి ఉద్యోగాలు కల్పించలేరనేది కాదనలేని వాస్తవం. అలా కోరుకోవడం కూడాఏమాత్రం సమంజసం కాదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా రోజురోజుకు యువజనుల్లోనిరుత్సాహం పెరిగిపోతున్నది. ప్రధానంగా రాష్ట్రప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతపరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భరపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లు తెరవాలి. యువతీయువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి.యువజన సంక్షేమకార్యక్రమాల్లోనూ, స్వయంఉపాధి పథకం అమలులోనూ అవినీతి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించాలి.

సర్వ ప్రపంచాన్ని సైతం శాసిస్తూ మనిషి అసంతృప్తితో బాధ పడతాడు. తనను తాను సంతోషంగా ఉంచుకోవడం చేతకాకపోతే.




సెనెకా

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాల నివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలి

గృహ అవసరాల కోసం విద్యుత్ శక్తి సరఫరాలో హెచ్చు తగ్గులు నివారించుటకు ప్రతి వాడలలో వినియోగదారుల అవసరం, వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని తగు సామర్థ్యంగలకరెంటు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు, చేస్తున్నారుకూడా. దీని వలన వినియోగదారులకు నాణ్యమైన కరెంటుసరఫరా జరుగుతున్నదనడంలో సందేహం లేదు. కానీ ఈ ప్లింత్ ఏరియా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసిన స్థలంలో సరైన రక్షణ కవచాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్వహణ లోపంవలన భూమిపై చిన్న చిన్న పిచ్చిమొక్కలు చెట్లుపెరుగుతున్నాయి. కొంతమంది వ్యక్తులు సామాజిక బాధ్యతను విస్మరించి అక్కడ చెత్తాచెదారం వేయడం జరుగుతున్నది.ఫలితంగా క్రిమికీటకాలకు స్థావరంగా మారుతున్నది.దోమలువ్యాప్తిచెందడానికిదోహదం చేస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### నాయకుల్లో మార్పు రావాలి

మహిళలు, యువతులు అర్ధరాత్రి స్వేచ్ఛగా బయట తిరగగలగటం అనేమాట అటుంచి పట్టపగలుఆఫీసులు, ఆస్పత్రులు,స్కూళ్లు, కాలేజీలు, ఆఖరికిఇంట్లో ఉండే మహిళ సైతం ఎప్పుడేం జరుగుతుందో, తనని ఎవరేంచేస్తారో అనే సంశయంతో బిక్కుబిక్కుమంటు బతుకుతున్న పరిస్థితులు దేశంలో ఉన్నాయి. అధికార పార్టీకి చెందిన వారు చట్టసభల్లో మహిళలను ఉద్దేశ్యపూర్వకంగా అవమానిస్తున్నారు. తమను ఎవరూఏమీ చేయలేరనే ధైర్యంతో మహిళలను, యువతులను లైంగికంగా వేధిస్తూ వారిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.వారికి పాలకపార్టీ వారు సహకరిస్తున్నారు. ప్రజలకు ఆదర్శంగాఉండవలసిన నాయకులెన్నోతప్పులు చేస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంప్రారంభమైన నేపథ్యంలో మాలేరియా, డేంగీ, టైఫాడ్ వంటి వ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతో దోమల గుడ్లు పెట్టి ఎక్కువ పునరుత్పత్తి అయ్యే అవకాశంఉంది. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందు కొట్టాలి. అధికారుల ప్రజల సమిష్టి కృషితో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు.

-కె.నారాయణస్వామి, నల్గొండ

### ప్రకృతిని అంచనా వేయలేం

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అధికార పీఠంలోకి రాగానే నష్టాలు, కష్టాలు వరదలు వచ్చాయని, బెజవాడ నగరం వరదల్లో మునిగిపోయిందని, దానికి కారణం గత ప్రభుత్వం వైఫల్యం అని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. నీరు పల్లమెరుగు నిజము దేవుడెరుగు అనే సామెతను మరిచిపోయారు. నీటిప్రవాహం ఆపుతూ జనావాసాలు ఏర్పాటుచేస్తూ రియల్ఎస్టేట్ వ్యాపారానికి కొమ్ముకాస్తూ అదే జీవిత ధ్యేయంగా పెట్టుకున్న మనుషులు, ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయుల ఒకరోజు మూలవేతనాన్ని విరాళంగా ప్రకటించడం చాలా విచిత్రంగానూ, బాధగానూ అనిపిస్తూ ఉంది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### అనుమతులు ఇవ్వకూడదు

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలు రసాయనాలతో చేసిన వినాయక ప్రతిమలు కాకుండా మట్టి వినాయకులను మాత్రమే పూజించాలి. ఈ యేడాది ఎలాగూ సమయం అయిపోయింది.కాబట్టి ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి వచ్చే యేడాది నుండి రాష్ట్రంలో ప్లాస్టర్ ఆఫ్‌ప్యారిస్ విగ్రహాల తయారీ, విక్రయాలను నిషేధించాలి.మండపాలు ఏర్పాటుసమయంలో మట్టి విగ్రహాలు పెట్టేవారికే అనుమతులు ఇవ్వాలి. అప్పుడే ప్రజలు మట్టి విగ్రహాలవైపు దృష్టిపెడతారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటే దాదాపు అది విషపదార్థంతోనే సమానం. మనకు అన్నీ ఇస్తున్నా మట్టిని పూజించడం మానేసి విష పదార్థాన్ని పూజించడం ఎంతవరకు సమంజసమో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-పద్మనాభుని మణిదీప్, హైదరాబాద

### మెరుగుపడుతున్న దౌత్య సంబంధాలు

భారత్ తన చుట్టుపక్కల ఉన్న దేశాలను మచ్చిక చేసుకోవడానికి విశ్వమిత్ర పేరుతో చేతులు చాచుతోంది. ఇప్పటికే చర్చల సంప్రదింపుల ద్వారా చైనా,కాలాధాన్ ప్రాజెక్టు ద్వారా మాల్దీవులను తనలో ఇముడ్చుకున్నది. ఇప్పుడు భారత్ మలేషియాతో డిజిటల్ ఆర్థిక బంధానికి తెర తీసింది. ఈ డిజిటల్ ఆర్థిక అనుసంధానత వల్ల దళారీ వ్యవస్థపోవడంతోపాటు పారదర్శకత పెరుగుతుంది. మరోవైపు డిజిటల్ ఇండియా లక్ష్యం నెరవేరుతుంది.దానితోపాటు విద్యసాంస్కృతిక రంగాలు రక్షణ, ఆర్థిక,విదేశీవాణిజ్యం లాంటి చాలారంగాల్లో ఒప్పందాల ద్వారా ఉభయ తారకం ఒనగూరుతుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మానవాళికి శత్రువులు మాదకద్రవ్యాలు

**రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు డ్రగ్స్‌పై సీరియస్ చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, అలవాట్లు గమనిస్తూ ఉండాలి. తప్పులుంటే సవరించాలి. అవసరమైతే డాక్టర్ సలహామేరకు చికిత్స అందివ్వాలి. ఎవరైనా మత్తుకు బానిసలై ఉంటే వారికి డ్రగ్స్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించి, మామూలు స్థితికి వచ్చేటట్లు చేయాలి. బాధ్యతలు నేర్పుతూ మంచి పౌరులుగా ఎదిగేటట్లు చూడాలి. కుటుంబ సభ్యుల మధ్యమంచి వాతావరణం ఉండేటట్లు చూడాలి. మార్కులు, ర్యాంకుల కంటే పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. సెల్‌ఫోన్ల వాడకం మీద, వారు చేసే స్నేహాలపైనా, వారు చూసే వివిధ వెబ్‌సైట్లు పరిశీలన చేస్తూ ఉండాలి. రేవ్ పార్టీలు, రిజార్ట్ పార్టీలు, కొత్తకొత్త పార్టీలు జోలికి పోకుండా నియంత్రణ చేసుకోవాలి.**



ఐ.ప్రసాదరావు

దక్షిణాది రాష్ట్రాల్లో మత్తుమందు వాడకం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి వాడకం అధికంగా జరుగుతుంది. తరచూ పట్టుబడడం కనపడుతుంది. ఇక ఇటీవల ఖమ్మంలో మత్తుకు బానిస అవ్వొద్దని తండ్రి మందలిస్తే సాక్ష్యాత్తు ఆ తండ్రినే కడ తేర్చాడు ఒక కొడుకు.రకరకాల అఘాయిత్యాలు, దాడులు, ఆత్మహత్యలకు కారణం మాదకద్రవ్యాలు వాడకంఅని తెలుస్తోంది. భవిష్యత్తులో మంచి సమాజం ఏర్పడాలి అంటే తక్షణమే మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపాలి. ప్రపంచ జనాభాలో 22 శాతం జనాభా మత్తు మందులకు బానిసలుగా గత దశాబ్దకాలంలో చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 296 మిలియన్ల మంది డ్రగ్స్ వాడుతుండగా, వీరిలో 36మిలియన్ల మంది తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. 40 శాతం యువత మత్తులో మునిగితేలుతుంది. 315 మిలియన్ అమెరికన్ డాలర్ల డ్రగ్స్‌వ్యాపారం జరుగుతోంది. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారుతోంది. ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత ప్రపంచంలో ఉగ్రవాదం తరువాత అంత 'పెను సవాలు'గా పరిణమిస్తున్న సమస్య మాదకద్రవ్యాల వినియోగం. పురాతన కాలం నుండి చాలా దేశాల్లో ఈ సమస్య ఉన్నప్పటికీ కొద్దిమందికి మాత్రమే పరిమితమై, రెండు, మూడు రూపాల్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే లభ్యమయ్యే పరిస్థితి ఉండేది. అయితే నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రకరకాల మాధ్యమాలు, పద్ధతుల ద్వారా పట్టణాల నుండి మారుమూల ప్రాంతాలకు అందుబాటులోకి వచ్చింది. దీంతో ముఖ్యంగా యువత బలి అవుతుంది. మత్తుకు అలవాటుపడిన వారు శారీరకంగా మానసికంగా అనారోగ్యాలకు గురై మరణాలు పెరుగుతున్నాయి. ఈ ఊబిలోంచి యువతను బయటకు తీసుకువచ్చేలా అందరికి డ్రగ్స్ వాడకంవల్లకలిగే నష్టాలుతెలిపి అవగాహన కల్పించాలి. యువత ముందు సరదాగా, హుషారు కోసం అలవాటు పడి, తరువాత బానిసలై శారీరక మానసిక బాధలు అనుభవిస్తూ జీవితాన్ని అర్థాంతరంగా ముగిస్తున్నారు. నిజం తెలిసినా మార్పులేని, మరువలేని వారిగా ఉండటం జరుగుతుంది. దీనికి అలవాటుపడిన వారు శారీరక, మానసిక నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది. విలక్షణ శైలి ప్రదర్శిస్తారు. శరీర భాగాలు మెదడు, మూత్రపిండాలు, నాడీ వ్యవస్థ, గుండె, లివర్, జీర్ణవ్యవస్థ సున్నిత భాగాలు బాగా దెబ్బతిని మృత్యుకౌగిటలో మునిగిపోతున్నారు. ఆర్థికంగా చితికి, అయినవారికి దూరమై బతుకు బుగ్గిపాలు అవుతున్న మత్తు బానిసలు ఎందరో. మనదేశంలో మాదకద్రవ్యాలకు ఏడు కోట్ల ముప్పైలక్షల మంది బానిసలైనట్లు మరో అంచనా. సరిహద్దు దేశాలు అప్ఘానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్,నేపాల్ నుంచి విరివిగా మత్తు పదార్థాలు మనదేశంలో రహస్య మార్గాల్లో చేరుతున్నట్లు సమాచారం. జల,వాయు మార్గాల ద్వారా చీకటి వ్యాపారాలు చేస్తూ,మత్తు సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. ఈ చీకటి సామ్రాజ్యంలో అనేక చిన్న, పెద్ద వ్యక్తుల సంబంధాలు ఉన్నట్లు భోగట్టా. ముఖ్యంగా మారిజువానా, చరస్, నల్లమందు, హెరాయిన్, బ్రౌన్‌షుగర్, యన్.పి.యస్ తదితర మత్తుమందులు మనదేశంలో ఎక్కు



వగా వాడుతున్నారు. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో ఎక్కువ మత్తు మందు వినియోగంలో మందు వరసలో ఉండగా, క్రయవిక్రయాలు హైదరాబాద్, చెన్నైలో ఎక్కువగా జరుగుతున్నాయి అని గణాంకాలు చెబుతున్నాయి. చైనా, పాకిస్థాన్ నుండి సరిహద్దుల్లో కొన్ని కోట్ల రూపాయల విలువైన మత్తు మందులు మనదేశ సిబ్బంది తరచూ పట్టుకుంటున్నారు. అంతేకాకుండా ఆఫ్రికా దేశాల నుండి అనేక రకాల మత్తుమందులు వస్తున్నాయి. తరచూ హైదరాబాద్‌లో పట్టుకోవడం జరుగుతుంది.గంజాయి స్వాధీనం చేసుకుంటున్నారు. మారుమూల ప్రాంతాల్లో పండిస్తూ, అనేక ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ తరచూ పట్టుబడుతూ ఉండడం నిరంతరం మనం చూస్తూనే ఉన్నాం. మనదేశం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్స్టన్స్ చట్టంచేశారు. దీనిని ఆధారంగా కఠినచర్యలు తీసుకుంటున్నారు.ఈ డ్రగ్స్ ముక్కు, నోరు, ఇంజెక్షన్ ద్వారా తీసుకుని మరో ప్రపంచంలో తూలుతున్నారు. రసాయనిక పూతతో మాత్రలు, చూర్ణం, ద్రవాలుగా సుమారు ఏడువందల రూపాల్లో మత్తుబాబులు స్వీకరిస్తున్నారు అంటే ఆశ్చర్యం కలుగుతుంది. నూతన ప్రసార మాధ్యమాలు వాట్సాప్, వివిధ వెబ్‌సైట్లు ద్వారా ఈ దందా నడుపుతున్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈ మత్తు పదార్థాలకు బానిసలు చేసి మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఈ వ్యాపారి వర్ధిల్లునట్లు చేసుకుంటున్నారు. పెద్ద పెద్ద నగరాలు పట్టణాల్లోనే కాకుండా చివరికి చిన్న పల్లెల్లో చిల్లర దుకాణంలో కూడా కొన్ని చోట్ల లభ్యం అవుతుంది. మనదేశంలో సోదాలు చేసే క్రమంలో అక్రమంగా దొరికే మాదకద్రవ్యాల్లో అరవై శాతం ఒక్క పంజాబ్ రాష్ట్రంలో దొరుకుతూ ఉండడం గమనార్హం. అక్రమ మాదకద్రవ్యాల కేసుల్లో దొరికిన వారిని విదేశాల్లో ముఖ్యంగా చైనా, సౌదీ అరేబియా, సింగపూర్, అమెరికా లాంటి దేశాల్లో ఉరిశిక్షను అమలు చేస్తున్నారు. మనదేశంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ పోలీసులు శాఖలు వారు కేసులు నమోదు చేస్తున్నారు. ఇంకా పదునైనా చట్టాలు తయారు చేసిపటిష్టంగా అమలు చేయాలి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముప్పైఐదు మిలియన్ల మంది మాదకద్రవ్యాలకు బానిసై, అనేక రుగ్మతలతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఈ మత్తు పదార్థాలకు బానిసలై బలహీన క్షణాల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనదేశంలో వీధి పిల్లలు కూడా ఎక్కువగా మత్తుకి బానిసలవుతున్నారు. ధనిక వర్గానికి చెందిన వారు కూడా ఈ మత్తులో మునిగిపోతున్నారని తరచూ మీడియా ద్వారా వెలుగు చూస్తున్నాయి. 2019లో జరిగిన ఆత్మహత్యల్లో 98.2 శాతం మత్తుకు బానిసైనవాళ్లే అని నివేదికలు చెబుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు డ్రగ్స్‌పై సీరియస్ చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలు, అలవాట్లు గమనిస్తూ ఉండాలి. తప్పులుంటే సవరించాలి. అవసరమైతే డాక్టర్ సలహామేరకు చికిత్స అందివ్వాలి. ఎవరైనా మత్తుకు బానిసలై ఉంటే వారికి డ్రగ్స్ అడిక్షన్ కేంద్రాలు, మానసిక వైద్యుల ద్వారా చికిత్స అందించి, మామూలు స్థితికి వచ్చేటట్లు చేయాలి. బాధ్యతలు నేర్పుతూ మంచి పౌరులుగా ఎదిగేటట్టు చూడాలి. కుటుంబ సభ్యుల మధ్యమంచి వాతావరణం ఉండేటట్లు చూడాలి. మార్కులు, ర్యాంకుల కంటే పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. సెల్‌ఫోన్ల వాడకం మీద, వారు చేసే స్నేహాలపైనా, వారు చూసే వివిధ వెబ్‌సైట్లు పరిశీలన చేస్తూ ఉండాలి. రేవ్ పార్టీలు, రిజార్ట్ పార్టీలు, కొత్త కొత్త పార్టీలు జోలికి పోకుండా నియంత్రణ చేసుకోవాలి. పిల్లల సాధక బాధకాలు తెలుసుకుని సమస్యలు విని, స్నేహితులు వలే తల్లిదండ్రులు మెలగాలి. మత్తుమందులకు చిత్తుకాకుండా, మంచి పౌరులుగా తమ పిల్లలను తీర్చిదిద్దుటలో తల్లిదండ్రులు ప్రధాన బాధ్యత తీసుకోవాలి. •

# దేశాభివృద్ధిలో పోషకాహారం పాత్ర కీలకం

డిజె మోహనరావు

ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయస్సు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. పోషకాహార లోపాన్ని వేస్టింగ్ (ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం), స్టంటింగ్ (వయసుకు తగ్గ ఎత్తు లేకపోవడం) తక్కువ బరువు కలిగి ఉండడం, విటమిన్లు మినరల్స్ లోపాలు అనే నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024ప్రకారం దేశజనాభాలో 55.6 శాతం ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సు కంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7 శాతం, స్టంస్టింగ్ 31.7 శాతం, తక్కువ బరువు 27.4 శాతం పిల్లలు ఉన్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలో పోషకాహారలోపం 18.7శాతం ఉంది. దేశ జనాభాలో సరైన ఆహారం లభ్యంకాక 16.6 శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని ఈ యేడాది మే 29న విడుదల చేసిన గ్లోబల్ ఫుడ్ పాలసీ రిపోర్టు 2024 తెలిపింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023లో మనదేశం 111 వస్థానంలో నిలిచింది. పోషకాహార లోపం ఉన్న పిల్లలు తరుచుగా వ్యాధులకు గురవ్వడమే కాక మరణించే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరగక అభ్యాస సామర్థ్యాలు, విద్యాపనితీరు సరిగా జరగదు. యుక్త వయస్సులో పోషకాహార లోపం వల్ల




ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది. రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపాల చక్రాన్ని శాశ్వతంచేస్తారు. పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండడం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహార లోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలకు తక్కువ ఆహారాన్ని అందచేయడం ఈ లోపానికి ఒక కారణం. అనాథ పిల్లలు, వృద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహార లోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. పేలవమైన పారిశుధ్యం, పరిశుభ్రత పద్ధతులు వ్యాధులకు కారణమయ్యే పరాన్న జీవులకు గురికావడాన్ని పెంచుతుంది. ఇవి శరీరంలోని పోషకాల శోషణ వినియోగాన్ని ప్రభావితంచేసి పోషకాహారలోపాన్ని పెంచుతున్నాయి. జాతీయ ఆరోగ్యవిధానం 2025 నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2శాతం నుండి 2.5శాతానికి పెంచాలని సిఫార్సును అమలుచేయాలి. పోషకాహారం, ఆహారభద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాని సంబంధం కలిగి ఉంటాయి. పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలి. అందరికీ ఆహార భద్రతను కలిగించాలి. గిరిజనులకు, ఆర్థికంగా అట్టడుగు వర్గాలకు, పోషకాలు కలిగిన ధాన్యాలను, పదార్థాలతోపాటు పండ్లను పౌరసరఫరాల దుకాణాలద్వారా సబ్సిడీతో అందివ్వాలి. వ్యాధి నిరోధక టీకాలను ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసౌకర్యాలు పెంచాలి.స్థానికసంఘాలను భాగస్వామ్యంచేయాలి. గ్రామీణ ప్రాంతాలలో ప్రసవానంతర సామాజిక మూఢనమ్మకాలు, కట్టుబాట్లను తెంచాలి.ప్రజలలో చైతన్యంపెంచాలి. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా చేయూత అందించాలి. ఏదిఏమైనా ప్రతీ ఒక్కరం దీనిని రూపుమాపడానికి కృషిచేయాలి. •

# సమగ్ర జనగణనతోనే సంతులిత ఆర్థికాభివృద్ధి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

నేడు దేశంలో జరుగుతున్న ఆర్థిక వృద్ధి కొందరిది మాత్రమే. అదే ఆర్థికాభివృద్ధి జరిగితే అది అందరిదీ. సమ్మిళిత వృద్ధిగా అందరినీ కలుపుకొని ఉద్యోగితతో ఉపాధితో జరిగే ఆర్థిక అభివృద్ధిలోమనుషులు సంతోషంగా ఉంటారు. సగందేశం చీకట్లో ఉంటే దేశం వెలిగిపోతుందని, 2047 కల్లా ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని, దేశంలో కులాలే లేవని, ఉండేది నాలుగే నాలుగు కులాలని, ఒకటి పేదలు రెండు యువత మూడు స్త్రీలు, నాలుగు రైతులు అంటూ వినూత్నంగా సిద్ధాంతాలు చెప్పుకుంటూ కుబేరుల సామ్రాజ్యాన్ని స్థాపించుకుంటూ దానిని వృద్ధిచేసుకుంటూ ఇదే దేశాభివృద్ధి అంటే లెక్కలు కుదురుతాయా? పేదలు ఎవరో నిరుద్యోగులు ఎవరో వారి ఆర్థిక స్థితిగతులు ఏమిటో తేల్చాలి కదా? అందరి అభివృద్ధి కదా మహాత్ముడు కోరుకున్నది. కొందరి అభివృద్ధి మాత్రమే దేశాభివృద్ధి కాదన్నారనేది పాలకులు మరిచిపోతే ఎలా? దేశ అభివృద్ధిలో ఎవరు పాలుపంచుకుంటున్నారో లేరో తెలిసేది కులగణనతోనే అని ఎప్పటి నుంచో ఎందరో చెబుతుంటే ప్రభుత్వాల తాత్సారం ఎందుకు?దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు. ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనారో, వృద్ధిఫలాలు ఎవరు పొందలేకపోయారు ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాల వారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టితే దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు వీలవుతుంది. ప్రపంచ దేశాలలో మనది అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటే సరిపోదు. జనాభా రీత్యా కూడా మనం ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. అందుకే మనం జనాభా రీత్యా అందరి ఆర్థిక పరిస్థితి తెలుసుకోవాలి. గత నాలుగు సంవత్సరాలుగా భారత ప్రభుత్వం 85కోట్ల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసిందని మరువరాదు. విభజించు పాలించు విధానంతో కులాలమధ్యచిచ్చు పెడుతూ మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తిచెప్పి ఏ కులంవారు ఏమతం వారు వృత్తి ఉద్యోగ ఆదాయాలలో వెనుకబడిపోయారో లేదో ముందంజలో ఉన్నారు అనేదాన్ని తెలుసుకోవాలంటే కుల, జనగణన సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. వెనుకబ



డిన కులాలతోపాటు అగ్రవర్ణాల వారికి కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్నివర్గాల వారికి అభివృద్ధి అనేది తెలుసుకోవాలి. ఇప్పటికీ దేశంలో ఎన్నో సామాజిక వర్గాలకు కనీస సదుపాయాలు అందడం లేదనే వాస్తవాన్ని గ్రహించాలి.ఇది తెలియ చేయాలంటే కులాలవారీగా లెక్కలుకావాలి.ముఖ్యంగా జనాభాలో 52 శాతం ఉన్న బిసిల ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలి. 2011లో యూపిఏ ప్రభుత్వం కులాల జనాభా లెక్కల సేకరణ ఆక్షేపంగా లేకుండా శాస్త్రీయంగా చేపట్టగా 2016 గ్రామీణ అభివృద్ధి పార్లమెంటరీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవనితేల్చింది.అయితే ఎన్డీయే ప్రభుత్వం ఈ జనాభా లెక్కలను బయట పెట్టకపోగా ఆ జనాభా లెక్కలు తప్పులు అని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. కొత్తగా జనాభా లెక్కల సేకరణ చేపట్టను లేదు. 2011లో సామాజిక ఆర్థిక కులాల లెక్కల్లో 46 లక్షల కులాల పేర్లు ఉన్నాయి. ఒక్కో కులానికి ఎన్నో ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయో ఈ కులాల గణన ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలు ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు. దేశంలో అనేక కులగణాంకాల వివరణ ప్రకారం కులసంఘాల ప్రకారం 80శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం పెరుగుతున్న జాతీయ ఆదాయాలు అందరికీ అందడంలేదు. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి పేదరికం పెరిగిపోయింది. మానవ అభివృద్ధి అత్యంత అల్పంగా ఉన్న దేశం మనది. స్థూల జాతీయోత్పత్తి రీత్యా ప్రపంచంలో అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పటికీ మానవ అభివృద్ధి 2022లో ఐక్యరాజ్యసమితి వారుచేపట్టిన నివేదిక ప్రకారం 191దేశాల్లో మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మన దేశ పౌరులు విద్యావైద్యం, విద్య ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. ఐదుట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థవైపుగా మనదేశం ఎదుగుతున్నదంటే ఇలా పెరుగుతున్న ఆదాయాలు ఎవరు జేబులోకి పోతున్నాయో పాలకులు తెలియదా? లోపభూయిష్టమైన ఆర్థిక అభివృద్ధి ఫలితం ఇది. కావున కులాల జనాభా లెక్కల సేకరణతో వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలు ఎలా అభివృద్ధిలో మమేకంచేయగలరు.కులం అనేది సామాజిక వర్గం. అది వెనుకబడిపోతే ఆర్టికల్ 16(4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి. ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వారిని షెడ్యూల్ కులాల తెగల వారుగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం రాజ్యాంగం పరిధిలోనిది. జనాభా లెక్కల ద్వారా వారి విద్యా, ఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాల పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి. •

# ఆ మూడు దేశాలు మధ్యవర్తిత్వం నెరపగలవు

## రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, సెప్టెంబరు 5:** దాదాపు రెండున్నరేళ్లుగా ఎడతెరిపిలేని దాడులతో ఉక్రెయిన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న రష్యా తాజాగా శాంతి చర్చల ప్రస్తావన తెచ్చింది. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో-కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే యుద్ధం మొదలైన తొలి వారంలోనే తుర్కియేలోని ఇస్తాంబుల్లో కుదిరిన ప్రాథమిక ఒప్పందాన్ని ఉక్రెయిన్ అమల్లోకి తేలేదని ఆయన విమర్శించారు. ఆ ఒప్పందం ఆధారంగానే భవిష్యత్తులో శాంతి చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. వ్లాదివొస్టోక్లో జరుగుతున్న ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. తాము ఉక్రెయిన్తో చర్చలకు సిద్ధంగానే ఉన్నమన్నారు. తాము ఎన్నడూ వాటిని తిరస్కరించలేదని గుర్తు చేశారు. అసంబద్ధ డిమాండ్ల ఆధారంగా వీటిని చేపట్టలేమని పుతిన్ చెప్పారు. 'ఇస్తాంబుల్లో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రతినిధి బృందం ఒప్పందంపై సంతకం చేసింది. అంటే ఆ షరతులపై ఉక్రెయిన్ సంతృప్తిగానే ఉన్నట్లే లెక్క. అమెరికా, ఐరోపాల ఒత్తిడి కారణంగానే ఇది అమలులోకి రాలేదు. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించాలని కొన్ని ఐరోపా దేశాలు కలగంటున్నాయి' అని పుతిన్ విమర్శించారు. మరోవైపు క్రెమ్లిన్ పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ శాంతి ప్రక్రియలో భారత్ కీలకమని పేర్కొన్నారు. ఆయన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరం వద్ద ఓ పత్రిక ప్రతినిధి



తో మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ-పుతిన్ మధ్య నిర్మాణాత్మక, స్నేహ పూర్వక సంబంధాలున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాని భాగస్వాములతో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఇక మోదీకి మాస్కో, కీవ్, వాషింగ్టన్తో సత్సంబంధాలు ఉన్నాయని, ఢిల్లీ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని శాంతికి బాటలు వేయవచ్చన్నారు. మరోవైపు ఈ యుద్ధంలో తమ వైఖరిని కూడా క్రెమ్లిన్ తేల్చిచెప్పింది. ఉక్రెయిన్లో తన లక్ష్యాలు సాధించేంత వరకు రష్యా సైనిక చర్యను కొనసాగిస్తుందని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా, ఐరోపా దేశాలకు దౌత్య పరిష్కారంలో ఆసక్తి లేదని విమర్శించారు. విదేశీ సైనిక నిపుణులు ఉక్రెయిన్లో చేపట్టిన యుద్ధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని ఆరోపించారు.

అమెరికా ఎన్నికలపై పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్ పోలిస్తే కమలాహారిస్ను అంచనా వేయడం తేలికని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ సంక్షోభంలో జరుగుతున్న మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవేవీ శాంతి చర్చలపై పెద్దగా ప్రభావం చూపించవని అభిప్రాయపడ్డారు.

### కొత్త నేరచట్టాల కింద తొలిశిక్ష..

# 48 రోజుల్లోనే ఇద్దరికి జీవితఖైదు



**పాట్నా, సెప్టెంబరు 5:** భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ ఏడాది జులై1 నుంచి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ (బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓహత్య కేసుకు సంబంధించి బీహార్లో ఇద్దరికి న్యాయస్థానం జీవితఖైదు విధించింది. ఘటన జరిగిన 48రోజుల్లోనే వారిని దోషులుగా తేల్చి శిక్షఖరారు చేయడం గమనార్హం. బీహార్లోని శరణ్ జిల్లాలో జులై 17న మూక హత్యలు జరిగాయి. ధనాడిహ్ గ్రామానికి చెందిన తారకేశ్వర్ సింగ్ కుటుంబంపై దుండగులు దాడి చేశారు. దాడిపై నిర్దేశిస్తున్న వారిని వివాదాస్పదంగా పొడిచారు. ఈ ఘటన నలో తారకేశ్వర్, ఆయన ఇద్దరు కుమారులు ప్రాణాలు కోల్పోగా భార్య తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే దాడికి పాల్పడిన సుధాన్షు కుమార్, అంకితను పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 14 రోజుల్లోనే వీరిపై ఛార్జిషీటు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన న్యాయ స్థానం వీరిద్దరిని దోషులుగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. గురువారం వీరికి జీవిత ఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ కొత్త నేర చట్టాల కింద దేశంలో తొలి శిక్ష ఇదేనని తెలిపారు.

# భారత్లో ఉండి రాజకీయ వ్యాఖ్యలు వద్దు!

## షేక్ హసీనాపై బంగ్లా సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం



**ఢాకా, సెప్టెంబరు 5:** భారత్లో కూర్చొన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరు దేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. రాజధాని నగరం ఢాకాలో తన అధికారిక నివాసంలో యూనస్ మీడియాతో మాట్లాడారు. 'హసీనాను తిరిగి స్వదేశానికి పంపాలని బంగ్లాదేశ్ అడిగేవరకు ఆమె భారత్లోనే ఉండిపోతే.. మౌనంగా ఉండాలి. ఆమె అక్కడ ఉండి మాట్లాడటం ఇబ్బందిగా మారుతుంది. ఆమె మౌనంగా ఉంటే.. మేం దానిని మర్చిపోతాం. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సూచనలు చేయడాన్ని ఎవరూ ఇష్టపడరు. దేశంలో దురాగతాల నుంచి ప్రజలకు న్యాయం అందించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయం జరగాలంటే తిరిగి ఆమెను వెనక్కి తీసుకురావాలి. లేదంటే బంగ్లాదేశ్ ప్రజలు శాంతించరు. ఆమె పాల్పడిన దురాగతాలను అందరి ముందు విచారించాల్సిందే' అని యూనస్ అన్నారు. అలాగే భారత్తో సంబంధాల గురించి మాట్లాడారు. తాము భారత్తో సత్సంబంధాలను కోరుకుంటున్నామన్నారు. అయితే, హసీనా నాయకత్వంతోనే బంగ్లాదేశ్లో స్థిరత్వం ఉంటుందనే ధోరణిని భారత్ విడనాడాలంటూ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు కేవలం అవి రాజకీయ ప్రేరేపితమైనవేనని యూనస్ ఈ సందర్భంగా అన్నారు. మైనారిటీ హిందువులు గల ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, అది కూలిపోవడంతో అవామీ లీగ్ (హసీనా పార్టీ) మద్దతుదారులుగా ఉన్నవారిపై కొన్నిచోట్ల దాడులు జరుగుతున్నాయని తెలిపారు. వీటిని మతపరమైన దాడులుగా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించారు.

భారత్లో ఆశ్రయం పొందుతోన్న హసీనా.. కొన్ని రోజుల క్రితం బంగ్లా పరిణామాలపై తొలిసారి స్పందించారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేశారు. 'ఇటీవల కాలంలో ఆందోళన పేరిట కొంతమంది విధ్వంసానికి దిగారు. హింసాత్మక దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ నెల 15న బంగబంధు భవన్ వద్ద మృతులకు నివాళులర్పించాలని దేశ ప్రజలకు పిలుపునిస్తున్నారు. అదేవిధంగా.. ఇటీవల హత్యలు, విధ్వంస చర్యలకు ప్పాలడిన వారిని గుర్తించి, తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నా' అని హసీనా పేర్కొన్నారు.

ఇదిలా ఉంటే.. షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్కు ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయతం తీసుకోవాల్సిన బాధ్యత భారత్పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# బిడ్డల మృతదేహాలతో 15 కి.మి నడిచిన తల్లిదండ్రులు

**ముంబయి, సెప్టెంబరు 5:** మహారాష్ట్రలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. సకాలంలో వైద్యం అందక ఒకేసారి ఇద్దరు బిడ్డల్ని కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులు బాధతో విలవిల్లాడారు. అది చాలదన్నట్లు ఆసుపత్రి నుంచి వారి మృతదేహాలను ఇంటికి తీసుకెళ్లడానికి కనీస సౌకర్యం లేకపోవడం మరింత వేదనకు గురిచేసింది. కిలోమీటర్ల మేర భుజాలపై బిడ్డల మృతదేహాలను మోసుకెళుతున్న దృశ్యాలు ప్రతి ఒక్కరిని కలవరానికి గురిచేశాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలిలోని అహేరి తాలుకాకు చెందిన ఓ జంట తమ బిడ్డల మృతదేహాలన మోసుకెళుతున్న వీడియోను కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ ఎక్స్వేదికగా షేర్ చేశారు. 10యేళ్ల కూడా లేని ఇద్దరు అన్నదమ్ములు జ్వరం బారిన పడ్డారు. కానీ వారికి సకాలంలో చికిత్స అందలేదు. దాంతో ఆరోగ్యం క్షీణించింది. తర్వాత ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. చివరకు వారి మృతదేహాలను తరలించడానికి అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. చనిపోయిన పిల్లల్ని మోసుకుంటూ ఇంటికి చేరుకోవడానికి ఆ తల్లిదండ్రులు బురదనేలలో 15 కిలోమీటర్లు నడవాల్సి వచ్చింది. ఈ ఘటనతో గడ్చిరోలిలోని ఆరోగ్యవ్యవస్థ దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది అంటూ సంకీర్ణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రమంతా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందంటూ బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపి నేత ధర్మారావ్ బాబా ఆత్రమ్ ప్రకటనలు చేస్తు



న్నారని, కానీ వారు క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే వాస్తవాలు వెల్లడవుతాయని మండిపడ్డారు. అయితే ఆ తల్లిదండ్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే విదర్భ ప్రాంతంలో ఈ వారంలో ఇలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో ఒక గర్భిణి ఇంటివద్ద మృతశిశువుకు జన్మనిచ్చింది. తర్వాత నొప్పులు తాళలేక ఆ తల్లి కూడా ప్రాణాలు వదిలింది. ఈ వరుస ఘటనలతో మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆ చిన్నారుల వయసు ఆరు, మూడు సంవత్సరాలని జమిల్గట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు. తీసుకొచ్చే దారిలోనే వారు మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం చేయాలని చెప్పినప్పటికీ వినకుండా ఆ మృతదేహాలను తీసుకుని వెళ్లిపోయారని చెప్పారు. తర్వాత వారిని వెనక్కి రప్పించి పోస్టుమార్టం నిర్వహించినట్లు వెల్లడించారు.



# సీఎం కేజ్రీవాల్ బెయిల్ పిటీషన్పై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరింత కాలం జైల్లో ఉండనున్నారు. ఆయన బెయిల్ పిటిషన్తో పాటె తన అరెస్టును సవాల్ చేస్తు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పు రిజర్వ్ చేసింది. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు ఇంకా లభించలేదు. ఈ వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం సెప్టెంబర్ 10న తీర్పు వెలువరించనున్నట్లు వెల్లడించింది. సీఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్పై గురువారం సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్తో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారించంది. అనం తరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్తోపాటు తనను అరెస్టు చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం కోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీం కోర్టు తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాది మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్టు చేసింది. ఈ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీం కోర్టు సీఎం కేజ్రీవాల్కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్టు చేయడంతో కేజ్రీవాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# నా కుమారుడే 'సీక్రెట్ వెపన్': ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబర్ 5:** మరికొద్ది నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు కమలాహారిస్, డొనాల్డ్ ట్రంప్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో జనరేషన్ జీ ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. దీంతో 41 మిలియన్ల మంది యువ ఓటర్లపై అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించారు. సోషల్ ఇన్ఫ్లుయెన్సర్లతో వీరిని ఆకట్టుకునేందుకు కమలాహారిస్ ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనరేషన్ జీను ఆకట్టుకునేందుకు తన వద్ద ఓ సీక్రెట్ వెపన్ ఉందన్నాఉ. మరి ఆయన చెప్పిన సీక్రెట్ వెపన్ ఎవరంటే స్వయానా ఆయన కుమారుడు బారన్ ట్రంప్! ఈ ఎన్నికల్లో తన 17 ఏళ్ల కుమా రుడే



తనకు ట్రంప్ కార్డ్ అని అంటున్నారీ మాజీ అధ్యక్షుడు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సీక్రెట్ వెపన్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బారన్ ఓ మంచి కుర్రాడు. నా దృష్టిలో అతడు ఎప్పటికీ చిన్న పిల్లాడే. నా కుమారుడు ఓ మంచి అథ్లెట్. చాలా తెలివైన వ్యక్తి. ప్రజల దృష్టిని ఆకర్షించాడు. యువతను ఆకట్టుకోవడం ఎలాగో అతడికి బాగా తెలుసు. జనరేషన్ జీ ఓటర్ల విషయంలో మేం విజయం సాధించినట్లే అని ట్రంప్ చెప్పారు. ట్రంప్, మెలానియాల కుమారుడైన బారన్ కొంతకాలంగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్నాడు. ఆ మధ్య ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఇదిలా ఉండగా తాజాగా వెలువడుతున్న సర్వేల్లో ట్రంప్, హారిస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. అయితే యువ ఓటర్లలో మాత్రం హారిస్ కంటే మాజీ అధ్యక్షుడు నాలుగు పాయింట్లు ముందంజలో ఉన్నారు. అటు ప్రచారంలోనూ ట్రంప్ ఈ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

# ఐసి 814 హైజాక్ వెనుక పాక్ ఐఎస్ఐ హస్తం

## మాజీ దౌత్యవేత్త వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఇండియన్ ఎయిర్లైన్స్కు చెందిన ఐసి 814 హైజాక్ వెనుకాల పూర్తిగా పాకిస్తాన్ హస్తం ఉందని మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారథి పేర్కొన్నారు. తాజాగా ఈ విమానం హైజాక్పై నెట్ఫ్లిక్స్లో వెబ్సిరీస్ విడుదలైంది. దీనిలో చూపించిన పలు అంశాలపై వివాదం చెలరేగిన నేపథ్యంలో గోపాలస్వామి స్పందన ప్రాధాన్యం సంతరించుకొంది. ఐసి 814 హైజాక్ సమయంలోఆయన పాకిస్తాన్లో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తాజాగా ఇండియాటుడే పత్రికతో మాట్లాడుతూ నాడు పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఎలా స్పందించిందనే విషయాన్ని పార్థసారథి వెల్లడించారు. అది పూర్తిగా పాకిస్తాన్ పనే. దానిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఆ దేశస్థులే. వారు విడుదల చేయించుకొన్నవారు అక్కడి పాకిస్థానీలనే. ఈ మొత్తం వ్యవహారంలో



పాకిస్థాన్ ద్వంద్వ వైఖరి అవలంభించినందని పార్థసారథి అభిప్రాయపడ్డారు. మొదట తాము ఖచ్చితంగా వ్యవహరిస్తామని పాక్ తెలిపిందని, కానీ ఆ తర్వాత మాట తప్పిందని పేర్కొన్నారు. హైజాక్ జరిగిన కొన్నాళ్ల తర్వాత నేను మా అధికారిని కాందహార్ పంపించాలని భావించాను. కానీ, పాక్ అప్పటికే అన్ని రకాల గేమ్స్ మొదలుపెట్టింది. వాస్తవానికి విమానం లాహోర్ వైపు వస్తుంటే అది ల్యాండ్ అయిందని తెలిసి అక్కడికి వెళ్లేందుకు నేను సిద్ధమయ్యాను.

నాకు హెలిక్టాప్ కూడా కేటాయించారు. అందులో నేను బయల్దేరి సగం దూరం అ య్యాక అప్పటికే విమానం టేకాఫ్ అయినట్లు తెలిపారు. హైజాకర్లతో ఐఎస్ఐకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ వ్యవహారం మొత్తంలో వారితో ఆసంస్థ అంట కాగింది అని పేర్కొన్నారు. ఈ వెబ్సిరీస్లో ఐసి814 హైజాక్ వ్యవహారంలో పాక్ నిఘా సంస్థకు క్లీన్చిట్ ఇచ్చారన్న విమర్శలు తీవ్రస్థాయిలో వచ్చాయి. అంతే కాదు ఈ మొత్తం వ్యవహారాన్ని అఫ్గానిస్తాన్, అల్ఖైదా మెడకు చుట్టేయత్నం జరిగిందన్న వాదన ఉంది.

# రాజస్థాన్లో మరో విద్యార్థి ఆత్మహత్య

## 13కు పెరిగిన కోటా ఆత్మహత్యలు





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాజస్థాన్లోని కోటలో విద్యార్థుల ఆత్మహత్యలపరంపర కొనసాగుతూనే ఉంది. తాజాగా 21 ఏళ్ల వైద్య ప్రవేశపరీక్షల కోసం వచ్చిన అభ్యర్థి తన అద్దెకున్న గదిలోనే బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కోటాలో ఈ తరహా కేసులు వరుసగా 13వ సంఘటన అని పోలీసులే చెపుతున్నారు. ఉత్తరప్రదేశ్ నివాసి అయిన ఈ విద్యార్థి మధురలోని బరసానా ప్రాంతానికి చెందినవాడు. పేరు పరశురామ్మని వారం రోజుల క్రితమే నీట్పరీక్షలో ప్రవేశంకోసం శిక్షణ పొందేందుకు రాజస్థాన్ వచ్చినట్లు తేలింది. అద్దెగది యజమాని అనూప్కుమార్ పోలీసులను రాత్రి 11.30 గంటలప్రాంతంలో అలర్ట్చేసాడని, పరశురామ్ కొన్ని గంటలనుంచి కనిపించడంలేదని తెలిపినట్లు ఎస్ఐ గోపాల్లాల్ బైర్వా తెలిపారు. ఈ విద్యార్థిని సాయంత్రంవేళ బట్టలు ఆరవేసుకుంటుండగా చూసానని తలుపుల వద్ద ఎలాంటి స్పందన లేకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తేలింది. పోలీసులు రంగప్రవేశం చేసి బాడీని స్వాధీనం చేసుకున్నారు. ఆధారాలకోసం ఎఫ్ఎస్ఎల్కు పంపించారు. ఎంబిఎస్ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని ఉంచారు. యుపినుంచి ఆతడి కుటుంబసభ్యులు వచ్చినవెంటనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహం అప్పగిస్తామన్నారు. ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆతని ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాజస్థాన్లోని కోటలో కోచింగ్ కేంద్రాలకు హబ్గా మారింది. పోటీపరీక్షలు జెఇఇ, నీట్ వంటి ప్రవేశపరీక్షలకు కూడా ఇక్కడ శిక్షణ ఇస్తుంటారు. ఇప్పటివరకూ ఈ ఏడాదిలోనే 12 మంది ఆత్మహత్యలుచేసుకోగా ఈసంఘటనతో 13కు పెరిగింది. విద్యార్థుల మానసిక స్థితిపైనే తల్లితండ్రులుసైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒత్తిడిని తగ్గించి ఆత్మహత్యలను కట్టడిచేసేందుకు పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం సానుకూల చర్యలు తీసుకుంటున్నా ఆత్మ హత్యలు ఎక్కడా తగ్గడంలేదు.

# విరాట్ కోహ్లీని అధిగమించిన బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ట్యాక్స్ పేమెంట్లో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ఖాన్ అధిగమించారు. 2023,24 ఆర్థిక సంవత్సరానికి గాను విరాట్ కోహ్లీ రూ.66 కోట్లు ట్యాక్స్ కడితే షారుక్ ఏకంగా రూ.92 కోట్లు ట్యాక్స్ కట్టినట్లు ఫార్చ్యూన్ ఇండియా తెలిపింది. విజయ్ రూ.80 కోట్లు, సల్మాన్ ఖాన్ రూ.75 కోట్లు చెల్లించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. భారతీయ సెలబ్రిటీలందరిలో రూ.92 కోట్లతో షారుఖ్ అత్యధికంగా పన్ను చెల్లించినట్లు నివేదిక పేర్కొంది. ఆ తర్వాత స్థానంలో కోలీవుడ్ స్టార్



హీరో విజయ్, సల్మాన్ ఖాన్ బాలీవుడ్ బిగ్బి అమితాబ్ బచ్చన్ చెల్లించారు.


వారి తర్వాత రూ.66 కోట్లతో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అయిదో స్థానంలో ఉన్నారు. ఆరులో అజయ్దేవ్గణ్, రూ. 38కోట్ల పన్ను చెల్లించి ఎంఎస్ ధోనీ ఏడో స్థానంలో ఉన్నారు.

రణ్బీర్ కపూర్రూ.36 కోట్లు చెల్లించి ఎనిమిదో స్థానంలో ఉండగా హృతిక్రోషన్, సచిన్ టెండూల్కర్లు రూ. 28 కోట్లతో తర్వాత స్థానంలో నిలిచారు.

కపిల్ శర్మ రూ.26 కోట్లు, సౌరవ్ గంగూలీ రూ.23 కోట్లు, షాహిద్ కపూర్ రూ.14 కోట్లు, మోహన్లాల్ రూ.14 కోట్లు, అల్లు అర్జున్ రూ.14 కోట్లు, హార్దిక్ పాండ్యా రూ.13 కోట్లు, కియారా అద్వానీ రూ.12 కోట్లు, కత్రినా కైఫ్ రూ.11 కోట్లు, పంకజ్ త్రిపాఠిరూ.11 కోట్లు, అమిర్ ఖాన్ రూ.10 కోట్లు, రిషబ్ పంత్ రూ.10 కోట్లు చెల్లించారు.

# అంబులెన్స్లో రోగి భార్యపై లైంగిక దాడికి యత్నం!

**లక్నో, సెప్టెంబర్5 :** అంబులెన్స్ డ్రైవర్ ఓ పేషెంట్ భార్యను లైంగికంగా వేధించి.. ఆమె భర్త మరణానికి కారణమైన ఘటన యూపీలోని ఘాజీపూర్లో చోటు చేసుకొంది. అంబులెన్స్ డ్రైవరే పేషెంట్ భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించి, ఆమె భర్తకు పెట్టిన ఆక్సిజన్ను తొలగించిన ఘటన ఉత్తరప్రదేశ్లోని ఘాజిపుర్లో చోటు చేసుకొంది. ఈఘటనలో పేషెంట్ ప్రాణాలు కోల్పోయాడు. సిద్ధార్థ్ నగర్ జిల్లాలకు చెందిన ఓ మహిళ ఆగస్టు 28న ఘాజిపుర్ ఆరావళి మార్గ్లో ఉన్న సిద్ధార్థ్ నగర్ జిల్లాకు చెందిన ఓ మహిళ ఆగస్టు28న ఘాజిపుర్లోని ఆరావళి మార్గ్లో ఉన్న ఒక ఆసుపత్రిలో భర్తను చేర్పించింది. అక్కడ ఖర్చు తట్టుకోలేక తన భర్తను ఇంటికి తీసుకెళతానని వైద్యులను అభ్యర్థించింది. దీంతో వారు ఆమెకు అంబులెన్స్ డ్రైవర్ నెంబర్ ఇచ్చారు. సదరు మహిళ అంబులెన్స్లో తన భర్తను,సోదరుడిని తీసుకుని సిద్ధార్థనగర్లోని ఇంటికి బయల్దేరింది. ప్రయాణం ప్రారంభించే ముందు ఆ డ్రైవర్ ఆమెను



తనతోపాటు ముందు సీట్లో కూర్చోవాలని అలా అయితే రాత్రివేళ పోలీసులు మధ్యలో ఆపారని చెప్పాడు. దీంతో ఆమె అలానే చేసింది. మార్గమధ్యంలో డ్రైవర్, అతడి సహాయకుడు ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలు పెట్టారు. దీనికి సదరు మహిళ అభ్యంతరం తెలిపింది. మరోవైపు వీరి ప్రవర్తనను గమనించిన భర్త,సోదరుడు కేకలు వేయడం మొదలు పెట్టారు. దీంతో చవానీ పోలీస్స్టేషన్ రోడ్డులో వారు అంబులెన్స్ను ఆపి ఆమె భర్తను రోడ్డు పక్కనే దించేసి. ఆక్సిజన్ తొలగించి వెళ్లిపోయారు. సదురు మహిళ వద్ద 10వేల నగదు, కొన్ని ఆభరణాలు లాక్కొని వెళ్లిపోయారు. దీంతో ఆమె సోదరుడు 112, 108 నెంబర్లకు ఫోన్ చేసి పరిస్థితి చెప్పడంతో తక్షణమే పోలీసులు స్పందించి అక్కడికి చేరుకున్నాడు. ఆమె భర్తను మరో ఆసుపత్రికి తరలించారు. కానీ, అక్కడ అతడి పరిస్థితి విషమించడంతో గోరఖ్పుర్ మెడికల్ కాలేజీకి తరలించారు. కానీ మార్గమధ్యలోనే అతడు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఏడీసీపీ జితేంద్ర దూబే మాట్లాడుతూ తాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టమని వెల్లడించారు.

# గాయాలతో ఏడుస్తూ.. హత్యకు గురయ్యే ముందు రేణాకాస్వామి ఫొటోలు వైరల్

**బెంగళూరు, సెప్టెంబరు 5:** కర్ణాటకలో సంచలనం సృష్టించిన సినీ నటుడు దర్శన్ తూగుదీప అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో కీలకమైన ఫొటోలు వైరల్గా మారాయి. హత్యకు గురికావడానికి ముందు దాడి జరిగిన సమయంలో వాటిని చిత్రీకరించినట్లు తెలుస్తోంది. అప్పటికే దర్శన్, అతడి అను చరులు అతడిని ఓ లారీ ఎదుట కూర్చోబెట్టి తీవ్రంగా కొట్టినట్లు అర్థమవుతోంది. రేణుకాస్వామి ఒంటిపై చొక్కా లేకుండా ఏడుస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఫొటోలో అతడు పడిపోయి ఉండగా అతడి చేతిపై తీవ్రమైన కోత గాయం ఉన్నట్లు కనిపిస్తోంది. కొన్ని పత్రికలకు ఈ ఫొటోలు అందడంతో అవి ఇంటర్నెట్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫొటోలను అధికారులు ఛార్జిషీట్లో ప్రస్తావించారు. నిందితుల్లో ఒకరి సెల్ఫోన్ నుంచి ఈ చిత్రాలను దర్యాప్తు బృందం వెలికితీసినట్లు సమాచారం. వాస్తవానికి ప్రధాని నిందితుడికి వీటిని పంపడానికి కిరాయి గ్యాంగ్లోని వారే చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఫొటోలు తీసిన మర్నాడు రేణుకాస్వామి మృతదేహాన్ని సుమనహళి వద్ద వరదనీటి కాలువ సమీపంలో గుర్తించారు. అతడి అవయవాలకు కరెంట్ షాక్ ఇచ్చి చంపినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడయింది. దాదాపు 231



సాక్ష్యాలతో బెంగళూరు పోలీసులు న్యాయస్థానంలో 3,991 పుటల అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. ఫోరెన్సిక్ప్రయోగశాల నివేదికతో పాటు డిఎన్ఎ, మరణోత్తర పరీక్షల నివేదిక, స్థల మహాజరు, నిపుణుల సహాయంతో మొబైల్ డేటా, బెంగళూరు, హైదరాబాద్లోని ఫోరెన్సిక్ ప్రయోగశాలల నివేదిక, డిజిటల్ సాక్ష్యాలు అన్నింటితో సమగ్రంగా అభియోగ పత్రాన్ని సిద్ధం చేశారు. ఇక తామే హత్య చేశామని మొదట పోలీసులకు లొంగిపోయిన నిఖిల్ నాయక, కేశవమూర్తి, కార్తిక్లకు ఈ హత్యతో ఎటువంటి సంబంధంలేదని విచారణలో గుర్తించి వారిని పోలీసులు ముందే విడుదల చేశారు. ఇక ఇప్పటికే అదుపులోకి తీసుకున్న 17 మందిలో కొందరు నిందితుల దుస్తులపై రేణుకాస్వామి రక్తపు మరకలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇక హత్య సమయంలో దర్శన్ వాడిన దుస్తులు, బూట్లు, డబ్బు మొత్తం రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# విపత్కర సమయంలో యువకునిలా శ్రమిస్తున్న చంద్రబాబు : త్రిదండి చినజీయర్ స్వామి



కృష్ణవేణికి సారె వదులుతున్న జీయర్‌స్వామి

**విజయవాడ.సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్కర సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వయస్సును లెక్కించకుండా ఓ యువకుడిలా కష్టపడుతూ ప్రజలకు అండగా నిలుస్తారని త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి పేర్కొన్నారు. విజయవాడను పూర్వ స్థితికి తెచ్చేందుకు శ్రమిస్తున్నారన్నారు. విశాఖలో గతంలో హుద్‌హుద్ తుఫాను వచ్చినపుడు అక్కడే ఉండి విశాఖకు పూర్వ స్థితిని తీసుకొచ్చారని తెలిపారు. అదే విధంగా విజయవాడను యథాస్థితికి తీసుకురావాలని ఆకాంక్షించారు. 3,4 రోజులుగా ఆయన అర్థరాత్రి కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఓపికగా పర్యటిస్తూ సేవా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వాటిని నిర్విఘ్నంగా కొనసాగించేందుకు ఆయనకు భగవంతుడు ఆరోగ్యాన్ని,శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కృష్ణానదీ ప్రవాహానికి అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించి భద్రాచలం తరహాలో గట్లనుపటిష్టం చేయాలని చినజీయర్‌స్వామి సూచించారు. ఉగ్రరూపం విడనాడాలని ఆకాంక్షిస్తూ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో ఆయన బుధవారం అహోబిల జీయర్‌స్వామితో కలిసి కృష్ణమ్మకు చీర,సారె సమర్పించారు.

# అంతరిక్ష కేంద్రంలో ఘనంగా టీచర్స్‌డే వేడుకలు




అంతరిక్ష కేంద్రంలో గురుపూజోత్సవంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధికారులు, టీచర్లు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి శాస్త్రవేత్తలు పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తమిళనాడు సైన్స్ అండ్ టెక్నాలజి సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఐకె లెనిన్ తమిళ్ కోవన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో స్పేస్ సెంట్రల్ స్కూలు ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ ఉపాధ్యాయ, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం స్పేస్ సెంట్రల్ స్కూలు, జడ్పీ హైస్కూలు టీచర్లు, విద్యార్థులు, షార్ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి పార్థసారథి

### అంటురోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

**విజయవాడ(కృష్ణలంక),సెప్టెంబరు 5,ప్రభాతవార్త** వరద భాధితులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని,పునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వృద్ధులు,గర్భిణీ స్త్రీలకు మూడు పూటల ఆహారం,అవసరమైన మందులను అందిస్తు న్నామని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. గురువారం ఆయన కృష్ణలంక లోని 21,22 డివిజన్‌లలో విస్తృతంగా పర్యటించారు. భాధితులకు అందుతున్న సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల్లో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాల ద్వారా 67 రకల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఒక డాక్టర్,2 సూపర్‌వైజర్,ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారన్నారు.శిబిరంలో అందుతున్న సేవల పట్ల అక్కడ ఉన్న భాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. 21వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల గురించి అధి కారులకు పలు సూచనలు చేశారు. వరదలకు మరణించిన భాధితుల కుటుంబాలకు పరామర్శ వరదలకు మరణించిన కృష్ణలంక, భ్రమరాంబ పురానికి చెందిన పి.చంద్రశేఖర్ బుడమేరు వాగులో కొట్టుకుపోయి చనిపోగా అతని కుటుంబ సభ్యులను ఆయన పరా మర్శించారు. రణధీవెనగర్ కట్ట వద్ద వరద భాధితులకు ఆహారం మంచి నీరు,పాలను పంపిణీ చేశారు. మంత్రి వెంట చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంటా మురళి పాల్గొన్నారు.

# ముంబై నటి జెత్వానీ కేసులో కీలక పరిణామం

### సేకరించిన ఆధారాలను భద్రపర్చాలంటూ హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త** ముంబయి నటి కాదంబరి జత్వానీ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గతంలో సేకరించిన ఆధారాలను వచ్చే విచారణ వరకు భద్రపర్చాలంటూ పోలీసులకు కీలక ఆదేశాలిచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో కలకలం రేపిన ముంబాయి నటి కాదంబరి జత్వానీ కేసులో వైసిపి నేత విద్యాసాగర్‌పై కాదంబరి చేస్తున్న ఆరోపణలు,దానిపై మీడియాలో జరుగుతున్న చర్చలను అడ్డుకోవాలని కోరుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో దాఖలైన పిటీషన్‌పై విచారణ జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఈ కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.ఈ కేసులో కాదంబరి చేస్తున్న ఆరోపణలపై మీడియాలో జరుగుతున్న చర్చలను అడ్డుకునేందుకు మాత్రం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఏ విధమైన ఆదేశాలివ్వలేదని సమాచారం.వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ తనపై ఇబ్రహీంపట్నం పిఎస్‌లో తప్పుడు కేసు పెట్టి వేధించారంటూ కాదంబరి జత్వానీ చేసిన ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం సిఐడి విచారణకు రంగం సిద్దం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం పిఎస్‌లో పెట్టిన కేసు సరైనదా కాదా తేల్చేందుకు విజయవాడ పోలీసు కమీషనర్ ఒక టీంను ఏర్పాటు చేశారు. దీంతో ఇబ్రహీంపట్నం పిఎస్‌లో దాఖలైన కేసులో నిజానిజాలు నిర్ధారింపఎందుకు ఏసిపి స్రవంతీరాయ్ బృందం విచారణ జరుపుతోంది. ఈ క్రమంలో దీనికి సమాంతరంగా మరో విచారణకు ప్రభుత్వం ఆదేశించకుండా అడ్డుకోవాలని విద్యాసాగర్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలియవచ్చింది.దీనిపై విచారణ జరిపిన హైకోర్టు తొలుత కాదంబరీ జత్వానీ కేసులో గతంలో సేకరించిన ఆధారాలను వచ్చే విచారణ వరకూ భద్రపర్చాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబరు 11న జరిగే తదుపరి విచారణలో వీటి ఆధారంగా మరో దర్యాప్తు అవసరమా లేదా అనేది హైకోర్టు తేలుస్తుంది.ఒక వేళ హైకోర్టు ఇబ్రహీంపట్నం పిఎస్‌లో ఉన్న కేసు విచారణకు సమాంతరంగా మరో విచారణ ప్రభుత్వం చేసుకోవచ్చని నిర్ణయిస్తే ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించే అవకాశాలున్నాయని పలువురు సీనియర్ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.

# కొండచరియలు పడకుండా రిటైనింగ్ వాల్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 5, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి ఇంద్రకీలాద్రిపై వున్న ఘాట్‌రోడ్డుపై ఇటీవల వానల వల్ల కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ పాండురంగారావుతో కలిసి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్‌రోడ్డుపై కొండచరియలు విరిగిపడినా ఇబ్బంది లేకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి త్వరలో ప్లాన్‌ను రూపొందిస్తామని కళాశాల డీన్ ఇఓకు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ, కళాశాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. విజయవాడ నగరంలో ముంచెత్తిన వరదల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు అందించే ఆహార పొట్లాల నాణ్యతను ఇఓ కెఎస్ రామారావు బుధవారం తనికీ చేశారు. నాణ్యతలో రాజీ పడకూడదంటూ ఆదేశాలిచ్చారు. దుర్గమ్మను గురువారం కేంద్ర రక్షణ వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) సంజీవ్ కుమార్ జిందాల్, మరియు వారి బృందం దర్శించుకున్నారు. వారికి దర్శనం చేసుకున్న అనంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

# బ్రహ్మోత్సవాల్లో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### - సమీక్షా సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్

**కాణిపాకం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతంకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కాణిపాకం దేవస్థానంలో ఈనెల 7 నుండి జరుగనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ఆలయ అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్‌లతో కలసి గురువారం స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాణిపాకం ఆలయంలో ఈనెల 7 నుండి 21 రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి పెద్దఎత్తున తరలివస్తారని తెలిపారు. ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వుండాలంటే అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో సక్రమంగా సేవలందించాలని సూచించారు. అలాగే దేవస్థానం అధికారులు, సిబ్బంది కూడా బాధ్యతతో పనిచేయాలని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతకు చేపట్టాల్సిన ఏర్పాట్లుపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ఈమేరకు బ్రహ్మోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ పనులను భుక్రవారం సాయంత్రం లోగా పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి సంభందింత ఫోన్ నెంబర్ల వివరాలను ఆలయ పరిసరాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఇదిలా వుండగా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు చేయడంతో పాటు పారిశుద్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీపీఓ లక్ష్మిని ఆదేశించారు. అలాగే అత్యవసర సమయాల్లో భక్తులకు వైద్యసేవలందించడానికి వైద్యులను రాత్రింబవళ్ళు అందుబాటులో వుంచాలని, ముఖ్యంగా రెండు 108 వాహనాలను అందుబాటులో వుంచాలన్నారు. ఆలయానికి వచ్చే రహదారులను శుక్రవారం సాయంత్రం లోగా మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు స్పందించి మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపకశాఖ ద్వారా ఆలయ సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ప్రధానంగా పారిశుద్యం, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, రెవెన్యూ,

పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ట్రాన్స్‌కో తదితర శాఖలు చేపట్టిన ఏర్పాట్లు గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ భక్తుల పట్ల సిబ్బంది ప్రవర్తన సక్రమంగా వుండాలని, భక్తులతో నిర్లక్ష్యంగా వుండకుండా బాధ్యతాయుతంగా మెలిగి దేవస్థానంకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



సమీక్షా సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్, పక్కన ఎస్పీ, ఆలయ ఈఓ గురుప్రసాద్‌లు.

# వరద బాధితుల సహాయార్థం భారీగా విరాళాలు అందజేస్తున్న దాతలు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడతో సహా వరదలతో నష్టపోయిన ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు,ఉమ్మడిగోదావరి జిల్లాల ప్రజలకు పలు స్వచ్ఛంధంగా అండగా నిలుస్తున్నారు.కొందరు విరాళాలను అందిస్తుంటే మరి కొందరు నేరుగా బాధితుల వద్దఉ వెళ్ళి వారి ఆహారం,మంచినీరు.పాలు,బట్టలు అందజేస్తు న్నారు. ప్రతి ఒక్కరు వితరణ మూర్తులే,ప్రతి గుండె ఆకలితో,ఇబ్బందుల్లో ఉన్న వారి పట్ల జాలి అల్లాడుతుందే!,అంతా బాధితులకు అండగా నిలుస్తున్నారు.వరద భాధితులకు భారత్ బయోటెక్ రూ.కోటి విరాళం, ఐఎంఎ రూ.25 లక్షలు,ఫౌల్ట్రీ ఫెడరేషన్ రూ.25 లక్షలు,వరదలతో అతలాకుతలమైె విజయవాడ నగరం లోని భాధితులను ఆదుకోడానికి భారత్ బయోటెక్ రూ.కోటి విరాళాన్ని ప్రకటించింది. ఆ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ఖాతాకు జమ చేసినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల,ఎండీ సుచిత్ర ఎల్ల బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. త్వరలోనే ఈ విపత్కర పరిస్థితులు తొలగిపోయి సాధారణ స్థితికి రావాలని కోరుకుటుంబున్నట్లు పేర్కొన్నారు.వరద భాధితులను ఆదుకోవడానికి తమ వంతుగా ఒక రోజు మూల వేతనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఏపీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కార్మిక పరిషత్ ప్రకటించింది.వరదల్లో చిక్కుకున్న ప్రజల సహాయార్థం రూ.25 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.జయచంద్రనాయుడు సిఎం చంద్రబాబుకు సంబంధిత చెక్కును అందచేశారు. ముఖ్యమంత్రి సూచన మేరకు రోగాలు ప్రబలకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడానికి ఐఎంఎ సిద్దంగా ఉందన్నారు.ఏపీ ఫౌల్ట్రీ ఫారమ్ రైతులు వరద భాధితుల సహాయార్థం రూ.25 లక్షలు విరాళమిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.సుబ్బారావు సిఎం చంద్రబాబుకు సంబంధిత చెక్కును అందచేశారు. ఎల్‌వీఆర్ అండ్ సన్స్,రీడింగ్ రూం క్లబ్ వారు రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఆ క్లబ్ గౌరవాధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్,అధ్యక్షులు మైనేజి బ్రహ్మేశ్వరరావు,ఉపాధ్యక్షుడు వణుకూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి యాగంటి దుర్గారావు, శ్రీనివాసరావు, యేల్చూరి వెంకటేశ్వర్లు సిఎం చంద్రబాబుకు సంబంధిత చెక్కుందచేశారు.వరద భాధితుల సహాయార్థం పయనీర్ సంస్థ రూ.25 లక్షల సాయాన్ని ప్రకటించింది. సిఎం చంద్రబాబుకు ఆ సంస్థ చైర్మన్ చుక్కపల్లి రమేష్,ఎండీ చుక్కపల్లి రాజేష్ సంబంధిత చెక్కును అందచేశారు.నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ,దాని అనుబంధ సంస్థ తరపున రూ.25 లక్షలు విరాళం ప్రకటించారు. ఆ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కార్యదర్శి జగర్లమూడి మురళీమోహన్,ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ,కోశాధికారి కృష్ణప్రసాద్ సంబంధిత చెక్కును సిఎం చంద్రబాబుకు అందచేశారు. సూక్ష్మ,చిన్న,మధ్య, తరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో విజయనగరం జిల్లా స్వయం సహాయక సంఘాల సమాఖ్య సభ్యులు వరద భాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు.

కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి కె.వెంకట సత్యవతి, పి.జనని,పి.సాయిప్రసాద్‌లు పాల్గొన్నారు. వరదలో చిక్కుకన్న భాధితులను ఆదుకోవడానికి గుంటూరు క్లబ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పాతూరి కిరణ్,కార్యదర్శి నల్లమోతు సాంబశివరావు రూ.10 లక్షల చెక్కును సిఎం చంద్రబాబుకు అందించారు.

# దులీప్ ట్రోఫీ తొలి రోజు బౌలర్లదే హవా!

### - ఆశించిన స్థాయిలో సత్తా చాటని స్టార్ ఆటగాళ్లు - దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్



దిలీప్ ట్రోఫీ మ్యాచ్‌ని వీక్షిస్తున్న మాంచోఫెర్రర్, అన్నే ఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న తదితరులు

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** దులీప్‌ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లోని తొలి మ్యాచ్‌లో తొలి రోజు బౌలర్లదే హవా నడిచింది. కొందరు స్టార్ ఆటగాళ్లు రెండంకెల స్కోర్ దాటలేకపోయారు. భారత జట్టు క్రీడాకారుడు అక్షర్ పటేల్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆల్ రౌండ్ ప్రతిభ చూపాడు. 86 పరుగులు చేయడమే కాకుండా 2 వికెట్లను తీసుకున్నారు. అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ ప్రధాన మైదనాంలో గురువారం దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇండియా డి, ఇండియా సి జట్ల మధ్య నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ మైదానం మొదట్లో బౌలర్లకు అనుకూలిస్తుందని తెలుసుకున్న ఇండియా సీ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇండియా సి బౌలర్ల ధాటికి ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 48.3 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా సి జట్టు బౌలర్లు విజయ్‌కుమార్ వైశాక్3, అన్షుల్ కాంబోజ్2, హిమాన్షు చౌహాన్2, మనవ్ సుతార్, హ్రితిక్ షోకీన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డి జట్టులో శ్రేయస్ అయ్యర్ 16 బంతుల్లో ఒక బౌండరీ సాధించి కేవలం 9 పరుగులు మాత్రమే వైఖాక్ భౌలింగ్‌లో వికెట్ క ఈపర్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు. దేవదత్ పడిక్కిల్ 0, రికీబుయిా 13 పరుగులు మాత్రమే చేశారు. 7వ నెంబర్ ఆటగాడిగా బరిలో దిగిన అక్షర్ పటేల్ మొదట్లో నెమ్మదిగా ఆడుతూ.. ఆ తర్వాత మెరుగు ఇన్నింగ్స్ ఆడాడు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని భౌండరీ, సిక్సర్‌గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది. 118 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 86 పరుగులు చేసిన అక్షర్, షోకీన్ భౌలింగ్‌లో అవుటయ్యాడు. అతనికి తోడుగా అర్షదీప్ సింగ్ 13 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్ 9వ వికెట్‌కు 84 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పడం విశేషం. ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఎదురీదుతోంది. ఆటముగిసే సమయానికి తమ తొలి ఇన్నింగ్స్ 33 ఓవర్లలో 4 వికెట్లు 91 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ 19 బంతులు ఎదుర్కొని భౌండరీతో కేవలం 5 పరుగులు చేశారు. ఐపిఎల్ స్టార్లు సాయిసుదర్శన్ 7, రజిత్ పటీదార్ 13, మరో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ జుయల్ 12 పరుగులు చేసి ఔట్ అయ్యారు. కాగా బాబా ఇంద్రజిత్ 15, అభిషేక్ పోరెల్ 32 క్రీజ్‌లో ఉన్నారు. ఇండియా డీ బౌలర్లలో హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు దులీప్ ట్రోఫీలో పాల్గొంటున్నారని తెలుసుకున్న క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్‌కు తరలివచ్చారు. క్రికెట్ అభిమానులతో స్టేడియం కిక్కిరిసి పోయింది. మ్యాచ్ ఆద్యంతం ఈలలు, కేకలతో హోరెత్తింది. ఏసిఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మ్యాంచోఫెర్రర్, ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తదితరులు పర్యవేక్షించారు.

# మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనుచరులు అక్రమంగా 50 కోట్ల ఐరన్ ఓర్ తరలించారు

### - జిల్లా ఐరన్ ఓర్ అసోసియేషన్ ప్రతినిధులు ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** కర్ణాటక సరిహద్దుల్లో అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ నియోజకవర్గం డీ హీరేహాల్ మండలంలో ఐరన్ ఓర్ అక్రమ రవాణా, క్రహసర్స్ నిర్వహణపై ఆరోపణలు బలంగా ఉన్నాయి. తాజాగా ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకోవడంతో చర్చ నీయాంశంగా మారింది. గత ప్రభుత్వంలో కాపు రామచంద్రారెడ్డి అండదండలతో కొందరు నేతలు ఐరన్ అక్రమంగా తరలించారని అప్పట్లో బలంగా ఆరోపణలు వచ్చాయి అప్పట్లో కాపు రామచంద్రారెడ్డిపై టిడిపి నేత కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ఆరోపణ సంబంధించిన విషయం తెలిసిందే, ప్రస్తుతం టిడిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఐరన్ అక్రమ రవాణా విషయం చర్చకు దారితీసింది. ఇటీవల డి హీరేహాల్ మండలంలో ఉన్న ఐరన్ ఓర్ నిలువలను అక్రమంగా తరలిస్తున్నారని, కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుందని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. ఐరన్ ఓర్ ఇలాగే అక్రమంగా తరలిస్తే పాలక ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందని, వెంటనే అరికట్టాలని తాజాగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆయన మద్దతు దారులు చేసిన ఫిరార్యదులు చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం ఐరన్ అక్రమ రవాణా చేసేది ఏ పార్టీ వారు, వారు ఎవరన్నది తెలియాల్సి ఉంది. పలానా వారి పేర్లు ప్రస్తావించకుండా కాపు రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలపై అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు, పలువురు క్రషర్స్ యజమానులు అనంతపురంలో గురువారం హోటల్‌లో విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాపు రామచంద్రారెడ్డి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డాడని, ప్రస్తుతం విచారణ చేస్తే అన్ని బహిర్గతం అవుతాయని కొత్త కథ అల్లుతున్నాడని వారి ఆరోపించారు.

రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తమపై దౌర్జన్యం చేసి సుమారు 50 కోట్ల రూపాయల విలువైన మెటీరియల్ తరలించారని అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు శ్రీమన్నారాయణ, వర ప్రసాద్, నమన్, సాయి బాలాజీ, మల్లికార్జున, విజయ్‌కుమార్ విమర్శించారు.

# అస్వస్థతతోనే వరద పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, సెప్టెంబరు5,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ ఫీవర్‌కు గురయ్యారు. ఆయన తీవ్ర జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నారు.ఈ విషయాన్ని ఆయన కార్యాలయం ప్రకటించింది. తొలుత ఆయన గురువారం నాటి సమీక్షా కార్యక్రమాలను వాయిదా వేసుకోవాలని భావించినా అస్వస్థతతోనే తన నివాసంలో అధికారులతో వరదలు అనంతర పరిస్థితులు, పంచాయతీల పరిధిలో సేవలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలన్నారు.సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ,దోమల బెడత తీవ్రత ఉన్నందున పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు.స్వచ్ఛమైన మంచినీటిని వారికి సరఫరా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటూ నిరంతర పర్య వేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో సిబ్బంది విధిగా ఇంటింటికి వెళ్ళి పరిస్థితులు సమీక్షించాలన్నారు.వరద ప్రభా వితులకు నేరుగా సాయం అందించాలన్నారు. ప్రజా రోగ్యానికి భంగం కలుగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం మనకు ముఖ్యమన్నారు.ప్రభుత్వం వరద బాధితులకు అందించే నిత్యావసర వస్తువులు కచ్చితంగా అందే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆయన ఆరా తీసారు.సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్న అందరికి ఆయన అభినందనలు తెలిపారు. ఏపీ మంత్రివర్గంలో జనసేన నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్‌లను పవన్ కల్యాణ్ అభినందించారు.వరద ముంపు ప్రాంతాల్లోకి వెళ్ళి సహాయక చర్యలను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# పాత ఆర్‌ఆర్‌పేటలో ఎంఆర్‌పిఎస్ భోజన వితరణ

**విజయవాడ, సెప్టెంబర్ 5, ప్రభాత'వార్త' :** వరదముంపుతో ఇబ్బందులు పడుతున్న ఆర్‌ఆర్‌పేట వాసులకు ఎంఆర్‌పిఎస్ భోజన వితరణ గురువారం చేసింది. ఏలూరు జిల్లా కురుల్లగూడెం మాదిగల సహకారంతో భోజనం తయారుచేసి విజయవాడ ఆర్‌ఆర్‌పేట లోపంపిణీ చేశారు. భోజనంతోపాటు బ్రెడ్, బిస్కెట్లు, వాటర్‌బాటిల్స్‌ను కూడా వరద బాధితులకు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషామాదిగ, ఆయన బృందం పంపినీ చేశారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగల శేఖర్‌మాదిగ, సీనియర్ నేత కొత్తపల్లి చంద్రమౌళి మాదిగ, కాటూరి జోగేశ్వరరావు మాదిగ, ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడు కండెల్లి సీతారామారాజు మాదిగ యువతో కలిసి ఆర్‌ఆర్‌పేటలో పంపిణీ చేశారు. ప్రకాష్‌నగర్‌లో వరదముంపు బారినపడి ఇబ్బందిపడుతున్న ఎంఆర్‌పిఎస్ నేత నూకపోగు యేసుమాదిగ, సురవరపు రాంబాబు మాదిగ ఉన్నారు.

# గుంటూరులో దొంగల పట్టివేత 30 కేజీలు వెండి స్వాధీనం, కారు సీజ్



**చంద్రగిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** సినీఫక్కీలో దొంగలను పట్టుకున్న పోలీసులు సర్వత్రా ఔరా అనిపించుకుంటున్నారు. చంద్రగిరి సిఐగా బాధ్యతలు చేపట్టిన సుబ్బరామిరెడ్డి గురువారం తన చురుకైన పనితీరుతో వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో సక్సెస్ అయ్యారు. లభించిన సమాచారం మేరకు.. గుంటూరు జిల్లా, పొన్నూరులోని ఓ బంగారు షాపులో రాజస్థాన్‌కు చెందిన నలుగురు దొంగలు 30 కేజీలు వెండిని దోచుకున్నారు. అక్కడి నుండి బెంగుళూరుకు పారిపోతున్న క్రమంలో గూడురు పోలీసుల ద్వారా చంద్రగిరి పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో సిఐ సుబ్బరామిరెడ్డి అప్రమత్తం కావడంతో సిబ్బందితో పథకం ప్రకారం మాటు వేశారు. చంద్రగిరి బైపాస్‌లో కారును నిలువరించేందుకు యత్నించి విఫలమైన పోలీసులు నిందితులను వెంబడిస్తున్నప్పటికీ వారి వేగాన్ని అందుకోవడం ఇబ్బందిగా మారింది. అయితే గాదంకి టోల్ ప్లాజా వద్ద తమ సిబ్బందిని అప్రమత్తం చేశారు. దీంతో టోల్ ప్లాజాలోని గేట్లను క్లోజ్ చేసి కేవలం రెండింటిని తెరచివుంచారు. నిందితులు టోల్ ప్లాజా వద్దకు చేరుకోగా గేటు ముందు ఒక లారీని అడ్డుపెట్టి, వెనుక మరో లారీని అడ్డుపెట్టించారు. దీంతో కారు ముందుకు కదలలేని పరిస్థితి ఎదురుకావడంతో కారులోని ఇద్దరు నిందితులు పారిపోయారు. మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కారును స్టేషన్‌కు తరలించారు. సిఐ కారును పరిశీలించగా అందులో 30 కేజీలు వెండి వున్నట్లు గుర్తించారు. సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సిఐ వారిని అభినందించారు. కాగా టోల్ ప్లాజా వద్ద సిబ్బంది పోలీసులకు తమవంతు సహకరించడం మరింత తోడ్పడింది.

# కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుంది: కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్



కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్,సిఎంచంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. గురువారం ఉదయం గన్నవరం చేరుకున్న ఆయన ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు,క్యాచ్‌మెంట్ ఏరియాలతో పాటు వరద ప్రభావిత ప్రాంతాలైనజక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్‌నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆయనకు వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసం లోని హెలిప్యాడ్‌కు ఆయన చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో వెళ్ళి వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. జక్కంపూడి కాలనీ,మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్టీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్ళి పరిశీలించారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్ లోని కమాండ్ ంట్రోల్ రూంకు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుండి త్వరగా సాయం అందేలా చూస్తామన్నారు.ప్రకాశం బ్యారేజి పటిష్టతపై నిపుణులతో చర్చిస్తామన్నారు. బుడమేరు సమీపంలో అక్రమ మైనింగ్ జరపడం వల్ల కూడ ఇబ్బందులు వస్తున్నాయని తెలిసిందని, గతంలో ఎన్నడూ ఎరుగని జల ప్రళయాన్ని విజయవాడ చవి చూసిందన్నారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించడం దేశం లోనే ఇది తొలిసారన్నారు. కృష్ణా,బుడమేరు రెండు పొంగాయి. సిఎం చంద్రబాబు కలెక్టరేట్‌నే సెక్రటేరియట్‌గా చేసుకున్నారని,సిఎం, ఆయన బృందం 24 గంటలూ పనిచేస్తున్నారన్నారు. ఇంతటి జలప్రళయం సంభవించినా మృతుల సంఖ్య తగ్గించకలిగారు. ఐఎఎస్ అధికారులకు పూర్తి స్థాయిలో భాధ్యతలను అప్పగించారు. వరద సాయంపై భాధితులు సంతృప్తితో ఉన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

ఏపీ వరద పరిస్థితులపై ప్రధానికి వివరిస్తానని, కేంద్ర కమిటీ నివేదిక చూశాక ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రజలంతా ఐదు రోజుల పాటు వరదనీటిలో ఉండిపోయారని, బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని పిలిపిస్తున్నామన్నారు. ప్రకాశం బ్యారేజీకి 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా తట్టుకునేలా ఆధునీకరించాల్సినఅవసరం ఉందని, ఆ విధంగా అధ్యయనం చేస్తున్నామని సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా తెలిపారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు ఆహారం, సామగ్రి తరలింపు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన సూచనలతో రవద బాధితులను ఆదుకునేందుకు ఆహారం, ఇతర సామగ్రిని 35 ట్రాక్టర్ల ద్వారా విజయవాడకు తరలించారు. జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ గురువారం నందిగామ ఆర్‌టిఓ కార్యాలయం నుండి ట్రాక్టర్లను జెండా ఊపి తరలించారు. ఈకార్యక్రమంలో నేతలు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణప్రసాద్, కట్టా వెంకటనరసింహారావు, యానాల గోపీచంద్, మాదినేని వెంకట్రావు, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు తుఫాను కారణంగా సంభవించిన వరదల్లో తీవ్రంగా నష్టపోయి అవస్థలుపడుతున్న బాధితులను ఆదుకునే క్రమంలో భాగంగా పలు సేవా సంస్థలు వితరణ అందిస్తూ ముందుకు వచ్చాయి. స్థానిక కర్లపాటి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావు ఆధ్వర్యంలో కర్లపాటి లక్ష్మి ్మయ, స్రవంతి-సమీర్‌కుమార్, లక్ష్మీ ్మదీపక్-పూజ దంపతులు ఏర్పాటుచేసిన నిత్యావసర సరుకులు దుప్పట్లను స్థానిక ఎంఎల్‌ఏ రాజగోపాల్ పంపిణీచేశారు. అలాగే వరద బాధితుల కోసం దాతలు డోగుపర్తి హనుమంతరావు, సందీప్ ఏర్పాటుచేసిన 900ల గుడ్‌డే బిస్కెట్ ప్యాకెట్లను ఎంఎల్‌ఏ రాజగోపాల్‌కు అందజేశారు. అనంతరం ఎంఎల్‌ఏ జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇళ్ళు కోల్పోయిన వారికి, రైతులకు, బాధితులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొట్టుకుపోయిన పాలేటి బ్రిడ్జి మరమ్మతు పనులు కూడా త్వరిత గతిన పూర్తిచేయిస్తామన్నారు. పాలేటి వరద కారణంగా ముంపుకు గురైన హెడ్‌వాటర్ వర్క్స యూనిట్‌లో 40 హెచ్‌పి మోటార్ల మరమత్తులను పూర్తిచేసి ఈనెల 6వ తేదీన జగ్గయ్యపేట పాత పేట ప్రాంతానికి నీటి సరఫరా పునరుద్ధరిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టటం వలన నాలుగు రోజుల వ్యవధిలోనే సగం పనులు పూర్తిచేశామన్నారు. 60 మోటర్లకు సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయని, పైపులైన్ లీకులను గుర్తించటం వలన అన్ని మరమ్మతులు పూర్తిచేసి మరో మూడు, నాలుగు రోజుల్లో పట్టణం అంతటా నీటి సరఫరా చేస్తామని ఆయన వెల్లడించారు. తక్కువ వ్యవధిలోనీటి సరఫరా పునరుద ్ధరిస్తుండటంపట్ల పట్టణవాసులు హర్షం వ్యక్తంచేశారు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట జగ్గయ్యపేట షరాబు వర్తక సంఘం(బులియన్ మర్చంట్స్ అసోసియేషన్) చైర్మన్‌గా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ గౌరవాధ్యక్షునిగా శ్రీరాం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు (మల్లు), కోశాధికారిగా యర్రం శివప్రసాద్ కూడా ఎన్నికయ్యారు. సుబ్బారావు చైర్మన్‌గా ఆరవసారి ఎన్నికయ్యారు. షరాబు వర్తక సంఘం ఆధ్వర్యంలో బంగారం కొట్ల కూడలిలోని స్వయంభూ వినాయకుని ఆలయం వద్ద వినాయక నవరాత్రి వేడుకలను నిర్వహించాలని తీర్మానించారు.



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన సూచనలతో వరద బాధితుల కోసం ఆహారం, ఇతర సామగ్రిని 35 ట్రాక్టర్లతో జెండా ఊపి పంపుతున్న ఎంఎల్‌ఏ రాజగోపాల్

# భారీ వర్షాలకు దెబ్బతిన్న రైలు మార్గం పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న రైలు మార్గాలను రైల్వే శాఖ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి నిర్ణీత సమయంలో రైలు మార్గాన్ని పునరుద్ధరించారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని విజయవాడ-ఖాజీపేట సెక్షన్‌లో తాడ్లపూస పల్లి-మహబూబాబాద్ స్టేషన్‌ల మధ్య డబ్బుల్-లైన్ ట్రాక్, ఇంటికన్నె-కేసముద్రం స్టేషన్‌ల మధ్య సింగిల్ లైన్ ట్రాక్ పునరుద్ధరణ పూర్తి చేశారు. ఇంటికన్నె-కేసముద్రంల మధ్య మరో లైన్ పునరుద్ధరణ పనులు తుది సైతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ట్రాక్ పునరుద్ధరించిన అనంతరం మధ్యాహ్నం 02:30 గంటలకు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను పునర్నించిన ట్రాక్‌లను దాటిన మొదటి ప్యాసింజర్ రైలు. ట్రాక్‌లను పునరుద్ధరించడానికి 30వేల క్యూబిక్ మీటర్ల మట్టి, 5వేల క్యూబిక్ మీటర్ల కంకర (బ్యాలస్ట్), 6వేల క ఊ ఊయబిక్ మీటర్ల కన్సాలిడేషన్ ప్రత్యేక మట్టిని ఉపయోగించారు. భారీ వర్షాలు ఎగువ ప్రవాహంలోని ట్యాంకుల నుంచి వస్తున్న వరద నీరు భారీగా విడుదల కావడంతో, ఇంటికన్నె-కేసముద్రం, తాడ్లపూస పల్లి- మహబూబాబాద్ మధ్య సెక్షన్‌లో 15 ప్రాంతాలలో రైల్వే ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. తాడ్లపూస పల్లి-మహబూబాబాద్ సెక్షన్ మధ్య 8 చోట్ల, ఇంటికన్నె-కెసముద్రం సెక్షన్ మధ్య 7 ప్రదేశాలలో ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. ఈట్రాక్‌ల పునరుద్ధరణ కోసం మొత్తం 30వేల క్యూబిక్ మిటర్ల మట్టి, 55వేల క్యూబిక్‌మీటర్ల కంకర, 6వేల క్యూబిక్ మీటర్ల కన్సాలిడేషన్ ఇంటికన్నె-కేసముద్రం, తాడ్లపూసపల్లి- మహబూబాబాద్ మధ్య ట్రాక్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ట్రాక్‌ను త్వరగా పునరుద్ధరించేందుకు నిరంతరంగా రేయింబ వళూట్ల పనులు జరుగుతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఈ ప్రకృతి విపత్తు సమయంలో ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రయాణికులు స వ ం య ం స వ్ర ర్తి తో సహకరించడం వల్ల ఆనందం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా, సత్వర చర్యలు తీసుకున్నందుకు రాత్రి పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ట్రాక్ మెన్‌లతో సహా, భద్రతా సిబ్బంది సేవలను ఆయన ప్రశంసించారు. సిబ్బంది అప్రమత్తత కారణంగా అన్ని రైళ్లను వివిధ స్టేషన్లలో క్రమబద్ధీకరించినట్లు ఆయన తెలిపారు. ఇంటికన్నె-కే సముద్రం సెక్షన్ మధ్య ట్రాక్ పునరుద్ధరణ పనులు 7 ప్రదేశాలలో అప్, డౌన్ ట్రాక్‌ల కోసం జరిగాయి. ఒక వర్షాకాలం ప్రత్యేక రైలు (బండరాళ్ళు, ఇసుక సంచులతో), 15-హిటాచీలు, 4-జెసిబిలు, 8-ట్రాక్టర్లు, 10-టిప్పర్లు, 1-యుటిలిటీ ట్రాక్ వెహికల్, 1-మల్టీ పర్పస్ ట్యాపింగ్ మెషిన్, 1-డ్యూమాటిక్ ట్యాంపింగ్ మెషిన్, 1-బ్యాలస్ట్ రేక్ అండ్ దాదాపు 400 మంది నైపుణ్యం కలిగిన కార్మికులు పునరుద్ధరణ పనులను పూర్తి చేసేందుకు పాల్గొన్నారు. దీనికి సంబంధించి సెక్షన్‌లోని అప్‌లైన్‌లో పునరుద్ధరణ పనులు ఈరోజు ఉదయం 9:00 గంటలకు విజయవంతంగా పూర్తి అయ్యాయి. దీని ప్రకారం, సంగమిత్ర ఎక్స్‌ప్రెస్ ఖాళీ రైలును ఇంటికన్నె-కసముద్రం సెక్షన్లఓని అప్-లైన్‌లో ప్రయోగాత్మకంగా నడిపారు. ట్రాక్ రైలు రాకపోకలకు అనుగుణంగా ఉందని ప్రకటించబడింది. సెక్షన్‌లోని డౌన్‌లైన్‌లో పునరుద్ధరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ రాత్రికి రైల్వే ట్రాక్‌ను ఫిట్‌గా ప్రకటించాలని భావిస్తున్నారు. సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం భరతేష్‌కుమార్ జైన్, చీఫ్ ఇంజినీర్/ట్రాక్‌మెంటెనెన్స్ బి.కృష్ణారెడ్డి, సికింద్రాబాద్ డివిజన్‌లోని అదనపు డిఆర్ఎం/ఇన్‌ఫ్రా స్ట్రక్షచర్, గోపాల్, సికింద్రాబాద్ గతి శకిత చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, ఇతర సీనియర్ డివిజనల్ అధికారులు ఇంటికన్నె వద్దప్రత్యేకంగా క్యాంప్ వేసి పునరుద్ధరణ ప్రక్రియను పర్యవేక్షించారు. అలాగే తాడ్ల పూస పల్లి-మహబూబాబాద్ సెక్షన్ అప్ అండ్ డౌన్ లైన్లలోని నష్టం వాటిల్లిన మొత్తం 8 స్థానాల్లో సాయంత్రం విజయవంతంగా పునరుద్ధరించబడినాయి. బెంగుళూరు నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 12296 సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ ఖాళీరేక్ ఫార్మేషన్‌ను కే సముద్రం-మహబూబాబాద్‌ల మధ్య నడిపారు. రైలు రాకపోకలకు ఈ లైన్ సరిపోతుందని ప్రకటించబడింది. ఒక వర్షాకాలం ప్రత్యేక రైలు (బండలు, ఇసుక సంచులు), 12-హిటాచీలు, 6-జెసిబిలు, 10-ట్రాక్టర్లు, 20-టిప్పర్లు, 1-యుటిలిటీ ట్రాక్ వెహికల్, 1-డ్యూమాటిక్ ట్యాంపింగ్ మెషిన్, 1-డైనమిక్ స్టెబిలైజేషన్ మెషిన్, 1-మల్టీ పర్పస్ ట్యాపింగ్ మెషిన్, దాదాపు 350 మంది నైపుణ్యం కలిగిన కార్మికులు పునరుద్ధరణ పనులను పూర్తి చేశారు.



# కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు ఎదురుగాలి!

**టొరంటో, సెప్టెంబరు 5:** కెనడా ప్రధానమంత్రి జస్టిన్‌ట్రూడోకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోకీలక మిత్రపక్షం జగ్మీత్‌సింగ్ నేతృత్వంలోని న్యూడెమొక్రటిక్‌పార్టీ ట్రూడో లిబరల్‌ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుంది. ఈమేరకు న్యూడెమొక్రటిక్ పార్టీ అధ్యక్షుడు జగ్మీత్‌సింగ్ సోషల్‌మీడియాలో ఒక విడియో విడుదలచేసారు. ఇటీవల నిర్వహించినసర్వేల్లో ప్రతిపక్ష కన్సర్వేటివ్‌పార్టీ తేలికగా విజయం సాధిస్తుందని చెపుతున్నాయి. అయినప్పటికీ ప్రధాని ట్రూడో దీనిని గ్రహించలేకపోతున్నారు. ట్రూడో ప్రతిసారి కార్పొరేట్ దురాశకు గురవుతున్నారని పదేపదే రుజువవుతోంది. లిబరల్‌పార్టీ నేతలను ప్రజలను నిరాశరిచారు. కెనడియన్లు వారికి మరో అవకాశం ఇవ్వరు. ఒప్పందం పూర్తయింది. లిబరల్‌నేతలు చాలా బలహీనంగా ఉన్నారు. చాలా స్వార్థపరులు. ప్రజలకోసం పోరాడాల్సిందిపోయి కన్సర్వేటివ్‌లను వారి ప్రణాళికలను అడ్డుకునేందుకు కార్పొరేట్‌ప్రయోజనాలకు కట్టుబడిపనిచేస్తోంది ఈప్రభుత్వం. ఇక్కడ పెదనద కంపెనీలు వాటి సిఇఒలతో ప్రభుత్వం పనిచేస్తోంది. పేద ప్రజలనుంచి సొమ్మును దోచి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోంది. వారుప్రజలను నిరాశపరిచారు. కానీ ఇది ప్రజల సమయం. భవిష్యత్తులో పెద్ద యుద్ధం జరగబోతోంది. ఎన్డీపి ఎన్నికలకు సిద్ధంగా ఉందని అన్నారు.

2025వరకూ ట్రూడోకు తమ మద్దతు ఉంటుందని ఎన్డీపీ ఒప్పందంచేసుకుంది. కానీ వచ్చే ఎన్నికల్లో ట్రూడో పార్టీ ఓడిపోతుందని సర్వేలుచెపుతుండటంతో ఆపార్టీ ఈనిర్ణయం తీసుకుంది. కాగా 2015నుంచి కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో కొనసాగుతున్నారు. న్యూ డెమొక్రటిక్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు విరమించుకున్నప్పటికీ ట్రూడోకు తక్షణ ప్రమాదం ఏమీలేదని తెలుస్తోంది. ప్రధానిగా పదవీవిరమణచేసి కొత్త ఎన్నికలకు వెళ్లాల్సి రిస్క్‌కూడా ఆయనకులేదు. కానీ ట్రూడో బడ్జెట్‌లను ఆమోదించాలంటే విశ్వాస ఓట్లను తట్టుకుని నిలబడాలంటే హౌస్ ఆఫ్ కామన్స్ ఛాంబర్‌లోని ఇతర విపక్ష ఎమ్మెల్యేలనుంచి మద్దతు పొందాల్సి ఉంటుంది.



# అగ్నిపథ్‌లో మార్పుల దిశగా కేంద్రం యోచన?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** కొన్ని నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ ఉత్తరాదిన చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోదీ సర్కార్ తీసుకొచ్చిన ఈ స్కీమ్‌పై అప్పట్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. కేంద్రంలో అధికార కూటమిలో భాగమైన జెడియు, అగ్నిపథ్‌ను సమీక్షించాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. స్వపక్షం డిమాండ్లు, విపక్షం విమర్శల వేళ ఆ పథకంలో మార్పులు చేసే దిశగా కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించింది. అగ్నిపథ్ ప్రస్తుత నిబంధనల ప్రకారం అగ్నివీరులుగా విధులు నిర్వరిస్తున్నవారు నాలుగేళ్ల తర్వాత విధుల నుంచి వైదొలగాల్సి ఉంటుంది. వారిలో 25 శాతం మందిని మాత్రమే రెగ్యులర్ సర్వీసుల్లోకి తీసుకుంటారు. అయితే ఇప్పుడు ఆ సంఖ్యను పెంచేదిశగా చర్చలు జరుగుతున్నాయని రక్షణశాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. నాలుగు సంవత్సరాల తరువాత 50 శాతం మంది అగ్నివీరులను కొనసాగించాలని, వయోపరిమితిని 23ఏళ్లకు పెంచాలని సైన్యం సిఫార్సుచేసిందని పేర్కొన్నారు. అలాగే జీతభత్యాల్లో మార్పులు చేయవచ్చని తెలుస్తోంది. ఈ పథకంలో మార్పులకు సంబంధించి ఆర్మీ ఇప్పటికే పలు ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించింది. సైన్యంలో అంతర్గతంగా సర్వేలను నిర్వహించి వీటిని రూపొందించింది. అగ్నివీర్‌లుగా నియమించినవారిలో కేవలం 25 శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరి కొంతమందిని కూడా తిరిగి సర్వీస్‌లోకి చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి అని గతంలో నేవీ విశ్రాంత అధికారి కెబి సింగ్ అన్నారు. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి జూన్ 2022లో అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువతీ యువకులు మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహిచేందుకు అర్హులుగా కేంద్రం పేర్కొంది. నాలుగేళ్ల ముగిసిన అనంతరం సర్వీస్‌నుంచి తప్పుకొన్న అగ్నివీర్‌లకు పెన్షన్ సౌకర్యాలు ఉండవు. ఈ పథకంపై విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. మిగతా 75 శాతం అగ్నివీర్‌ల పరిస్థితి ఏంటని ప్రశ్నించాయి. దాంతో మాజీ అగ్నివీరులకు రిజర్వేషన్ కల్పిస్తామని కేంద్ర బలగాలు పేర్కొన్న సంగతి తెలిసిందే. తద్వారా శిక్షణ పొందిన సిబ్బంది తమ బృందంలో చేరతారని బిఎస్ఎస్ చీఫ్ డైరెక్టర్ జనరల్ నితిన్ అగర్వాల్ పేర్కొన్నారు. వారికోసం 10 శాతం రిజర్వేషన్ కల్పించనున్నామని తెలిపారు. తర్వాత పలు రాష్ట్రాలు కూడా వారి సేవలు వినియోగించే దిశగా ప్రకటనలు చేశాయి.



# పోలీసులు లంచం ఇవ్వాలనుకున్నారు.. కోల్‌కతా వైద్యురాలి కుటుంబం సంచలన ఆరోపణలు!

**కొల్‌కత్తా, సెప్టెంబర్ 5 :** తమ కుమార్తె హత్యాచారం కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని కోల్‌కత్తా వైద్యురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. తమకు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారని అన్నారు.దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కత్తా జూనియన్ వైద్యురాలిపై హత్యాచార కేసు మరో మలుపు తిరిగింది. ఈకేసు దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిండ్రులు సంచలన ఆరోపణలు చేశారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని, హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని తెలిపారు. తమకు లంచం కూడా ఇవ్వజూపారని ఆరోపించారు.వైద్యురాలిపై హత్యాచార ఘటనకు కోల్‌కత్తాలో జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మృతురాలి తండ్రి మాట్లాడుతూ.. ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు కూడా మమ్మల్ని అనుమతించలేదు. పోస్ట్‌మార్టం పూర్తయ్యేంత వరకు పోలీస్‌స్టేషన్‌లోనే వెయిట్ చేయించారు.ఆతర్వాత మృతదేహాన్ని మాకు అప్పగిస్తుండగా.. ఓ సీనియర్ పోలీసు అధికారి మా వద్దకు వచ్చి డబ్బులు ఆఫర్ చేశారు. మేం దాన్ని తిరస్కరించాం అని వెల్లడించారు.ఈ కేసుపై తొలుత కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, దర్యాప్తు సమయంలోనే కేసును కోల్‌కత్తా నిందితుడు సంజయ్‌రాయ్ సహా ఘటన చోటు చేసుకున్న ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, మరికొందరికి పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. ఇదిలా ఉండగా వైద్యురాలి హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న యువ వైద్యులకు కోల్‌కత్తా నగరం అండగా నిలిచింది. వాళ్లకు మద్దతుగా 'లైట్స్ఆఫ్ మార్చ్' నిర్వహించింది. దీంతో నగరమంతా చీకటిమయంగా మారింది.దాదాపు నగరమంతా చీకటిమయంగా మారింది. నిన్న రాత్రి 9గం.ల ప్రాంతంలో కోల్‌కత్తాలోని విక్టోరియా మెమో రియల్ లాంటి ప్రముఖ కట్టడాల లైట్లను కొంతసేపు ఆర్పివేశారు. సాధారణ పౌరులు కూడా ఇళ్లలో లైట్లను ఆఫ్ చేసి కాగడాలు, క్యాండిళ్లు పట్టుకొని వీధుల్లోకి వచ్చి ఆందోళన చేశారు.వీరికి మద్దతుగా రాజ్‌భవన్ కార్యాలయం కూడా అంధకారంగా మారింది.

'వెలుతురు భయాన్ని కలిగించినప్పుడు చీకటే అండగా నిలుస్తుందని' అని గవర్నర్ సీవీ ఆనంద బోస్ అన్నారు.




# బీజేపీలో చేరిన స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా

**గాంధీనగర్, సెప్టెంబర్ 5 :** ఇండియన్ స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా గురువారం భారతీయ జనతాపార్టీలో చేరారు. అందుకు సంబంధించిన ఫొటోను ఆయన భార్య, బీజేపీఎమ్మెల్యే రివాజు జడేజా సోషల్ మీడియాలో షేర్ చేశారు.తనతోపాటు తన భర్త రవీంద్ర జడేజా బీజేపీలో సభ్యత్వం నమోదు కార్డు తీసుకున్నట్లు ఆమె తెలిపారు.2019లో రివాబా బీజేపీలో చేరారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అంటే.. 2022లో గుజరాత్‌లోని జామ్‌నగర్ ఉత్తర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమెఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించారు. ఇక ఈ ఏడాది జూన్‌లో జరిగిన టీ వరల్డ్ కప్ -2024 దక్షిణాఫ్రికా పై భారత్ ఘనవిజయం సాదించింది.

ఆ కొద్ది గంటలకే తాను అంతర్జాతయా టీ 20 క్రికెట్ నుంచి తప్పుకున్నట్లు తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా రవీంద్ర జడేజా ప్రకటించారు.

# బంగ్లాదేశ్‌లో అనిశ్చితిపై మోడీ - బైడెన్ ఫోన్ సంభాషణ

**వాషింగ్టన్, సెప్టెంబర్ 5 :** ఫోన్‌కాల్‌లో మాట్లాడుకున్నారని తాజాగా వైట్‌హౌస్ వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చితిపై గతవారం వారిద్దరూ తమ ఆందోళనలను పంచుకున్నారని తెలిపింది. ఆ దేశంలో ప్రజల భద్రత, ప్రజాస్వామ్య సంస్థల భవిష్యత్తు గురించి బైడెన్ తన ఆందోళనను వెలిబుచ్చారని పేర్కొంది. ప్రధాని మోడీ జో బైడెన్ ఫోన్‌కాల్‌లో మాట్లాడుకున్నారని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇదివరకు భారత్ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి వెల్లడించింది. బంగ్లాలో మైనారిటీలు, ముఖ్యంగా హిందువుల భద్రత, త్వరగా సాధారణ స్థితిని నెలకొల్పాల్సిన అవసరాన్ని చాటి చెప్పినట్లు తెలిపింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో, ప్రధానిగా వున్న షేక్ హసీనా వైదొలగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరో వైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు.తాత్కాలిక పరిపాలనయంత్రాంగానికి మహమ్మద్ యూనస్ సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరిగిన ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అలాగే హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్టులను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది.ఇదిలా ఉంటే..షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు.ఆమె బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబులేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పై ఉందని వ్యాఖ్యానించారు.



# 'ఎఎన్ఆర్ 100' కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్ ఫెస్టివల్

ఈ యేడాది సెప్టెంబర్ 20న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు 100వ జయంతిని పురస్కరించుకుని,నాట్ ఫర్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్ 'ఎఎన్ఆర్ 100- కింగ్ ఆఫ్ ది సిల్వర్ స్క్రీన్' పేరుతో ఫిల్మ్ ఫెస్టివల్‌ని అనౌన్స్ చేసింది. ఇండియాలోని సినీ లెజెండ్‌కు నివాళులు అర్పిస్తూ ఏ. ఈ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో లెజెండ్ ఎఎన్ఆర్ యొక్క వెర్సటైల్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌లు మరోసారి బిగ్ స్క్రీన్ చూసే ప్రత్యేక అవకాశం దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులకు ఉంటుంది.ఆ 'దేవదాసు'(1953), 'మిస్సమ్మ'(1955), 'మాయాబజార్', (1957),భార్యాభర్తలు' (1961), గుండమ్మకథ(1962), 'డాక్టర్ చక్రవర్తి,'(1964), 'సుడిగుండాలు' (1968), 'ప్రేమనగర్' (1971), 'ప్రేమాభిషేకం' (1981)'మనం' (2014 సహా ఎఎన్ఆర్ ల్యాండ్ మార్క్ మూవీస్ ప్రదర్శించనున్నారు. ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్, అక్కినేని నాగేశ్వర రావు కుటుంబం ఎన్ఎఫ్‌డిసి- నేషనల్ ఫిల్మ్ ఆర్కైవ్ ఆఫ్ ఇండియా, పివిఆర్ సహకారంతో దేశవ్యాప్తంగా ఈ ఫెస్టివల్ నిర్వహిస్తోంది.ఫిల్మ్ హెరిటేజ్ ఫౌండేషన్‌ఫిల్మ్ మేకర్, డైరెక్టర్ శివేంద్ర సింగ్ దుంగార్‌పూర్ మాట్లాడుతూ, 'అమితాబ్ బచ్చన్, దిలీప్‌కుమార్, దేవ్ ఆనంద్ రెట్రోస్పెక్టివ్ భారీవిజయం తర్వాత, తెలుగు సినీ లెజెండ్ అక్కినేని నాగేశ్వరరావు గౌరవార్థం ఈ ఫస్ట్ ఆఫ్ ఇట్స్‌కైండ్ ఫెస్టివల్ ప్రదర్శించడం మాకు చాలా ఆనందంగా వుంది. 1953 నుండి 2014 వరకు సినిమాల ఎంపిక ఎఎన్ఆర్ బిగ్గెస్ట్ హిట్ ఉన్నాయి. అవి యాక్టర్‌గా ఎఎన్ఆర్ అద్భుతమైన ప్రదర్శన చూసే అవకాశాన్ని ప్రజలకు అందిస్తాయి. ఈ సినిమాలు దశాబ్దాలుగా ప్రజలతో ప్రతిధ్వనిస్తున్నాయి. మన సినిమా వారసత్వాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. మేము అన్ని ప్రాంతాల నుండి భారతీయ సినిమా యొక్క విభిన్న వారసత్వాన్ని ప్రదర్శించడానికి కట్టుబడి ఉన్నాము.ఈ రెట్రో స్పెక్టివ్‌లలో మోడరన్ ప్రేక్షకులు క్లాసిక్ చిత్రాలను ఎంతగా ఇష్టపడుతున్నారో మేము చూశాము, అనేక స్క్రీనింగ్స్ హౌస్‌ఫుల్ కావడం ఆనందంగా వుంది అన్నారు.



# 'దేవర' 'దావుడి' వీడియో సాంగ్ రిలీజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె. ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. 'దేవర' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన 'ఫియర్..' సాంగ్, చుట్టమల్లె..' సాంగ్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ను రాబట్టుకోవడమే కాకుండా సినిమాపై ఉన్న అంచనాలను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లాయి. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ సైతం ట్వీట్స్‌తో అంచనాలను పెంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈచిత్రం నుంచి 'దావుడి..' అనే వీడియోసాంగ్‌ను విడుదల చేశారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఆడియెన్స్‌కు ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదు. మరోసారి ఈ పాటలో తారక్ డాన్స్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టేశారు. దీంతో ఈ పాట సినిమాపై ఉన్న అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. అనిరుధ్ కంపోజ్ చేసిన ట్యూన్ ప్రతి ఒక్కరినీ డాన్స్ చేసేలా చేస్తోంది. ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా నిలిచిన ఈ పాట మిగిలిన పాటలపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచేసింది.అనిరుధ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. పెప్పీ బీట్స్‌కు ఆయనే లాంటి సంగీతాన్ని అందిస్తారో అందరికీ తెలిసిందే. దేవరలో దావుడి సాంగ్‌ను వావ్ అనిపించేలా కంపోజ్ చేశారు. రామజోగయ్యశాస్త్రి తెలుగులో రాసిన ఈ పాటను తమిళంలో విఘ్నేష్ శివన్, హిందీలో కౌసర్ మునీర్, కన్నడలో వరదరాజ్ చిక్కబళ్లాపుర, మలయాళంలో మాన్‌కొంబు గోపాలకృష్ణ రాశారు. పాటను అద్భుతంగా పాడిన వారి విషయానికి వస్తే నకష్ అజీజ్, ఆకాశ తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఆలపించారు. నకష్ అజీజ్, రమ్య బెహ్రా తమిళ, మలయాళంలో పాటను పాడారు. మ్యూజిక్ ట్రాక్, పాటను తెరకెక్కించిన తీరు చూస్తుంటే పాన్ ఇండియా ఎక్స్‌పీరియెన్స్ కలుగుతోంది. ఎన్టీఆర్ డాన్స్‌లో గ్రేస్ ఓ ట్రీట్‌లా ఉంది. ఎన్టీఆర్ డాన్స్ ఎలా ఉండాలని అభిమానులు, ప్రేక్షకులు కోరుకుంటారో దాన్ని మించేలా శేఖర్ మాస్టర్ సాంగ్‌కు కొరియోగ్రఫీ అందించారు. జాన్వీ లుక్ చాలా బావుంది. తారక్, జాన్వీ మధ్య కెమిస్ట్రీ చూడచక్కగా అనిపిస్తుంది. అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌గా రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర పార్ట్1'ను తెలుగు, తమిళ, హిందీ, మల యాళ, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 27న విడుదల చేస్తున్నారు. 'దేవర'గాటైటిల్‌పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, సరైన కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె. ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



# 'తండేల్' న్యూ పోస్టర్ రిలీజ్



యువ సామ్రాట్ నాగ చైతన్య 2009 లో జోష్‌తోసినిమాస్‌లో అడుగుపెట్టి మోస్ట్ సక్సెస్ ఫుల్‌యాక్టర్‌గా ఎదిగి, స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని చూపించారు. విలక్షణమైన పాత్రలలో అనేక సూపర్ హిట్‌లను అందించిన నాగ చైతన్య తెలుగ ఫిల్మ్ ఇండస్ట్రీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈసందర్భంగా, నాగచైన్య మోస్ట్ ఎవైటెడ్ మూవీ తండేల్ మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో రగ్గడ్ అవతార్‌లో కనిపించిన నాగచైతన్య చిరునవ్వులతో కట్టిపడేశారు. చైతు సముద్రం దగ్గర ఫిషింగ్ బోట్ మీద నిలబడి కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. చందు మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్ బ్యానర్‌పై బన్నీవాసు ఈ సినిమా గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈసినిమా రూపొందుతోంది.హైదరాబాద్‌లో శరవేగంగాషూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నాగచైతన్య సరసరన సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తుంది. షామ్‌దత్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు.

# 'జనక అయితే గనక' విడుదల వాయిదా..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు, వాటి వ్లల ఏర్పడ్డ వరదలు, ప్రస్తుత పరిస్థితుల కారణంగా 'జనక అయితే గనక' విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సలైట్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. అయితే వర్షాలు, వరదల కారణంగా సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ 'సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక' మీ అందరి ముందుకొద్దామని అనుకున్నాం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు, వాటి వల్ల ఏర్పడ్డ వరదలు, ప్రస్తుత పరిస్థితుల కారణంగా 'జనక అయితే గనక' విడుదలను వాయిదా వేస్తున్నాం. నవ్వుల వినోదం పండించే రోజును త్వరలోనే ప్రకటిస్తాం. మంచి కాన్సెప్టులతో సినిమాలు ఆడుతుంటే మాకొక కిక్ వస్తుంది. అలాంటి కిక్ ఇస్తుంది సినిమా. సందీప్ తన రియల్ లైఫ్‌లో చూసిన ఇన్సిడెన్స్ బేస్ చేసుకుని ఈ కథ సిద్ధం చేసుకున్నాడు. చాలా రోజుల తర్వాత ఓ మంచి సినిమా చూశామనే తృప్తి ప్రేక్షకులకు ఉంటుంది. కావల్సినంత హ్యూమర్ ఉంటుంది ఈ సినిమాలో. మిడిల్‌క్లాస్ అబ్బాయి సుహాస్ చక్కగా నటించారు. ఫైనల్ వెర్షన్ చూశాక సుహాస్..



యుఎస్‌ఏ హక్కులు తీసుకున్నారు. ప్రేక్షకులు అందరూ థియేటర్లలో చూసి ఆస్వాదించాల్సిన సినిమా కాబట్టి, త్వరలోనే మంచి రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తాం' అని అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మా నిర్మాత సినిమా విడుదలను వాయిదా వేశారు. మూవీ ఫైనల్‌వెర్షన్ చూశాను. చాలా బాగా నచ్చింది. ఆ వెంటనే యుఎస్‌ఏ హక్కులను తీసుకున్నారు. పక్కా ఎంటర్‌టైనింగ్ సినిమా అవుతుంది. ప్రతి దానికి లెక్కలు చెప్పే మిడిల్‌క్లాస్ అబ్బాయిగా ఈ సినిమాలో కనిపిస్తాను. తప్పకుండా ప్రేక్షకులు పడీపడీ నవ్వుకుంటారు. మా డైరక్టర్ చాలా మంచి సినిమా చేశారు. దిల్‌రాజు సపోర్ట్, చేసిన తీరు మర్చిపోలేమని అన్నారు.




# 'తిరుపతి ఎస్‌ఐటీ కాలేజీలో' ట్రైలర్ లాంచ్

సహస్ర ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై నిశాంత్,ఎంఎస్‌ఓపీ సమర్పణలో.. నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డి, దర్శకుడుబసిరెడ్డి రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం హైడన్ సిక్ ట్రైలర్ విడుదల అయింది. తిరుపతి ఎస్‌ఐటీ కాలేజీలో ఘనంగా హైడెన్‌సిక్ ట్రయిలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిత్ర కాస్ట్ అండ్ క్రూ, కాలేజీ యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఇంత మంచి అవకాశం ఇచ్చిన కాలేజీ యాజమాన్యానికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. చిత్రం అందరిని అలరించే ఓ సస్పెన్స్ అవుతుందని అందరూ కచ్చితంగా సెప్టెంబర్ 13న థియేటర్లో ఆదరించాలని పేర్కొన్నారు. హీరోయిన్ శిల్పా మంజునాథ్ మాట్లాడుతూ, హైడెన్‌సిక్ చిత్రం విద్యార్థుల నుంచి పెద్దవారి వరకు అందరినీ థ్రిల్‌కు గురిచేస్తుందని, ఖచ్చితంగా థియేటర్లో ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్‌కు హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు. హీరోయిన్ రియా సచ్దేవ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 13న ఈచిత్రం థియేటర్లోకి రాబోతుందని, అందరూ చూసి ఆదరించాలి.



# 'మత్తువదలరా 2'లో మాచో యాక్షన్ క్యారెక్టర్

బ్లాక్‌బస్టర్ మత్తువదలరాకు సీక్వెల్‌గా 'మత్తువదలారా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహా కోడూరి లీడ్‌రోల్‌లో తన సైడ్‌కిక్‌గా సత్యనటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి(చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యాజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**'మత్తువదలారా2' ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు? కథ విన్నప్పుడు ఏం అనిపించింది?** 'మత్తువదలారా2' ఒక థ్రిల్లర్. యాక్టర్స్ ట్రాజీడీ నుంచి కామెడీ జనరేట్ అవుతుంది. కథ చాలా నచ్చింది. విన్న వెంటనే ఇమిడియేట్‌గా ఒకే చేసేశా. మత్తువదలారా పార్ట్ 1 బిగ్ హిట్. సెకండ్ పార్ట్ ఫస్ట్ పార్ట్‌కి డిఫరెంట్‌గా వుంటుంది. శ్రీ సింహా, సత్య క్యారెక్టర్ డెలివరీ బాయ్స్ నుంచి స్పెషల్‌గా ఎజెంట్‌గా కనిపిస్తారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**
-ఇందులో నా క్యారెక్టర్ పేరు సన్నిధి. తను కూడా ఒక స్పెషల్ ఎజెంట్. శ్రీ సత్య క్యారెక్టర్స్‌పై సాఫ్ట్‌కార్నర్ వుంటుంది. ఇందులో నా క్యారెక్టర్ యాక్షన్ వుంటుంది. మాచోరోల్. అది నాకు చాలా నచ్చింది. గన్స్‌తో యాక్షన్ ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశా.ఈ సినిమా లిరిక్స్ రాయడంతోపాటు సాంగ్ పాడాను. డైరెక్టర్ రితేష్‌కి ఈ ఆలోచన చెప్పినపుడు ఆయనకి చాలా నచ్చింది. అలాగే నా టీంతో సాంగ్ కొరియోగ్రఫీ కూడా చేశాను.



**శ్రీ సింహ, సత్యలది సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ కదా. ఆ కాంబోని మీరు ఎలా మ్యాచ్ చేశారు?**
-నేను అందరితో కలిసిపోతాను. వాళ్ల హైఎనీర్జ పెర్ఫార్మెన్స్‌కి నా క్యారెక్టర్ బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ కాస్త స్మార్ట్‌గా వుంటుంది.

**డైరెక్టర్ రితేష్ రానా గురించి?** రితేష్ రానా చాలా క్లారిటీవున్న డైరెక్టర్. చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఆయన అంత ఫ్రీడమ్ ఇవ్వబట్టే సాంగ్ కొలాబరేషన్ సాధ్యపడింది. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది.

**కల్కిలో రోల్ చేయడం ఎలా అనిపించింది?**
-చాలా ఎక్సయిటింగ్ ఎక్స్‌పీరియన్స్ అది.డైరెక్టర్ నాగ్ అశ్విన్ కిథాంక్‌యూ. ప్రభాస్‌తో బిగ్గర్ రోల్ వుండే సినిమా చేయాలని కోరుకుంటున్నాను.

**శ్రీ సింహాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** శ్రీ సింహ వెరీ ట్యాలెంటెడ్, స్వీట్. చాలా హార్డ్‌వర్కింగ్ చేస్తారు. ఆయనతో మళ్లీ కలిసి పని చేయాలని వుంది.

**సునీల్, వెన్నెల కిషోర్ పాత్రల గురించి?** వెన్నెలకిషోర్‌తో జాతి రత్నాల నుంచి పరిచయం ఉంది. సునీల్, జెమ్. వారి పాత్ర లు ప్రేక్షకులని చాలా ఎంటర్‌టైన్ చేస్తాయి.

**కాలభైరవతో కలిసి పనిచేయడం ఎలా అనిపించింది?** కాల భైరవ మ్యూజిక్ సర్‌ప్రైజింగ్ గా వుంటుంది. నా సాంగ్‌ని నెక్స్ట్‌లెవెల్‌కి తీసుకెళ్లారు.

**క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతల గురించి?**
చాలా సపోర్ట్‌చేశారు చాలా కంఫర్ట్‌బుల్ చూసుకున్నారు. వారితో పనిచేయడం బ్యూటీఫుల్ ఎక్స్‌పీరియన్స్. నాకు చిన్నప్పటి నుంచి రైటింగ్ పై ఆసక్తి వుంది. సినిమాలో పాట రాసిన అవకాశం కూడా ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**'మత్తువదలారాకి పార్ట్2 కి ఎలాంటి పోలికలు వుంటాయి.?**
మత్తువదలరా ఫ్యాన్ బెస్ ఇందులో వుండే కంటెం ట్‌ని చాలా ఎంజాయ్ చేశారు. అలాగే స్టాండ్ లోన్ సినిమా కూడా ఈ మూవీ చాలా ఎంటర్టైన్ చేస్తుంది.


# 'హిట్ ది థర్డ్ కేస్' అనౌన్స్‌మెంట్

డిఫరెంట్ జోనర్‌లలో వరుస హిట్స్‌తో దూసుకు పోతున్న నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం' తో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్‌ను కంప్లీట్ చేశా రు. తన 32వసినిమాతో మరో మైల్ స్టోన్ జర్నీ ప్రారంభించబోతున్నారు. నాని క్యారెక్టర్‌పై స్నీక్‌పీక్ అందిస్తూ, గ్రిప్పింగ్ గ్లింప్స్ ద్వారా హిట్: ది థర్డ్ కెస్ మూవీని అఫీషియల్‌గా అనౌన్స్‌చేశారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంవహిస్తున్న ఈ మూవీని వాల్‌పోస్టర్ సినిమా, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు.హంటర్స్ కమాండ్ గ్లింప్స్ హిట్ ఆఫీసర్ మంచు పర్వతాలలో కారు నడుపుతూ, అతనిని వెంబడిస్తున్న ఇద్దరు పోలీసు ఆఫీసర్స్‌తో ఇంటస్ట్రింగ్ నోట్‌తో ప్రారంభమైంది. హిట్ ఆఫీసర్ డేంజర్‌లో ఉన్నారని ఒక అధికారి మరొకరు హెచ్చరించడంతో టెన్షన్ బిల్డ్ అయింది. అయితే డేంజర్‌లో లేడని తనే డేంజర్ అని పోలీస్ ఆఫీసర్ చెప్పిన తర్వాత అర్జున్ సర్కార్‌గా నాని కనిపించడం టెర్రిఫిక్‌గా వుంది. నాని సిగార్ తాగుతూ, కారు నడుపుతూ రక్తపు చేతులు, గొడ్డలితో స్టైలిష్ అండ్ ఫెరోషియస్‌గా కనిపించారు. అర్జున్ సర్కార్ క్యారెక్టర్‌లో అదరగొట్టారు. అర్జున్ సర్కార్ క్యారెక్టర్ చాలా పవర్‌ఫుల్‌గా వుండబోతోంది. హిట్ ఫ్రాంచైజీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ మూవీస్‌ని అందించిన డైరెకటర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న హిట్ : ది థర్డ్ కేస్ మరింత ప్రతిష్టాత్మకంగా ఉండనుంది. టీజర్ సినిమా స్టైలిష్, ఇంటెన్స్, గ్రాండ్ నెస్‌ని ప్రజెంట్ చేస్తోంది. ప్రముఖ సినిమా టోగ్రాఫర్ సాను జాన్ వర్గీస్ సంగ్రహించిన విజువల్స్ బ్రేత్ టేకింగ్‌గా వున్నాయి. మిక్కీ జె మేయర్ పవర్‌ఫుల్ బీజీఎంతో ఇంటెన్సిటీ పెంచారు. ఈ మూవీకి కార్తీక్ శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. హంటర్స్ కమాండ్ గ్లింప్స్ అద్భుతంగా వుంది. హిట్ సిరిస్ థర్డ్ ఇన్స్టాల్‌మెంట్‌లో అర్జున్ సార్కర్ పాత్ర ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో తెలుసుకోవాలని క్యూరియాసిటీని పెంచింది. మే 1, 2025న వేసవిలో హిట్ 3 థియేటర్లలో విడుదలకానుందని మేకర్స్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు.తారాగణం: నాని, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా.శైలేష్ కొలను, నిర్మాత, ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్‌పోస్టర్ సినిమా, యునామస్‌ప్రొడక్షన్స్, డీవోపీ: సానుజాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జేమేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్‌ఆర్,ప్రొడక్షన్ డిజైనర్: శ్రీనాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.వెంకటరత్నం (వెంకట్),సౌండ్‌మిక్స్: సురేన్ జి, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు.



# '35 చిన్న కథ కాదు' ప్రీరిలీజ్ ఈవెంట్

నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్‌క్లీన్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్‌వచ్చింది. '35- చిన్న కథకాదు' సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్‌నాని మాట్లాడుతూ, '35- చిన్న కథకాదు' సినిమా చూశాను. నేను ఈ మధ్య కాలంలో చూసిన మోస్ట్ బ్యూటీఫుల్ తెలుగు సినిమా 35 - చిన్న కథ కాదు.ప్రతి అమ్మ ప్రతి నాన్న వాళ్ల పిల్లలను తీసుకువెళ్లాల్సిన సినిమా.అందరికీ పర్సనల్‌గా కనెక్ట్ అవుతుంది. ఒక రోజు స్కూల్ మిస్ అయినా ఫర్వాలేదు. ఈ రోజు స్కూల్‌లో నేర్చుకున్న దానికంటే ఈ సినిమాలో ఎక్కువ నేర్చుకుంటారు. అరుదుగా వచ్చే మంచి సినిమాలివి. తెలుగు ఆడియన్స్ ఇలాంటి పాజిటివ్, ఫ్రెష్‌నెస్‌ని చూసినప్పుడు ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. ఈ సినిమాని కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం వుంది.సెప్టెంబర్ 6 తర్వాత సినిమా సక్సెస్ స్టోరీ చిన్నకథకాదు. అందరూ గొప్పగా పెర్ఫామ్ చేశారు. నందకిషోర్ అద్భుతమైన యాక్టింగ్ రాబట్టాడు. సృజన్ సినిమా పిచ్చోడు. ఇలాంటి సినిమాలు మరో వంద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి అమ్మనాన్న ఇది మనమే కదా అనుకుంటారు. పిల్లల్ని తీసుకొని థియేటర్స్‌కి వెళ్లండి. సెప్టెంబర్6న ఒక సక్సెస్‌స్టోరీ చూడబోతున్నారు. అది చిన్న కథ కాదు' అన్నారు. మూవీ ప్రజెంటర్, హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, '35' చిన్న కథకాదు' నాని బయోపిక్ అన్నారు కానీ కథ విన్నప్పుడు నా బయోపిక్ కూడా అనుకున్నానా మ్యాథ్స్ అస్సల్ వచ్చేది కాదు. 35 అనే హున యజ్ టాస్క్‌వుండేది. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. నేను స్కూల్‌లో వున్నప్పుడు మ్యాథ్స్ టీచర్ నచ్చేవారు కాదు. ఇందులో దర్శి ఎగ్జాట్‌గా అలానే వున్నాడు. నివేద, విశ్వని చూస్తే మా మదర్ ఏదో మూమెంట్‌లో గుర్తుకు వచ్చారు. ఇలాంటి మంచి కతలు చేస్తున్న ఈ సినిమా నిర్మాతలకు ఏప్పుడూ నా సపోర్ట్ వుంటుంది. నాని నేను కలిసి ఫేవరేట్ వర్శన్. నాని ఆల్వేస్ స్పెషల్. పెప్టెంబర్ 5న సినిమా విడుదలౌతుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడాల్సిన సినిమా ఇది' అన్నారు. హీరోయిన్ నివేదా థామస్ మాట్లాడుతూ, మీరంతా నన్ను తెలుగు అమ్మాయని పిలవడం ఆ స్థాయి నాకు ఇవ్వడం చిన్న విషయం కాదు. మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. 35- చిన్న కథకాదు నాకు చాలా స్పెషల్. నాకు సరస్వతి క్యారెక్టర్ ఇచ్చిన నందుకి థాంక్ యూ. ఇలాంటి క్యారెక్టర్ మళ్లీ వస్తుందో లేదో తెలీదు. ఈ క్యారెక్టర్‌లో నన్ను బిలివ్ చేసినందుకు థాంక్‌యూ. నికేత్, వివేక్ సాగర్‌కి థాంక్‌యూ. సినిమాకి పనిచేసిన అందరికీ థాంక్. ఈ సినిమాని ప్రపంచంలోని అమ్మలందరికీ, పేరెంట్స్ అంకితంచేస్తున్నాను. ఈసినిమా చూసిన తర్వాత మీ పేరెంట్స్‌కి గట్టిగా హగ్ ఇస్తారు. తప్పకుండా చూడండి అని అన్నారు. యాక్టర్ విశ్వదేవ్ మాట్లాడుతూ, 35 చిన్న కథకాదు సినిమాని చాలా ఆస్వాదించాను. ఈసినిమాలో పనిచేసిన అందరికీ ఒక యూనిక్ అప్రోచ్ వుంది. నందు ఈకథ చెప్పినప్పుడుచాలా ఎమోషనల్‌గా అనిపించింది. నందు చాలా అద్భుతంగా హానెస్ట్‌గా సినిమాతీశారు. నివేద పెర్ఫార్మెన్స్ బ్రిలియంట్ .ప్రియలదర్శి డైన టుఎర్త్. అందరూ తమ సినిమాగా హార్డ్‌వర్క్ చేశారు. 0



# గోళ్ల రంగుతో కోట్ల సంపాదన



మంచి ఉద్యోగం రావాలని పెద్ద పెద్ద చదువులు చదివేస్తారంతా.. తీరా కోరుకున్న కొలువు రాకపోతే జీవితమే వృథా అయినట్లు భావించేవారూ లేకపోలేదు. కానీ మనలోని సృజనను బయటకు తీస్తే అంతకు మించిన గుర్తింపునే తెచ్చుకోవచ్చని నిరూపిస్తోంది జెన్నీ. జెన్నీ గుయెన్‌ది వియత్నాం. విదేశీ కల నెరవేర్చుకోవడానికి న్యూయార్క్ చేరుకుంది. రైతు కుటుంబం. ఆర్థిక ఇబ్బందులు ఎదురై డిగ్రీ మధ్యలోనే ఆపేసింది. జెన్నీ. తోబుట్టువులకైనా మంచి జీవితాన్ని ఇవ్వాలని టీచర్‌గా మారింది. ఆ జీతంతో కుటుంబానికి అండగా ఉండలేనని అర్థమైందామెకు. తనకి నెయిల్ ఆర్ట్ అంటే ఇష్టం. లైసెన్స్ నీ సాధించాక ఇన్‌స్టాలో 'జెన్‌పెయింట్ నెయిల్' పేరుతో తను వేసిన నెయిల్ ఆర్ట్ ఫొటోలను ఉంచడం మొదలుపెట్టింది. మీడియా, ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్లకు ఉచితంగా ఆర్ట్ వేసి, తన పనిని ప్రమోట్ చేయమని కోరింది. జెల్ పెయింట్లు, నెయిల్ పాలిష్‌లు మిళితం చేసి, జెమ్‌స్టోన్స్, స్టిక్కర్స్‌తో వేసే తన డిజైన్లు వారినీ ఆకట్టుకున్నాయి. దీంతో ప్రచారం చేశారు. వాటికి హాలీవుడ్ తారలూ, ప్రముఖులూ ఫిదా అయ్యారు యాపిల్, ఛానెల్ సహా ప్రముఖ బ్రాండ్‌లూ తమ క్యాంపెయిన్‌ల కోసం ఆమె సేవలను వినియోగించుకున్నాయి. అలా పేరు ప్రఖ్యాతలు రావడంతోపాటు ఆదాయమూ పెరిగింది. ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. 2022లో జెన్‌పెయింట్ నెయిల్ లాంజ్‌ని తెరిచింది జెన్నీ. ఏడాదిలోనేరూ. 5కోట్లు సంపాదించింది. ప్రతిభ ఉంటే ఏదీ అడ్డు కాదనడానికి 29 ఏళ్ల జెన్నీ ఓ ఉదాహరణలా అనిపించట్లేదూ.

# మహిళలకు ఉపాధి కల్పిస్తూ..

చిన్నప్పుడు అమ్మకు వంటల్లో సహాయపడుతుంటాం. పెద్దయ్యే కొద్దీ ఆమె చెప్పే పాకశాస్త్ర నైపుణ్యాల్ని ఒంట బట్టించుకుంటాం. అయితే వీటితో పాటు ఒక వయసొచ్చాక తన తల్లి ఫుడ్ బిజినెస్‌నీ భుజాలకెత్తుకుంది. కేరళకు చెందిన లక్ష్మి మురళీధర. రుచికరమైన వంటలకు పెట్టింది పేరైన తన తల్లి కరోనాతో కన్నుమూయడంతో.. ఆమె ఫుడ్ బిజినెస్ నిర్వహణ బాధ్యతల్ని లక్ష్మి తీసుకుంది. అంతేనా.. తన తల్లి చేతి రుచులకు ఏమాత్రం తగ్గకుండా విభిన్న సంప్రదాయ వంటకాల్ని ఫుడ్ లవర్స్‌కి అందిస్తోందామె. విభిన్న స్పెషల్స్ తయారీలో ప్రస్తుతం బిజీగా ఉన్నానంటోన్న లక్ష్మి వ్యాపార ప్రయాణం తెలుసుకుందాం..

**అమ్మచేతి వంట ...** లక్ష్మి చిన్నప్పట్నుంచి చదువులో ముందుండేది. ఆమెకు వంట చేయడమన్నా, విభిన్న వంటకాల రుచిని ఆస్వాదించడమన్నా చాలా ఇష్టం. ఇందుకు కారణం ఆమె తల్లి వినయ. కేరళ సంప్రదాయ వంటకాలు చేయడంలో ఆమె దిట్ట. అమ్మకు వంట చేయడమంటే చాలా ఇష్టం. ముఖ్యంగా స్నాక్స్, స్వీట్స్‌లో చాలా వెరైటీలు చేసేది. సీజనల్ పండ్లతో సిరప్స్ కూడా తయారుచేసేది. రోజూ అమ్మ ఏ వెరైటీ వంటకం చేసిందోనని ఆతృతగా ఎందురుచూసేదాన్ని. స్కూల్ నుంచి ఇంటికి తిరిగి రాగానే ఆ రోజు తను చేసిన రెసిపీ గురించి తెలుసుకునేదాన్ని. వంటల పట్ల మక్కువతో నాకు పదేళ్ల వయసున్నప్పుడు అమ్మ ఫుడ్ బిజినెస్ ప్రారంభించింది. ప్యాకింగ్, దగ్గరున్న వారికి డెలివరీ చేసే విషయాల్లో నేను అమ్మకు సహాయం చేసేదాన్ని. ఇక ఫుడ్ ఎగ్జిబిషన్లకు అమ్మతో కూడా వెళ్లేదాన్ని. దీంతో క్రమంగా నాకూ వ్యాపార మెలకువలు తెలిసాయి. అయితే 2021లో అమ్మకు కరోనా సోకింది. ఈ మహమ్మారితో పోరాడుతూనే తను కన్నుమూసింది. ఆఖరి క్షణంలో అమ్మ ఒక్కటే కోరుకుంది. తాను ఉన్నా, లేకపోయినా తాను ప్రారంభించిన వ్యాపారం కొనసాగాలని! అందుకే తన కోరిక నేను నెరవేర్చాలనుకున్నా.. అంటుంది లక్ష్మి.

**ఆ పుస్తకమే నాకు ఆధారం !** పై చదువులు చదివి ఆడిట్ మేనేజర్‌గా పనిచేస్తున్న సమయంలోనే తన తల్లి కన్ను మూయడంతో ఉద్యోగం వదిలేసి మరీ తనతల్లి ఫుడ్ బిజినెస్ బాధ్యతల్ని స్వీకరించింది లక్ష్మి. అమ్మ విభిన్న వంటకాలు తయారుచేయడమే కాదు. వాటికి సంబంధించి ఓ పుస్తకం కూడా రాసింది. అమ్మ పోయాక ఆ పుస్తకమే నాకు ఆధారమైంది. ప్రస్తుతం ఆ వంటల పుస్తకంలోని రెసిపీలను ఆధారంగా చేసుకొనే.. రుచి, నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడకుండా బనానా చిప్స్, పచ్చళ్లు, పండ్లతో సిరప్స్, వంటి విభిన్న వంటకాల్ని తయారు చేస్తున్నాం. అలాగే వీటి తయారీలో అన్నీ సహజసిద్ధంగా పండించిన పదార్థాల్నే ఉపయోగిస్తున్నా... ప్రిజర్వేటివ్స్ వాడకుండా వీటిని తయారు చేయడం మా ప్రత్యేకత. అని చెబుతోంది లక్ష్మి.



**పాన్ ఇండియా స్థాయిలో...** ప్రస్తుతం తన తల్లి వ్యాపారాన్ని ఇంతింతై



అన్నట్లుగా అభివృద్ధి చేస్తోంది లక్ష్మి. ప్రతి నెలా 500ల మందికిపైగా కస్టమర్లకు తమ ఉత్పత్తుల్ని అందిస్తోన్న ఆమె.. పాన్ ఇండియా స్థాయిలో రాణించాలన్న అమ్మ కోరికను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని చెబుతోంది. ప్రస్తుతం మా అమ్మ మా మధ్య భౌతికంగా లేకపోవచ్చు. కానీ తన వ్యాపారం రూపంలో తానెప్పుడూ మాతోనే ఉండి, మమ్మల్ని ప్రోత్సహిస్తోందన్న భావన కలుగుతోంది. తాను ప్రారంభించిన ఈ ఫుడ్ బిజినెస్‌ని దేశవ్యాప్తంగా విస్తరించాలనుకుంది అమ్మ. కానీ ఆ కోరిక తీరకుండానే చనిపోయింది. అందుకే అమ్మ కోరిక నేనె నెరవేర్చాలనుకున్నా. మొదట్లో కేరళలోని త్రిస్సూరుకే పరిమితమైన మా వ్యాపారాన్ని.. క్రమంగా కర్ణాటక, తమిళనాడు, ముంబయి, ఒడిశా.. రాష్ట్రాలకు విస్తరించగలిగాం. త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో స్టోర్లు కూడా ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నాం. వీటికి తోడు సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికగానూ మా ఉత్పత్తుల్ని కస్టమర్లకు చేరవేస్తున్నాం. అంటోన్న లక్ష్మి.. ఎంతోమంది స్థానిక మహిళలకు తన వ్యాపారం ద్వారా ఉపాధి కల్పిస్తోంది. పండుగలకు బనానా కాయండీ, ఇతర స్నాక్స్ పచ్చళ్ల తయారీలో నిమగ్నమైన ఈ ఫుడ్ లవర్.. ఏడాది తిరిగేసరికి తన వ్యాపారంలో సుమారు రూ.12 లక్షల వరకు సంపాదిస్తున్నానని చెబుతోంది.

సృజనాత్మకత

# బోరింగ్ రూట్‌లో చిక్కుకున్నారా !

ఉదయం నుంచి రాత్రి వరకు ఒకే సమయంలో ఒకే రకమైన పనులు చేస్తుంటాం. నిత్యం ఇదే పనులతో బిజీగా ఉండే అలవాటుపై అకస్మాత్తుగా వెగటు పుడుతుంది. ఏ పనీ చేయాలనిపించదు. ఏం చేయాలనట తోచదు. ఇలా బోరింగ్ రూట్‌లో చిక్కుకుని దారి తెలియనప్పుడు చిన్న బ్రేక్ అవసరమంటున్నారు



బోరింగ్ రూట్

నిపుణులు. అది ఎందుకో చూద్దాం.

ఆల్బమ్.. చిన్నప్పటి ఆల్బమ్ ఎక్కడుందో వెతకండి. చదువుకున్నప్పుడు స్నేహితులతో కలిసి తీసుకున్న ఫొటోలు, ఆ అల్లరి, అనుభవాలన్నీ రీల్స్‌లా కళ్లముందు మెదులుతాయి. అలాగే పెళ్లైన కొత్తలో తీసుకున్న ఫొటోల నుంచి పిల్లల సందడితో ఉన్న పుట్టినరోజుల వరకు కాసేపు చూస్తే చాలు. మొత్తం జ్ఞాపకాలన్నీ తుమ్మెదల్లా వచ్చి ముందు వాలతాయి. మనసునంతా ఆహ్లాదంగా మార్చేస్తాయి.

**కథనం...** ఎక్కడో చూసిన ఓ సంఘటన మీకు ఏదైనా కథ రాయాలనే ఆలోచనను తెచ్చినప్పుడు దాన్ని టూకీగా ఓ చిన్న పుస్తకంలో రాసి ఉంచాలి. ఆ తర్వాత సమయాన్ని కేటాయించి మనసులోని ఆలోచనలకు అక్షరరూపం ఇవ్వాలి. రాసేకొద్దీ మరిన్ని ఆలోచనలు రావొచ్చు. కథారచన మీ కెరియర్‌నే మార్చేయొచ్చు. మనసులో దాగున్న అభిరుచిని బయటకుతేగలిగతే మన జీవితలక్ష్యాన్ని అదే నిర్దేశిస్తుంది.

**ప్రసంగం ..** స్ఫూర్తి ప్రసంగాలు వినండి. అటువంటివారి పుస్తకాలు చదవండి. ఆ జీవితకథలు మీలోని ప్రత్యేకతలను గుర్తించడమెలాగో నేర్పుతాయి. మనసుకు నచ్చిన మార్గాన్ని ఎంచుకోవడం ఎలాగో చెబుతాయివి. .

**సాయం..** చిన్నప్పుడు ఏదైనా మీలో ఉండే ఉంటుంది. దాన్నివెలికి తీయండి. వీలైతే కొందరికి నేర్పండి. తిరిగి అదే మిమ్మల్ని మరిన్ని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేలా చేస్తుంది. అలాగే సామాజిక సేవలందిస్తున్నవారికి చిన్న సాయం చేస్తే, మీ మనసంతా సంతోషంతో నిండుతుంది.

మూసుకు పోతుంది.

# ఎముకల ఆరోగ్యానికి..

వర్షాకాలం వచ్చిందంటే చాలు మార్కెట్లో ఎక్కడ చూసినా ఆలూబుఖారా పండ్లే కనిపిస్తాయి. ఈ సీజన్‌లో మాత్రమే దొరికే వీటిని తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయంటే..




✦. క్యాలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవాళ్లూ, అధికబరువు ఉన్నవాళ్లు తరచూ తీసుకోవచ్చు. ✦. వీటిల్లో ఉండే పీచు పదార్థాలు జీర్ణక్రియను మెరుగుపరచడానికీ, పేగుల ను శుభ్రపరచడా నికి తోడ్పడ తాయి. ✦రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. ✦. వీటిల్లో ఉండే కరిగే పీచు..కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడానికీ, కాలేయంలో కొలెస్ట్రాల్ ఉత్పతిని నిరోధించడానికి సహాయపడుతుంది.

✦ వీటిల్లోని పోషకాలు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు ఎక్కువగా తినడం వల్ల ఎముకలు దృఢంగా మారతాయి.

✦ వీటిల్లోని విటమిన్-ఎ కంటి సంబంధిత సమస్యల బారినపడకుండా కాపాడుతుంది. ✦. ఇవి రక్తహీనతను నియంత్రిస్తాయి. ✦. చర్మాన్ని మృదువుగా చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యఛాయలను దూరం చేస్తాయి కూడా.

# జుట్టు పెరిగేందుకూ మసాజ్ !

గోరు వెచ్చని నూనెతో మాడుకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ! ఈ విధంగా మర్దన చేసుకోవడం వల్ల కేవలం మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాకుండా జుట్టు ఎదుగుదల కూడా బాగుంటుంది. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ఇతర లాభాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్తించి తెలుసుకుందాం.



**కుదుళ్లకు పోషణ అందిస్తూ....** మాడుకు మర్దన చేసేటప్పుడు ఉపయోగించే నూనె జుట్టుకు పోషణనందించే జొజోబా లేదా బాదం వంటిదైతే మంచిది. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు ఎదుగుదల బాగుంటుంది.

**కురులు మెరిసేలా...** నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులు మిలమిలా మెరుస్తాయి. అలాగే ఒత్తుగా కూడా కనిపిస్తాయి. చివర్లు చిట్లడం వంటి సమస్యలను దూరంగా ఉంచడం లోనూ మసాజ్ ఉపయోగ పడు తుంది.

**చుండ్రు రానీయ కుండా..** తరచూ మర్దన చేసుకోవడం ద్వారా తలలో చుండ్రు చేరకుండా జాగ్రత్త పడచ్చు. శిరోజాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ప్రకాశవంతంగా మెరుస్తుంటాయి.



**ముఖం ప్రకాశవంతంగా....** తలకు మర్దన చేస్తే ముఖం ఎందుకు ప్రకాశవంతంగా కనిస్తుందాని ఆశ్చర్యపోతున్నారా? మాడుకు మృదువుగా మర్దన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి రక్తప్రసరణ సక్రమంగా ఉంటుందని చెప్పుకున్నాం కదా! అలాగే తలకు మర్దన చేయడం వల్ల ముఖానికి కూడా రక్తప్రసరణ సవ్యంగా జరిగి మోము కాంతివంతంగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు...** 1. మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనె ఉపయోగించి, ఆ తర్వాత సరిగా శుభ్రం చేసుకోకపోతే తల జిడ్డుగా మారడమే కాదు.. కేశ సంబంధిత సమస్యలను కూడా కొనతెచ్చుకున్నట్లు అవుతుంది. 2. మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. 3. చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి మాడుకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది.

4. తలకు మర్దన చేసుకున్న తర్వాత ముఖానికి కూడా కాస్త మృదువుగా మసాజ్ చేసుకుంటే మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చు.

# గజానుడు

ఆధ్యాత్మికం

వినాయక చతుర్థి క్రమంగా వినాయక చవితిగా మారిపోయింది. ఈ పర్వదినాన్ని మన దేశంలో విశేషంగా జరుపుకుంటారు. వినాయకుడు విద్యాధి దేవుడు విఘ్న వినాయకుడు. అందుచేత విద్యార్థులు మరింత భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకుంటారు. విఘ్నాలు పోగొట్టుకోవడం కోసం వినాయక పూజ మనకొక సంప్రదాయంగా మారింది. వినాయక చవితినాడు ఉదయాన్నే లేచి తలంటు పోసుకొని మట్టితో చేసిన విఘ్నేశ్వర ప్రతిమ బియ్యపు రాశి మీద ఉంచి, ఆవాహన చేసి పూజిస్తారు. కలువలతో తామర పూలతో వినాయకునిపై పాలవెల్లి కట్టడానికి పిల్లలు ఎంతో ఉత్సాహం చూపుతారు. ముఖ్యంగా 21 రకాల పత్రులంటే వినాయకుని చాలా ప్రీతి. గరిక, ఉమ్మెత్త, తులసి, మామిడి, గన్నేరు మొదలగు పత్రులు ఇంకా రకరకాల పువ్వులతో పూజిస్తారు. శివ పురాణంలో పార్వతీదేవి అభ్యంగన స్నానం తలపెట్టి, నలుగు పిండితో ఒక బొమ్మ చేసి ప్రాణ ప్రతిష్ట అయిన తరువాత ద్వారంలో కాపలాగా ఏర్పాటు చేస్తుంది. అతడే వినాయకుడు. అంతలోనే శివుడు లోపలికి రాబోతుంటే వినాయకుడు అడ్డగిస్తాడు. పరమేశ్వరుడు కోపించి, అతని శిరస్సు ఖండించి లోపలికి వెళ్లిపోతాడు. పార్వతీదేవి జరిగిన వృత్తాంతం విని బాధపడి తన కుమారుడిని బ్రతికించమని ప్రాధేయపడుతుంది. శివుడు అందుకు అంగీకరించి ఉత్తరం వైపు తలపెట్టి నిద్రిస్తున్న ప్రాణి శిరస్సు ఖండించి అతికించమని అజ్ఞాపిస్తాడు.



శివుని పరిచారకులు ఉత్తర దిశగా శిరస్సు ఉంచి నిద్రిస్తున్న ఒక ఏనుగు తల నరికి వినాయకుని మొండానికి అతికిస్తారు. అప్పటి నుంచి వినాయకుడు గజానుడయినాడు.

**- కాయల నాగేంద్ర,**

# కడుపు నొప్పా? ఈ సమస్యలుండచ్చు !

సాధారణంగా మహిళల్లో నెలసరి సమయంలో పొత్తికడుపులో నొప్పి వస్తుంటుంది. అయితే ఇలా పిరియడ్స్ సమయంలోనే కాకుండా.. అప్పుడప్పుడూ కూడా కడుపునొప్పి రావడం గమనిస్తుంటాం. పైగా ఇది చిన్న సమస్యే కదా అని అశ్రద్ధ చేస్తుంటాం. కానీ ఈ నొప్పి వివిధ రకాల అనారోగ్యా లకు సూచన కావచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి నొప్పి వచ్చే ప్రదేశాన్ని బట్టి అది ఎలాంటి ఆరోగ్య సమస్యను సూచిస్తుందో తెలుసుకోవచ్చంటున్నారు.



**ఇన్ఫెక్షన్ కావచ్చు...** మూత్రనాళంలో మొదలై పొత్తికడుపు వరకు నొప్పి చేరుకొంటే దాన్ని మూత్రనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు సూచనగా భావించాలంటున్నారు నిపుణులు. కడుపు నొప్పితో పాటు యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్‌కి వెళ్లేటప్పుడు మంట, నొప్పి కూడా యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలే అంటున్నారు. కొంతమందిలో మూత్రంతో పాటు రక్తం కూడా పడుతుంటుంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే.. ఇన్ఫెక్షన్ ప్రభావం కిడ్నీల వరకు వ్యాపిస్తుంది. అప్పుడప్పుడూ మూత్రనాళం నుంచి పొత్తికడుపు వరకు నొప్పి వస్తున్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించడం మంచిది. మూత్రపరీక్ష ద్వారా వైద్యులు మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ఉందో, లేదో తెలుసుకొని.. దాన్ని బట్టి చికిత్స చేస్తారు.



**పొత్తికడుపు మధ్యభాగంలో...** కొంతమంది మహిళలకు పొత్తికడుపు మధ్య భాగంలో నొప్పి వస్తోంటుంది. అంటే.. గర్భాశయం, ఫెలోపియన్ ట్యూబ్స్, అండాశయాల్లో.. ఏదో ఒక దానిలో నొప్పి వస్తున్నట్లు భావించాలి. ఇది ఎండో మెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్, **అండాశయాల్లో సిస్టులు..** వంటి సమస్యలకు సూచన కావచ్చంటున్నారు నిపుణులు. వీటిని నిర్లక్ష్యం చేస్తే.. గర్భస్రావం జరగడం లేదా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ (పిండం గర్భాశయం బయట పెరగడం) వంటి క్లిష్టమైన సమస్యలు ఎదురుకావచ్చు. కాబట్టి పొత్తికడుపు మధ్య భాగంలో తరచూ నొప్పి వస్తేంటే మాత్రం వైద్యులను సంప్రదించి అసలు సమస్యేంటో నిర్ధరించుకోవాలి. బొడ్డు దగ్గర మొదలై ఛాతీ వరకు పాకుతుంది. దాంతో పాటు కడుపులో మంటగానూ అనిపిస్తే అది పెప్టిక్ అల్సర్‌కి సూచనగా భావించవచ్చు. ముఖ్యంగా ఇది రాత్రివేళల్లో ఇబ్బంది పెడుతూ ఉంటుంది. దీనితో పాటు ఒక్కసారిగా బరువు తగ్గడం, ఆహారం జీర్ణం కాకపోవడం, వాంతులవడం, ఛాతీ నొప్పి.. వంటి ఇతర లక్షణాలు కూడాకనిపిస్తాయి.



**కడుపుబ్బరంతోపాటు...** కడుపుబ్బరంతో పాటు తరచూ కడుపు నొప్పి వేధిస్తుంటే.. అది ఉదర సంబంధిత క్యాన్సర్లకు సూచన కావచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి ఆలస్యం చేయకుండా సమస్యకు తగిన చికిత్స తీసుకోవాలి.

**కటిభాగంలో..** కొంతమంది స్త్రీలలో కటిభాగంలో నొప్పి వస్తుంటుంది. నొప్పి తీవ్రత తక్కువగా ఉన్నా నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు నిపుణులు. కానీ ఆరు నెలలకు మించి ఈ నొప్పిని భరిస్తున్నట్లయితే దాన్ని పెల్విక్ కంజెషన్ సిండ్రోమ్‌కి సూచనగా భావించాలంటున్నారు. దీనికి సత్వరమే చికిత్స తీసుకోవడం మంచిది.కాబట్టి నొప్పి తీవ్రస్థాయికి చేరుకోకముందే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# అటుకుల లడ్డు



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** కడియిలో కాస్త నెయ్యివేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్‌చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి..చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

# ఆసియా టేబుల్ టెన్నిస్‌కు భారత్ రెడీ





## కెప్టెన్లుగా మనిక బత్రా, శరత్ కమల్

**ఢిల్లీ:** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత్ జట్లు ఖరారయ్యాయి. మహిళల జట్టుకు సీనియర్ మనిక బత్రా, పురుషుల జట్టుకు వెటరన్ స్టార్ ఆచంట శరత్ కమల్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. ఈ టోర్నీ కజకిస్తాన్ రాజధాని అస్తానాలో వచ్చే నెల 7 నుండి 13 వరకూ జరుగుతుంది. ఇది ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌కు క్వాలిఫయింగ్ టోర్నీ కావడంతో ఐదు సార్లు ఒలింపిక్స్ క్రీడల్లో పోటీపడ్డ 42 ఏళ్ల శరత్ సహా అనుభవజ్ఞుతైన హర్మీత్ దేశాయ్, సత్యన్ తదితరులతో భారత్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగనుంది. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నాక విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ స్టార్, భారత్ నంబర్ వన్ ఆకుల శ్రీజ ఈ టోర్నీత మళ్లీ బరిలోకి దిగనుంది. ప్రస్తుతం జరుగుతున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్‌లో శ్రీజ పాల్గొనడం లేదు. ఇక మహిళల జట్టులో మనిక బత్రా (కెప్టెన్), ఆకుల శ్రీజ, ఐహిక ముఖర్జీ, దియా చిటాలే, సుతీర్థ ముఖర్జీ ఉండగా, రిజర్వ్ ప్లేయర్లుగా యశస్విని, పాయ్‌మంటీ బైస్యలు ఉన్నారు. పురుషుల జట్టులో శరత్ కమల్ (కెప్టెన్), మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్, సత్యన్, మనుశ్ షా ఉండగా, రిజర్వ్ ప్లేయర్లుగా స్నేహిత్, జిత్‌చంద్ర వ్యవహరిచనున్నారు.

# ఆస్ట్రేలియా రికార్డు బ్రేక్

## బద్దలైన దక్షిణాఫ్రికా వరల్డ్ రికార్డు

**ఢిల్లీ:** టీ20లో ఆస్ట్రేలియా సంచలనాల రికార్డు సృష్టించింది. ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్కాట్లాండ్



నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యాన్ని కంగారులు ఊదిపడేశారు. కేవలం 9.4 ఓవర్లల్లో మూడు వికెట్లు మాత్రమే కోల్పయి లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఛేధించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో ఓపెనర్ ట్రావిస్ హెడ్ విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 25 బంతులు మాత్రమే ఎదుర్కొనన హెడ్ 12 పోర్లు, 5 సిక్సర్లతో 80 పరుగులు చేశాడు. అతడితో పాటు, కెప్టెన్ మిచ్‌ల్ మార్ష్ 12 బంతుల్లో 39 పరుగుల చేసి. 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో రెచ్చిపోయాడు. ఇక ఈ మ్యాచ్‌లో పవర్ ప్లేలో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా రికార్డుల కెక్కింది. ఇందుకు ముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. గత ఏడాది వెస్టిండీస్‌తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో సఫారీలు పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 102 పరుగులు చేశారు. ఇప్పటి వరకూ ఇదే అత్యధికం కాగా, తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌తో ప్రోటీస్ ఆల్ టైమ్ రికార్డును ఆసిస్ బ్రేక్ చేసింది.

# భారత్‌కు చేరిన న్యూజిలాండ్ జట్టు



**ఢిల్లీ:** న్యూజిలాండ్-ఆఫ్గనిస్తాన్ మధ్య చారిత్రత్మక టెస్టు మ్యాచ్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ టెస్టు మ్యాచ్‌కు గ్రేటర్ నోయిడాలో జరగనుంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జరగనున్న ఈ మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ ఏకైక టెస్టు మ్యాచ్ కోసం ఆఫ్గానిస్తాన్ జట్టు ఇప్పటికే నోయిడాకు చేరుకోగా, తాజాగా న్యూజిలాండ్ జట్టు సైతం భారత్ గడ్డపై అడుగు పెట్టింది. కెప్టెన్ టీమ్ సౌధీ నేతృత్వంలోని న్యూజిలాండ్ జట్టు గురువారం తెల్లవారు జామున ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ నుండి గ్రేటర్ నోయిడాకు బస్సులో చేరుకున్నారు. ఇక శుక్రవారం నుండి బ్లాక్ క్లాప్స్ తమ ప్రాక్టీస్‌ను మొదలు పెట్టనుంది. కాగా ఈ మ్యాచ్ భారత్‌తో టెస్టు సిరీస్‌కు ముందు జరగనుండడంతో న్యూజిలాండ్‌కు ప్రాక్టీస్‌గా ఉపయోగపడనుంది.

# భారత్‌కు పతకాల జోరు

## ఆర్చరీలో తొలిసారి స్వర్ణం

## పురుషుల క్లబ్ త్రోలో మరో స్వర్ణం

## 24కు పెరిగిన ఇండియా పతకాలు




**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అంచనాలకు మించిపోయారు. వివిధ విభాగాల్లో సత్తా చాటి పతకాల పంట పండిస్తున్నారు. పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్‌కు 24 పతకాలు దక్కాయి. వీటిలో 5 స్వర్ణం, 9 రజతం, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో అత్యధిక పతకాలు సాధించిన దేశాల్లో భారత్ 13వ స్థానంలోకి చేరింది. పారాలింపిక్స్‌లో జరిగిన పురుషుల క్లబ్ త్రో ఎఫ్ 51 ఈవెంట్‌లో ధరంబీర్, అర్చరీలో హర్వీందర్ సింగ్ స్వర్ణ పతకాలను సాధించగా, ప్రణవ్ సూర్మ రజతాన్ని సంపాదించడంతో అంతర్జాతీయ మల్టీస్పోర్ట్ ఈవెంట్‌లలో పాల్గొనే దేశాలలో భారత్ ఇప్పుడు 13వ స్థానంలో ఉంది. ధరంబీర్ విజయం భారత్‌కు చారిత్రాత్మకమైంది. పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. పురుషుల క్లబ్ రతో ఎఫ్ 51 ఈవెంట్‌లో భారతదేశానికి మొట్టమొదటి బంగారు పతకాన్ని అందించాడు. సోనిపట్‌కు చెందిన 35 ఏళ్ల ఈ అథ్లెట్ తన ఐదో ప్రయత్నంలో 34.92 మీటర్లు విసిరి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ధరంబీర్ గతంలో 2022 ఆసియా పారా గేమ్స్‌లో రజత పతకాన్ని సాధించాడు. ఇక పారా అర్చర్ హర్వీందర్ సింగ్ అదరగొట్టాడు. టోక్యో పారాలింపిక్స్‌లో కాంస్యానికి పరిమితమైన అతను ఈ సారి పారిస్‌లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. ఆద్యాంతం నిలకడగా రాణించిన అతను పురుషుల రికర్వ్ ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచాడు. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్వీందర్ 6-0తో పోలెండ్ ప్లేయర్ సిస్జెక్ లూకాజ్‌పై ఘన విజయం సాధించాడు. అంతకు ముందుకు హర్వీందర్ సెమీస్‌లో 7-3తో ఇరాన్‌కు చెందిన అరబ్ అమేరి మహ్మద్ రెజాను ఓడించాడు. ఇక షాట్‌పుటర్ ప్లేయర్ సచిన్ జలారి షాట్‌పుట్ ఎఫ్ 46 విభాగంలో ఆడిన ఈ ప్రపంచ ఛాంపియన్, గుండును 16.32 మీటర్ల దూరానికి విసిరి రజత పతకాన్ని ముద్దాడాడు. అయితే షూటింగ్ 50 మీటర్ల పిస్టల్ విభాగంలో పతకాలు సాధిస్తారని భారీ అంచనాలు పెట్టుకున్న నిహాల్ సింగ్, రుద్రాంశ్‌లకు నిరాశ తప్పలేదు. వీళ్లిద్దరూ అర్హత రౌండ్లలో విఫలమయ్యారు. 522 స్కోరుతో నిహాల్ 19వ స్థానంలో పరిమితమవ్వగా, 517 స్కోరుతో రుద్రాంశ్ 22వ స్థానంలో నిలిచాడు.

ఇక సైక్లింగ్‌లో అర్షద్ షేక్ 11వ, జ్యోతి గదారియా 16వ స్థానానికి పరిమితమయ్యారు. ఇది ఇలా ఉండగా, 2020 పారాలింపిక్స్‌లో సిల్వర్‌మెడల్ సాధించిన టేబుల్‌టెన్నిస్ ప్లేయర్ భవీనా బెన్ పటేల్ ఈ సారి నిరాశపరిచింది. మహిళల క్లాస్-4 క్వార్టర్ ఫైనల్‌లో 1-3తో చైనాకు చెందిన యింగ్ జౌ చేతిలో పరాజయం పాలైంది.

# కావ్యమారన్ వర్సెస్ నీతాఅంబానీ

## టీ20 లీగ్ తొలి మ్యాచ్‌కు సై

**ఢిల్లీ:** కావ్య మారన్ వర్సెస్ నీతా అంబానీ తొలి మ్యాచ్‌లో పోటీ పడేందుకు సై అంటున్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో




జరగనున్న టీ20 లీగ్ ఎస్ఎ20 షెడ్యూ ఖరారు కావడంతో ఫ్రాంచైజీలు వాటి ఏర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. ఈ సీజనులో ఇక్కడ జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కావ్య మారన్ జట్టు సన్ రైజర్స్‌కు, ఈస్టర్న్ కేప్ నీతా అంబానీకి చెందిన ముంబై ఇండియన్స్ కేప్ టౌన్‌కు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ 2025 జనవరి 9వ తేదీన జరగనుంది. అప్పుడు ప్రారంభంకానున్న ఈ టోర్నీ ఫిబవరి 8తో ముగుస్తుంది. ఇప్పటి వరకూ ఈ లీగ్ రెండు సీజన్లు జరిగాయి. తాజాగా హైదరాబాద్, ముంబై టీమ్‌ల మధ్య జరిగే మ్యాచ్‌తో లీగ్ కొత్త సీజన్ కూడా ప్రారంభమవుతుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమానులు ఈ లీగ్‌లో కూడా తమ ఉనికిని విస్తరించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎస్ఎ20 జట్ల పేర్లు ఐపిఎల్ జట్లను పోలి ఉంటున్నాయి. ఇదే సమయంలో దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌కు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఐపీఎల్ తర్వాత ఈ లీగ్ చూసేందుకు అభిమానులు ప్రాధాన్యతనిస్తున్నారు. దీనికి తోడు అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లు ఈ లీగ్ ఆడేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ కేన్ విలియంసన్, ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ బెన్ స్టోక్స్, రూట్ తదితరులు ఈ లీగ్‌లో పాల్గొంటుండంతో టోర్నీకి కళ రానుంది. ఇప్పటి వరకూ రెండు సార్లు జరిగిన ఈ టోర్నీని సన్ రైజర్స్ ఈస్టర్న్ క్యాపిటల్స్ టైటిల్ విజేతగా నిలిచింది.

# మలేసియా 10 పరుగులకే ఆలౌట్



## టాప్ స్కోర్ 2 రన్స్‌తో పెను సంచలనం

**ఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫయర్-ఎలో క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. ఈ టోర్నీలో భాగంగా మలేషియా వేదికగా, సింగపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో మంగోలియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా 10 ఓవర్లు ఆడి కేవలం 10 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టు బ్యాటర్లలో 5 డకౌట్లు కాగా, 4గురు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. మంగోలియా ఇన్నింగ్స్‌లో 2 పరుగులే టాప్ స్కోర్ కావడం గమనార్హం. ఇక సింగపూర్ బౌలర్లలో హర్ష భరద్వాజ్ 6 వికెట్లు పడగొట్టగా, అక్షయ్ పూరీ 2 వికెట్లు, రాహుల్, రమేశ్ తలా ఒక వికెట్ సాధించారు. 10 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సింగపూర్ 0.5 ఓవర్లలో వికెట్ కోల్పోయి ఛేదించింది. ఇక ఈ మ్యాచ్‌లో 10 పరుగులకే ఆలౌట్ అయినమంగోలియా ఓచెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. టీ20ల్లో అత్యల్ప స్కోరు నమోదు చేసిన ఐస్లీ ఆఫ్ మ్యాన్‌రికార్డును మంగోలియా సమం చేసింది. గత ఏడాది స్పెయిన్‌పై ఐస్లీ ఆఫ్ మ్యాన్ జట్టు కూడా 10 పరుగులకే చాప చుట్టేసింది.

# బోనస్ షేర్లు ప్రకటించిన రిలయన్స్ బోర్డు

**ముంబై, సెప్టెంబరు 5:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వాటాదారులకు ప్రతి షేరుకూ మరో షేరు ఉచితంగా లభించనుంది. ఈ మేరకు బోనస్ షేర్ల జారీకి కంపెనీ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. వాటాదారులకు 1:1నిష్పత్తిలో షేర్లు కేటాయించనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్ల జారీకి సంబంధించి ఇటీవల వార్షిక సాధారణ సమావేశంలోనే ముఖేష్ అంబానీ ప్రకటన చేసిన విషయం విదితమే. రిలయన్స్ వృద్ధిలో కీలక పాత్ర పోషించిన వాటాదార్లకు తదనుగుణంగా ఫలాలను పంచుతామని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే బోనస్ షేర్ల జారీకి సంబంధించిన రికార్డు తేదీని మాత్రం త్వరలో ప్రకటించనున్నారు. దీంతో పాటు అధీకృత మూలధనాన్ని రూ.15వేల కోట్ల నుంచి రూ.50వేల కోట్లకు పెంచుకునేందుకూ బోర్డు ఆమోదం తెలిపింది. బోనస్ షేర్లు జారీ అంటే వాటాదారుల వద్ద ప్రస్తుతం ఎన్ని షేర్లు ఉంటే అన్ని షేర్లు కేటాయిస్తారు. కంపెనీ




షేరు విలువ గణనీయంగా పెరిగినప్పుడు కంపెనీఉ బోనస్ షేర్లను జారీ చేస్తుంటాయి. దీనివల్ల రిటైల్ ఇన్వెస్టర్ల బేస్‌ను పెంచుకునేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం రిలయన్స్‌కు 35 లక్షల మంది వాటాదారులు ఉన్నాయి. వీరిలో రికార్డు తేదీ ఎంతమందికి ఎన్ని షేర్లు ఉంటే అన్ని షేర్లు ఉచితంగా లభిస్తాయి. ఉదాహరణకు వెయ్యి రిలయన్స్ షేర్లు ఉంటే, అవి 2వేలు అవుతాయన్న మాట. అంతమాత్రాన వారి పెట్టుబడి విలువ మారదు. దానికి తగ్గట్టు షేరు విలువ సర్దుబాటు అవుతుంది. దీని వల్ల ఇన్వెస్టర్లకు తక్షణ ప్రయోజనం ఉండనప్పటికీ, డివిడెండ్ చెల్లింపుల సమయంలో అదనపు ప్రయోజనం పొందొచ్చు.

# సెబి చీఫ్ చుట్టూ బిగుసుకున్న వివాదం..

**ముంబై, ఆగస్టు 5:** సెబి చీఫ్ మాధవి పురీ బుచ్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. మొన్నటికి మొన్న అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో పెట్టుబడుల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె, తాజాగా ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకుంటున్నారంటూ కాంగ్రెస్ నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వివాదం సమసిపోకముందే సెబీలో పనితీరుపై అక్కడి ఉద్యోగులు రాసిన లేఖ ఒకటి వెలుగులోకి రావడం, అది బయటి వ్యక్తుల పనేనంటూ సెబి వివరణ ఇవ్వడంతో ఈ వివాదం మరింత రాజుకుంది. దీంతో సెబి ప్రధాన కార్యాయం వద్ద సంస్థ ఉద్యోగులు కాసేపు నిరసన చేపట్టారు. మాధవి పురీ బచ్ సెబి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పని విధానం పూర్తిగా మారిపోయిందని ఆరోపిస్తూ గత నెల ఆర్థిక మంత్రికి కొందరు ఉద్యోగులు లేఖ రాశారు. భారీ లక్ష్యాలు నిర్దేశించడం, వాటిని అందుకోలేకపోతే నలుగురి ముందూ



దూషించడం వంటివి షరా మామూలైపోయాయని పలువురు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ తరమా పని విధానం ఇంతకుముందెన్నడూ చూడలేదని తెలిపారు. ఉద్యోగుల లేఖ అంశం మీడియాలో రావడంతో సెబి ఆ వార్తలను తోసిపుచ్చింది. బయటి వ్యక్తుల ప్రోద్బలంతో కొందరు ఉద్యోగులు సెబి పనితీరుపై ఆరోపణలు చేస్తూ లేఖ రాశారని పేర్కొంది. సెబి వివరణపై ఉద్యోగులు భగ్గుమన్నారు. సంస్థ వైఖరిని నిరసిస్తూ ఉద్యోగులు ప్రధాన కార్యాలయం వద్ద గురువారం ఉదయం శాంతియుత నిరసనకు దిగారు. తమ ఆందోళనపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ముద్ర వేయడాన్ని తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాధవి పురీ బుచ్ రాజీనామాకు డిమాండ్ చేసినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి.

# ట్రావెల్స్ అండ్ రెంటల్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబర్ 5:** ట్రావెల్స్ అండ్ రెంటల్స్ కంపెనీ ఐపిఒ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒ గురువారం మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు 37.5శాతం ప్రీమియంధరతో ఒక్కోటి రూ.55వద్ద జాబితాఅయ్యాయి. అయితే దీని తర్వాత పెట్టుబడిదారుల నుంచి కొనసాగిన కొనుగోళ్ల కోలాహలంతో స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ చేరి రూ.57.75 వద్ద గరిష్టాన్ని ఇంట్రాడేలో చేరింది. దీంతో తొలిరోజే పెట్టుబడి దారులు దాదాపు 45శాతం రాబడిని అందుకున్నారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తంగా రూ.12.24 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ పెట్టుబడిదారుల కోసం అక్టోబర్ 29న ప్రారంభించబడి సెప్టెంబర్ 2న ముగిసింది. ఈ క్రమంలో కంపెనీ దరఖాస్తుదారులకు ఒక్కో షేరుకు రూ.40రేటు వద్ద ఇష్యూ చేసింది. మూడు రోజులు కొనసాగిన ఐపిఒలో మొత్తం 608.46 సార్లు భారీ సభ్యత్వాన్ని ఐపిఒ పొందింది. ఇష్యూ ఆఫర్‌లో 29.07 లక్షల షేర్లను కంపెనీ విక్రయానికి ఐపిఒలో ఉంచగా, పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన రావడంతో 176.87కోట్ల ఈక్విటీషేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఈక్రమంలో రిటైల్ ఇన్వె స్టర్ల కేటగిరీ 429.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సమీకరించిన నిధులు వర్కింగ్ కేపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ఖర్చుల కోసం ఉపయోగించాలని నిర్ణయించింది. ఈక్రమంలో లాట్‌పరిమాణాన్ని 3వేలషేర్లుగా కంపెనీ ప్రకటించింది.


# 27వేల మందిని తొలగించిన టెక్ కంపెనీలు

**ముంబై, సెప్టెంబరు 5:** టెక్ కంపెనీలు తమ ఖర్చు తగ్గింపులు చేసుకోవడానికి భారీగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం, ఆగస్టు నెలలో కంపెనీలు దాదాపు 27వేల మందికిపైగా ఉద్యోగులను ఇంటికి సాగనంపాయి. ముఖ్యంగా ఇంటెల్, ఐబిఎం, సిస్కో వంటి పెద్ద కంపెనీలతో పాటు అనేక చిన్న స్టార్టప్‌లు ఈ జాబితాలో ఉన్నాయి. మొత్తం 40 కంపెనీలు ఒక్క నెలలోనే ఇన్ని లేఆఫ్‌లు చేపట్టడం విశేషం. అదే ఈ యేడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దాదాపు 422 కంపెనీలు 1,36,000 కంటే ఎక్కువ మంది టెక్ ఉద్యోగులను తొలగించాయి. ఇది రంగంలో గణనీయమైన ఒత్తిడిని సూచిస్తుంది. కంప్యూటర్ చిప్‌లు తయారుచేసే ఇంటెల్ సంస్థ 15వేల ఉద్యోగాలను తొలగించింది. ఇది దాని శ్రామిక శక్తిలో 15శాతానికిపైగా సమానం. ఈ తొలగింపులు 2025 నాటికి 10 బిలియన్ల ఖర్చు తగ్గింపు ప్రణాళికలో భాగం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అభివృద్ధి రంగాలపై దృష్టిసారించిన సిస్కో సిస్టమ్స్ దాదాపు 6వేల మంది ఉద్యోగులను లేదా దాని గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 7శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐబిఎం చైనాలో తన పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీంతో వెయ్యి మందికిపైగా తొలగింపులు చేసింది. జర్మన్ చిప్‌మేకర్ అయిన ఇన్ఫినియన్ 1,400ఉద్యోగాలను, యాక్షన్ కెమెరాతయారీదారు గోప్రో, దాని సిబ్బందిలో 15శాతం మందిని మొత్తం 140 మంది ఉద్యోగులను తగ్గించుకుంటుంది. ఈ తొలగింపులతో 2024 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన ఖర్చుల నుంచి నిర్వహన ఖర్చులను 50 మిలియన్లకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# నష్టాల్లోనే స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో మన మార్కెట్లూ నష్టాలు మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో నిఫ్టీ 25,150 పాయింట్లు దిగువన ముగిసింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆగస్టు నెల జాబ్ డేటా త్వరలో వెలువడనుంది. దీనిపై ఇన్వెస్టర్లు దృష్టిసారించే అవకాశంఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తదనుగుణంగా వడ్డీరేట్లలో ఎంత శాతం కోత విధించాలనే దానిపై ఫెడ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 82,469.79పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 82,130.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 151.48పాయింట్ల నష్టంతో 82,201.16పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ 53.60 పాయింట్లు నష్టపోయి 25,145.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.98 గా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటామోటార్స్, నెస్లేఇండియా, భారతీఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఐటిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.32 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2544 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# వాణిజ్యం

## భారత్‌కు 10-20 చిప్ ప్లాంట్లు అవసరం: సెమీకాన్ సిఇఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాబోయే పదేళ్ల కాలంలో భారత్‌కు 10-20 చిప్‌ల తయారీ ప్లాంట్లు అవసరమని సెమికాన్ ఇండియా ఆర్గనైజర్ సెమీ ప్రెసిడెంట్, సిఇఒ అజిత్ మనోచా అన్నారు. ముఖ్యంగా భారత్‌లో ఫాక్స్‌కాన్, విప్రాన్ సంస్థలు తయారీకి సిద్ధమవడంతో తైవాన్‌లో కూడా సెమి కండక్టర్ విభాగంలో పెట్టుబడులకు భారీగా ఆసక్తి పెరిగిందని మనోచా చెప్పారు. ఈ విభాగంలో పెరుగుతున్న వృద్ధిని గమనిస్తే మరో దశాబ్దంలో దేశీయంగా కనీసం 10-20 ఫ్యాబ్‌లు అవసరం అవ్వొచ్చని అంచనా కడుతున్నట్లు తెలిపారు. భారత్‌లో సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌కు మద్దతిచ్చేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా అనేక కీలక కంపెనీలు భారత్‌కు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వ విధానాలు, భౌగోళిక రాజకీయ అంశాలు, పెట్టుబడి సామర్థ్యాలు భారత్‌కు అనుకూలంగా ఉన్న పరిస్థితిని




చూస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు భారత్‌కు వచ్చేందుకు వేఫర్ ఫాబ్రికేషన్ ప్లాంట్లు, చిప్ ప్యాకేజింగ్ ప్లాంట్ ఏర్పాటు వంటివి భారత్‌లో ప్రస్తుతం పెట్టుబడికి అనుకూలంగా ఉన్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్, మైక్రాన్, సిజి పవర్, సుచి సెమికాన్, కేన్స్ టెక్నాలజీస్ వంటివి దేశంలో సెమికండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద వేఫర్ దేశంలో సెమీకండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద వేఫర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్‌తో సహా రెండు యూనిట్లను ఏర్పాటు చేస్తున్న ఏకైక సంస్థ అని మనోచా వెల్లడించారు. కాగా సెమీ ఈ నెల 11-13 తేదీల్లో మొదటి ప్రపంచ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ సెమికాన్ ఇండియా 2024 సదస్సును నిర్వహించనుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.